https://prajapratibha.com
RNI : APTEL 2013/54721

# ప్రజా ప్రతిభ

ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక

సంపుటి 13 | సంచిక 250 | prajapratibha.2013@gmail.com | ఎడిటర్ : దాసూరి శ్రీనివాస్ | 9441500341 | వెల రూ. 5.00 | పేజీలు 15

తెలంగాణ | Published from Telangana & Andhra Pradesh | సోమవారం, మే 18, 2026

## మిస్టర్ మోదీ... దేశం మిమ్మల్ని కొన్ని ప్రశ్నలు అడుగుతోంది... బదులివ్వండి: రాహుల్ గాంధీ

నీట్ పేపర్ లీక్‌పై ప్రధాని మోదీని టార్గెట్ చేసిన రాహుల్ గాంధీ

2024, 2026 సంవత్సరాలను పోలుస్తూ ప్రభుత్వ వైఖరిపై వ్యంగ్యాస్త్రాలు

పదేపదే విఫలమవుతున్న విద్యామంత్రిని ఎందుకు తొలగించడం లేదని ప్రశ్న



02

## బండి భగీరథ్ అరెస్ట్.. కేంద్రానికి సంబంధం లేదు

పోక్సో కేసులో బండి భగీరథ్ అరెస్ట్

ఇప్పటికే సరెండర్ అయ్యాడన్న కిషన్ రెడ్డి

ఇక చర్చించాల్సిన అవసరం లేదని వెల్లడి

రాష్ట్ర పోలీసులే చూసుకుంటారని స్పష్టీకరణ



**హైదరాబాద్, మే17 (ప్రజా ప్రతిభ):** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పోక్సో కేసులో అరెస్ట్ కావడంపై బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి స్పందించారు. భగీరథ్ ఇప్పటికే సరెండర్ అయ్యాడని గుర్తుచేశారు. ఇక దానిపై చర్చించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. ఈ కేసుతో కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం ఉండదని స్పష్టం చేశారు. పూర్తిగా రాష్ట్ర పోలీసులే ఈ వ్యవహారాన్ని చూసుకుంటారని వివరించారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడారు.

ప్రతిపైసా కేంద్రానిదే మరోవైపు ధాన్యం సేకరణ విషయంలో తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కిషన్ రెడ్డి ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్లకు ప్రతిపైసా కేంద్రమే ఇస్తోందని వెల్లడించారు. అయినా రైతుల నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు కొనడం లేదని ప్రశ్నించారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా సన్న వడ్లకు రాష్ట్రం బోనస్ ఇవ్వడం లేదని ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్లలో ఆలస్యంపై రైతులు నిరసన వ్యక్తం చేస్తున్నారని.. వారికి రాష్ట్ర ప్రభుత్వమే సమాధానం చెప్పాలన్నారు. మంత్రులు స్వయంగా వెళ్లి క్షేత్రస్థాయిలో కొనుగోళ్లను పర్యవేక్షించాలని సూచించారు.



# యాదాద్రి థర్మల్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం...

యూనిట్-3లో ఎగసిపడిన మంటలు

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో భారీ అగ్నిప్రమాదం

టర్బైన్ వద్ద చెలరేగిన మంటలు

ఆయిల్ లీకేజీ వల్లే ప్రమాదమని ప్రాథమిక నిర్ధారణ

ప్రాణనష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు

ఘటనపై అంతర్గత విచారణకు ఆదేశం





**నల్గొండ, మే17 (ప్రజా ప్రతిభ):** నల్గొండ జిల్లా దామరచర్లలో నిర్మాణ దశలో ఉన్న యాదాద్రి అల్ట్రా మెగా థర్మల్ పవర్ స్టేషన్‌లో ఆదివారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ప్లాంట్‌లోని యూనిట్-3లో ఒక్కసారిగా మంటలు ఎగసిపడటంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు, ఇంజినీర్లు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. యూనిట్-3 పరిధిలోని టర్బైన్ డ్రివెన్ బాయిలర్ ఫీడ్ పంప్ ఏరియాలో ఈ ఘటన మిగతా 2లో..



## శాంతి చర్చలు.. ఇరాన్ ముందు అమెరికా ఐదు కఠిన షరతులు

యుద్ధ నష్టపరిహారం ఇవ్వబోమని స్పష్టం

400కిలోల యురేనియం ఇవ్వాలని డిమాండ్

స్తంభించిన నిధుల విడుదలకు నిరాకరణ

ఇరాన్ సైతం ఐదు షరతులు

పరహారం ఇవ్వాల్సిందేనని పట్టు

02

## తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు... ఈసారి కొంచెం ఆలస్యం!

తెలంగాణలోకి జూన్ మొదటి వారంలో నైరుతి రుతుపవనాలు

గతేడాది కన్నా 4 నుంచి 5 రోజులు ఆలస్యంగా రాక

పలు జిల్లాల్లో కొనసాగుతున్న తీవ్రమైన ఎండలు, వడగాల్పులు

మే 26న కేరళను తాకనున్న నైరుతి పవనాలు

నేడు కొన్ని జిల్లాల్లో తేలికపాటి వర్షాలకు అవకాశం

02



## సేవా భావం ఉన్నవారందరినీ ఒకే వేదికపైకి తేవడమే లక్ష్యం



'ఐక్య' సంస్థ ప్రారంభం వెనుక ఉద్దేశం ఇదే

మంచు మనోజ్, మౌనిక

'ఐక్య ధైర్య సేన సమితి'ని ప్రారంభించిన మంచు మనోజ్, మౌనిక

మహిళా సాధికారత, ఉపాధి కల్పనపై కూడా దృష్టి సారిస్తామన్న మౌనిక

ఐదుగురు పిల్లల విద్యా బాధ్యతలను స్వీకరించిన మనోజ్ దంపతులు

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నవీన్ యాదవ్

02



## ఇరాన్‌లో శ్రీమహావిష్ణువు ఆలయం...

ఎక్కడుందో చెప్పిన అమితాబ్ బచ్చన్

ఇరాన్‌లోని విష్ణు ఆలయం వీడియోను షేర్ చేసిన అమితాబ్ బచ్చన్

135 ఏళ్ల ఆలయాన్ని పొరపాటున పురాతన ఆలయంగా పేర్కొన్న బిగ్ బీ

పోస్ట్ నేపథ్యంలో భారత్-ఇరాన్ చారిత్రక సంబంధాలపై మొదలైన చర్చ

పర్షియన్ గీతాన్ని జతచేసి వీడియోను పంచుకున్న అమితాబ్

02

## బండి సంజయ్ కేంద్ర మంత్రి పదవిలో కొనసాగడం దేశానికే అవమానం

పోక్సో కేసులో బండి సంజయ్ కుమారుడు అరెస్ట్

ఈ నేపథ్యంలోనే కేటీఆర్ విమర్శలు

నిందితుణ్ని 9 రోజులు కేంద్ర మంత్రే దాచారని ఆరోపణ

బాధిత కుటుంబాన్ని బెదిరించారన్న కేటీఆర్



**హైదరాబాద్, మే17 (ప్రజా ప్రతిభ):** కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ను కేంద్ర మంత్రివర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎల్బీనగర్‌లో నిర్వహించిన 'నా బూత్- నా భవిష్యత్తు' కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బండి సంజయ్ కుమారుడు భగీరథ్ పోక్సో కేసులో అరెస్టైన నేపథ్యంలో ఆయన ఈ విమర్శలు చేశారు. రాష్ట్రంలో ఒక బాలికకు తీవ్ర అన్యాయం జరిగితే ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా మిన్నకుండిపోయిందని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి బాధితురాలికి అన్యాయం చేయాలని మిగతా 2లో..



## తమిళనాట మారుతున్న రాజకీయం...

స్థానిక ఎన్నికల వేళ... టీవీకేలోకి డీఎంకే, అన్నాడీఎంకే నేతలు

తమిళనాట త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు

అధికార టీవీకే పార్టీలోకి పెరుగుతున్న వలసలు

పశ్చిమ జిల్లాల్లో ఎక్కువగా కనిపిస్తున్న చేరికల జోరు

స్థానిక ఎన్నికల్లోనూ టీవీకే గెలుస్తుందన్న అంచనాలు

02

## 25 ఏళ్ల తర్వాత సీఎం అధికారిక నివాసానికి సీఎం...

బెంగాల్‌లో ఆసక్తికర పరిణామం

బీజేపీ సీఎం సువేందు అధికారి కోసం 'సౌజన్య' భవనాన్ని సిద్ధం చేస్తున్న అధికారులు

జ్యోతి బసు తర్వాత బుద్ధదేవ్, మమత తమ సొంత ఇళ్లలోనే నివాసం

భద్రతా కారణాల దృష్ట్యా సువేందు కోసం కొత్త నివాసం ఎంపిక

మమత ప్రారంభించిన భవనమే ఇప్పుడు సువేందు నివాసం



**పశ్చిమ బెంగాల్, మే17 (ప్రజా ప్రతిభ):** పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో ఒక ఆసక్తికర పరిణామం చోటుచేసుకోనుంది. సుమారు 25 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారిక నివాసానికి మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీజేపీ ప్రభుత్వ నూతన ముఖ్యమంత్రి సువేందు అధికారి కోసం కోల్‌కతాలోని అలీపూర్ ప్రాంతంలో ఉన్న 'సౌజన్య' అనే ప్రభుత్వ భవనాన్ని అధికారులు సిద్ధం చేస్తున్నారు. రాష్ట్ర పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ ఈ మేరకు ఏర్పాట్లు చేస్తోంది. గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన జ్యోతి బసు సాల్ట్ లేక్‌లోని 'ఇందిరా భవన్' అనే అధికారిక నివాసంలో మిగతా 2లో..

https://prajaprathibha.com RNI: APTEL 2013/54721
ప్రజా ప్రతిభ
ప్రతి అక్షరం ప్రజా పక్షం · తెలుగు దినపత్రిక


## మిస్టర్ మోదీ... దేశం మిమ్మల్ని కొన్ని ప్రశ్నలు అడుగుతోంది... బదులివ్వండి: రాహుల్ గాంధీ

**నీట్ పేపర్ లీక్‌పై ప్రధాని మోదీని టార్గెట్ చేసిన రాహుల్ గాంధీ**

**2024, 2026 సంవత్సరాలను పోలుస్తూ ప్రభుత్వ వైఖరిపై వ్యంగ్యాస్త్రాలు**

**పదేపదే విఫలమవుతున్న విద్యామంత్రిని ఎందుకు తొలగించడం లేదని ప్రశ్న**

**'పరీక్షా పే చర్చ'పై ప్రధాని మోదీ మౌనాన్ని ప్రశ్నించిన ప్రతిపక్ష నేత**

**దేశం అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్**

**నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ**



**న్యూఢిల్లీ, మే17 (ప్రజా ప్రతిభ):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 2024, 2026 సంవత్సరాల పరిస్థితులను పోలుస్తూ ప్రభుత్వ వైఖరిపై ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పదేపదే పేపర్ లీక్‌లు జరుగుతున్నా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతోందని ఆరోపించారు.

ఈ సందర్భంగా రాహుల్ తన వ్యాఖ్యలలో...

నీట్ 2024: పేపర్ లీక్ అయింది. పరీక్ష రద్దు కాలేదు. మంత్రి రాజీనామా చేయలేదు. సీబీఐ విచారణ, ఒక కమిటీ ఏర్పాటయ్యాయి. నీట్ 2026: పేపర్ లీక్ అయింది. పరీక్ష రద్దు అయింది. కానీ మంత్రి మాత్రం ఇప్పటిదాకా రాజీనామా చేయలేదు. మళ్లీ సీబీఐ విచారణ, మరో కమిటీ ఏర్పాటవుతుంది" అంటూ ఎద్దేవా చేశారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీకి దేశం తరపున కొన్ని ప్రశ్నలు సంధిస్తున్నానని రాహుల్ పేర్కొన్నారు. "మిస్టర్ మోదీ, దేశం మిమ్మల్ని కొన్ని ప్రశ్నలు అడుగుతోంది. వాటికి సమాధానం చెప్పండి!" అంటూ మూడు సూటి ప్రశ్నలను లేవనెత్తారు.

1. పదేపదే పేపర్ లీక్‌లు ఎందుకు జరుగుతున్నాయి?
2. ఈ "పరీక్షా పే చర్చ" (పేపర్ లీక్‌లపై చర్చ) విషయంలో మీరెందుకు మౌనంగా ఉంటున్నారు?
3. పదేపదే విఫలమవుతున్న విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను ఎందుకు పదవి నుంచి తొలగించడం లేదు?

ఈ ప్రశ్నలకు ప్రధాని సమాధానం చెప్పాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. వరుస పేపర్ లీక్‌ల పట్ల కేంద్ర ప్రభుత్వ ఉదాసీన వైఖరి తగదంటూ ఆయన హితవు పలికారు.

## శాంతి చర్చలు.. ఇరాన్ ముందు అమెరికా ఐదు కఠిన షరతులు

**యుద్ధ నష్టపరిహారం ఇవ్వబోమని స్పష్టం**

**400కిలోల యురేనియం ఇవ్వాలని డిమాండ్**

**స్తంభించిన నిధుల విడుదలకు నిరాకరణ**

**ఇరాన్ సైతం ఐదు షరతులు**

**పరహారం ఇవ్వాల్సిందేనని పట్టు**

**న్యూయార్క్, మే17 (ప్రజా ప్రతిభ):** ఇరాన్‌తో జరుగుతున్న శాంతి చర్చల్లో అమెరికా ఐదు కఠిన షరతులు విధించింది. ఇప్పటి వరకు ఇరాన్‌కు జరిగిన నష్టాలకు ఎలాంటి పరిహారం చెల్లించే ప్రసక్తి లేదని తేల్చి చెప్పింది. ఈ మేరకు ఇరాన్‌కు చెందిన ఫార్స్ న్యూస్ ఏజెన్సీ ఓ నివేదికను విడుదల చేసింది.

ఇరాన్ తన వద్ద ఉన్న 400 కిలోల శుద్ధిచేసిన యురేనియంను తమకు అప్పగించాలని అమెరికా డిమాండ్ చేసింది. అలాగే ఇరాన్‌లోని అణు కేంద్రాల్లో కేవలం ఒక్కదానికి మాత్రమే అనుమతి ఇస్తామని పేర్కొంది. విదేశాల్లో స్తంభించిపోయిన ఇరాన్ ఆస్తుల్లో కనీసం 25 శాతాన్ని కూడా విడుదల చేయబోమని తెలిపింది. వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న ఘర్షణల ముగింపు ఈ చర్చల పురోగతిపైనే ఆధారపడి ఉంటుందని అమెరికా లింక్ పెట్టింది.

ఈ ఐదు షరతులకు ఇరాన్ అంగీకరించినా అమెరికా, ఇజ్రాయెల్ నుంచి ముప్పు అలాగే కొనసాగుతుందని వైనెట్ న్యూస్ అభిప్రాయపడింది. మరోవైపు ఇరాన్ కూడా చర్చల కోసం ఐదు షరతులను విధించింది. ముఖ్యంగా లెబనాన్‌లో ఘర్షణలు ఆపాలని, తమపై ఆంక్షలు ఎత్తివేయాలని, స్తంభించిన నిధులను విడుదల చేయాలని కోరింది. యుద్ధ నష్టపరిహారంతో పాటు హర్మూజ్ జలసంధిపై తమ సార్వభౌమాధికారాన్ని గుర్తించాలని డిమాండ్ చేసింది.

## నరసరావుపేట డీఎస్పీకి తన పాస్‌పోర్ట్ అప్పగించిన విడదల రజని

(మొదటిపేజీ తరువాయి)


పోలీసులు విడదల రజిని, ఆమె అనుచరులపై అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఈ కేసులో అరెస్టు కాకుండా ఉండేందుకు రజిని హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం, ఆమె విదేశాలకు వెళ్లకుండా పాస్‌పోర్ట్‌ను తక్షణం పోలీసులకు అప్పగించాలని షరతులతో కూడిన ఆదేశాలు జారీ చేసింది.

కోర్టు ఆదేశాలను పాటిస్తూ, విడదల రజిని తన న్యాయవాదులతో కలిసి నరసరావుపేట డీఎస్పీ హనుమంతరావును కలిశారు. పాస్‌పోర్ట్‌ను ఆయనకు అందజేసి, సంబంధిత రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఈ సందర్భంగా పోలీసులు ఆమె వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా డీఎస్పీ కార్యాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత విడదల రజిని వరుస కేసులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నప్పుడు స్టోన్ క్రషర్ యాజమాన్యాన్ని బెదిరించి రూ. 2.20 కోట్లు వసూలు చేశారన్న ఆరోపణలపై ఏసీబీ ఇప్పటికే కేసు నమోదు చేసింది. ఈ కేసులో ఆమె మరిది విడదల గోపిని అధికారులు అరెస్టు కూడా చేశారు.

## యాదాద్రి థర్మల్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం...

(మొదటిపేజీ తరువాయి)



చోటుచేసుకుంది. పంప్ వద్ద లూబ్రికేషన్ ఆయిల్ లీక్ కావడమే ప్రమాదానికి ప్రాథమిక కారణంగా అధికారులు అంచనా వేస్తున్నారు. చమురు లీకేజీ కారణంగా మంటలు వేగంగా వ్యాపించి, ప్లాంట్ ప్రాంగణమంతా దట్టమైన నల్లటి పొగ కమ్ముకుంది. ఈ ప్రమాదంలో పంప్ ఏరియాలోని కంట్రోల్ కేబుళ్లు, కొన్ని కీలకమైన వాల్వ్‌లు పూర్తిగా దగ్ధమయ్యాయి.

అయితే, ప్లాంట్ సిబ్బంది, అక్కడే ఉన్న అగ్నిమాపక యంత్రాలు వెంటనే అప్రమత్తమై మంటలను అదుపులోకి తీసుకువచ్చాయి. దీంతో బాయిలర్లు, మెయిన్ టర్బైన్లు వంటి ప్రధాన యంత్రాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాకపోవడంతో అధికారులు, సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

సమాచారం అందుకున్న తెలంగాణ జెన్‌కో ఉన్నతాధికారులు హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. నష్టాన్ని అంచనా వేయడంతో పాటు, ప్రమాదానికి కచ్చితమైన కారణాలు తెలుసుకోవడానికి అంతర్గత విచారణకు ఆదేశాలు జారీ చేశారు.

## సేవా భావం ఉన్నవారందరినీ ఒకే వేదికపైకి తేవడమే లక్ష్యం

**'ఐక్య' సంస్థ ప్రారంభం వెనుక ఉద్దేశం ఇదే**

**మంచు మనోజ్, మౌనిక**

**'ఐక్య ధైర్య సేన సమితి'ని ప్రారంభించిన మంచు మనోజ్, మౌనిక**

**మహిళా సాధికారత, ఉపాధి కల్పనపై కూడా దృష్టి సారిస్తామన్న మౌనిక**

**ఐదుగురు పిల్లల విద్యా బాధ్యతలను స్వీకరించిన మనోజ్ దంపతులు**

**కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నవీన్ యాదవ్**



**హైదరాబాద్, మే17 (ప్రజా ప్రతిభ):** సమాజానికి సేవ చేయాలనే బలమైన ఆలోచన ఉన్న ప్రతీ ఒక్కరినీ ఒకే గొడుగు కిందకు తేవాలనే గొప్ప లక్ష్యంతోనే ఐక్య సంస్థను ప్రారంభించినట్టు నటుడు 'రా కింగ్' మంచు మనోజ్, ఆయన భార్య మౌనిక భూమా వెల్లడించారు. తన పుట్టినరోజు నేపథ్యంలో, హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో "ఐక్య ధైర్య సేన సమితి" అనే తమ సామాజిక సేవా సంస్థను మనోజ్ అధికారికంగా ఆవిష్కరించారు. సేవా భావం ఉన్నవారందరికీ ఒక వేదికను అందించాలనేదే తమ ముఖ్య ఉద్దేశమని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమం గురించి మనోజ్ భావోద్వేగంగా మాట్లాడుతూ, "సమాజానికి అండగా నిలబడటం నేను, నా భార్య మౌనిక మా పెద్దల నుంచి నేర్చుకున్నాం. ఎన్నో సేవా కార్యక్రమాలు చేసినా, ఒకే ఆలోచన ఉన్న వారందరి కోసం ఒక వేదిక ఉండాలనిపించింది. ఈ ఆలోచన నిజానికి నా భార్య మౌనికది. ఆమె స్ఫూర్తితోనే ఈ సంస్థను ప్రారంభిస్తున్నాం. దీని ద్వారా ఎవరికి నిజమైన సహాయం అందినా అదే మాకు గొప్ప విజయం" అని తెలిపారు. ఈ రోజు నుంచే ఐదుగురు పిల్లల విద్యా బాధ్యతలను స్వీకరిస్తున్నామని, ఈ సేవలను రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రతీ గ్రామానికి విస్తరిస్తామని ఆయన ప్రకటించారు.

అనంతరం మౌనిక భూమా మంచు మాట్లాడుతూ, "మంచి ఉద్దేశంతో నేను, మనోజ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం. ఇది మా తల్లిదండ్రుల ఆశీర్వాదాల వల్లే సాధ్యమైంది. ఈ ట్రస్ట్ ద్వారా రక్తదానంతో పాటు మహిళా సాధికారత, ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి పెడతాం. 'నమస్తే వరల్డ్' సంస్థ ద్వారా టాయ్ మేకింగ్ వంటి కోర్సులతో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం" అని వివరించారు.

ముఖ్య అతిథిగా హాజరైన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, "ఐక్య ధైర్య సేన సమితి" పేరును అధికారికంగా ప్రకటించారు. మనోజ్ కుటుంబంతో తమకు మూడు దశాబ్దాల అనుబంధం ఉందని, చిన్నప్పటి నుంచే మనోజ్‌లో సేవా భావం ఉందని కొనియాడారు. మౌనిక ఆలోచనతో పుట్టినరోజున ఈ ట్రస్ట్ ప్రారంభించడం అభినందనీయమని, ఈ కార్యక్రమాలకు తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.

ఒకవైపు 'డేవిడ్ రెడ్డి' వంటి భారీ చిత్రాలతో నటుడిగా బిజీగా ఉంటూనే, మరోవైపు 'ఐక్య ధైర్య సేన సమితి' ద్వారా సమాజ సేవకు అంకితం కావడం పట్ల మనోజ్ దంపతులపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. సినిమాలు, సమాజ సేవ అనే రెండు మార్గాల్లో మనోజ్ తన ప్రయాణాన్ని బలంగా ముందుకు తీసుకెళ్తున్నారు.

## తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు...

**ఈసారి కొంచెం ఆలస్యం!**

**తెలంగాణలోకి జూన్ మొదటి వారంలో నైరుతి రుతుపవనాలు**

**గతేడాది కన్నా 4 నుంచి 5 రోజులు ఆలస్యంగా రాక**

**పలు జిల్లాల్లో కొనసాగుతున్న తీవ్రమైన ఎండలు, వడగాల్పులు**

**మే 26న కేరళను తాకనున్న నైరుతి పవనాలు**

**నేడు కొన్ని జిల్లాల్లో తేలికపాటి వర్షాలకు అవకాశం**

**హైదరాబాద్, మే17 (ప్రజా ప్రతిభ):** తెలంగాణలో నైరుతి రుతుపవనాల ఆగమనం కోసం మరికొన్ని రోజులు ఆగాల్సిందే. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు జూన్ మొదటి వారంలో రాష్ట్రంలోకి ప్రవేశించే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనా వేసింది. గత ఏడాదితో పోలిస్తే రుతుపవనాల రాక 4 నుంచి 5 రోజులు ఆలస్యం కానుంది.

ఈ నెల 26వ తేదీన కేరళను తాకనున్న రుతుపవనాలు, ఆ తర్వాత సాధారణంగా 4 నుంచి 7 రోజుల్లో తెలంగాణలోకి ప్రవేశిస్తాయని అధికారులు వివరిస్తున్నారు. ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు అండమాన్ నికోబార్ దీవులు, బంగాళాఖాతం, అరేబియా సముద్రంలోని కొన్ని ప్రాంతాల్లో విస్తరించాయి. ఇవి మరింత ముందుకు సాగేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది.

కొనసాగుతున్న ఎండల తీవ్రత

ఇదిలా ఉండగా, రాష్ట్రంలో ఎండల తీవ్రత కొనసాగుతోంది. చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. శనివారం అదిలాబాద్‌లో అత్యధికంగా 44.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత రికార్డయింది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

మరోవైపు, నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఆదివారం జోగులాంబ గద్వాల్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, రంగారెడ్డి, వనపర్తి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

## తమిళనాట మారుతున్న రాజకీయం...

**స్థానిక ఎన్నికల వేళ... టీవీకేలోకి డీఎంకే, అన్నాడీఎంకే నేతలు**

**తమిళనాట త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు**

**అధికార టీవీకే పార్టీలోకి పెరుగుతున్న వలసలు**

**పశ్చిమ జిల్లాల్లో ఎక్కువగా కనిపిస్తున్న చేరికల జోరు**

**స్థానిక ఎన్నికల్లోనూ టీవీకే గెలుస్తుందన్న అంచనాలు**



**చెన్నై, మే17 (ప్రజా ప్రతిభ):** తమిళనాడులో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన వెలువడనుందన్న అంచనాల నడుమ రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. అధికార తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీలోకి ప్రతిపక్షాలైన డీఎంకే, అన్నాడీఎంకేల నుంచి నేతలు, కార్యకర్తలు వలస వెళ్తున్నారు. ముఖ్యంగా రాష్ట్రంలోని పశ్చిమ జిల్లాల్లో ఈ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది.


అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే అనూహ్య విజయం సాధించి అధికారంలోకి రావడం, పార్టీ ప్రభావం రోజురోజుకు విస్తరిస్తుండటంతో క్షేత్రస్థాయి నేతలు తమ రాజకీయ భవిష్యత్తుపై లెక్కలు వేసుకుంటున్నారు. ఈ వలసలు డీఎంకే, అన్నాడీఎంకే పార్టీ వర్గాల్లో ఆందోళన కలిగిస్తున్నాయి.

ఇటీవల పలువురు కీలక నేతలు టీవీకేలో చేరారు. ఈరోడ్ జిల్లాకు చెందిన డీఎంకే రాష్ట్ర స్థాయి ఫంక్షనరీ ఎల్లపాలయం ఆర్. శివకుమార్, నమక్కల్ తూర్పు జిల్లా కోశాధికారి ఏకే బాలచందర్, రాశిపురం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు రామ్‌కుమార్, 'గేట్' తంగవేల్ వీరిలో ఉన్నారు. అన్నాడీఎంకే నుంచి మాజీ మంత్రి కేవీ రామలింగం కూడా సీనియర్ మంత్రి కేఏ సెంగోట్టయార్ సమక్షంలో టీవీకేలో చేరారు.

ఈ వలసలు ఆరంభం మాత్రమేనని, రాబోయే రోజుల్లో దక్షిణ, మధ్య జిల్లాల నుంచి మరిన్ని చేరికలు ఉండొచ్చని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రకటిస్తే అసెంబ్లీ ఫలితాలే పునరావృతం అవుతాయనే భావన క్షేత్రస్థాయి నేతల్లో బలంగా ఉందని, అందుకే అధికార పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని ఓ విశ్లేషకుడు తెలిపారు.

## 25 ఏళ్ల తర్వాత సీఎం అధికారిక నివాసానికి సీఎం...

(మొదటిపేజీ తరువాయి)



ఉండేవారు. ఆయన తర్వాత ముఖ్యమంత్రులైన బుద్ధదేవ్ భట్టాచార్య, మమతా బెనర్జీ మాత్రం తమ సొంత ఇళ్లలోనే నివసించారు. దీంతో పాతికేళ్లుగా బెంగాల్‌కు అధికారిక సీఎం హౌస్ లేకుండా పోయింది. ఇప్పుడు సువేందు అధికారి ఆ సంప్రదాయానికి తెరదించున్నారని తెలుస్తోంది.

ప్రస్తుతం సువేందు అధికారి కోల్‌కతాలోని చైనార్ పార్క్‌లో ఒక ఫ్లాట్‌లో నివసిస్తున్నారు. అయితే ఆ ప్రాంతం భద్రతాపరంగా అంత సురక్షితం కాదని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఈ నేపథ్యంలోనే అధికారులు అత్యంత భద్రత, అన్ని సౌకర్యాలు ఉన్న 'సౌజన్య' భవనాన్ని ఎంపిక చేశారు. విశేషమేమిటంటే, ఈ భవనం భవానీపూర్ నియోజకవర్గంలోనే ఉంది. ఇటీవలి ఎన్నికల్లో సువేందు ఇదే నియోజకవర్గంలో మమతా బెనర్జీపై విజయం సాధించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన ఈ గెస్ట్ హౌస్‌ను 2018లో మమతా బెనర్జీనే ప్రారంభించారు. ఈ ప్రతిపాదనకు సువేందు అధికారి ఇంకా అంగీకారం తెలపాల్సి ఉంది. ఆయన ఒప్పుకుంటే, 'సౌజన్య' బెంగాల్ కొత్త సీఎం హౌస్‌గా మారుతుంది.

## ఇరాన్‌లో శ్రీమహావిష్ణువు ఆలయం...

**ఎక్కడుందో చెప్పిన అమితాబ్ బచ్చన్**

**ఇరాన్‌లోని విష్ణు ఆలయం వీడియోను షేర్ చేసిన అమితాబ్ బచ్చన్**

**135 ఏళ్ల ఆలయాన్ని పొరపాటున పురాతన ఆలయంగా పేర్కొన్న బిగ్ బీ**

**1892లో భారత వ్యాపారుల కోసం ఈ ఆలయం నిర్మాణం**

**పోస్ట్ నేపథ్యంలో భారత్-ఇరాన్ చారిత్రక సంబంధాలపై మొదలైన చర్చ**

**పర్షియన్ గీతాన్ని జతచేసి వీడియోను పంచుకున్న అమితాబ్**

**న్యూఢిల్లీ, మే17 (ప్రజా ప్రతిభ):** బాలీవుడ్ లెజెండ్ అమితాబ్ బచ్చన్ తన సోషల్ మీడియా ఫాలోయర్స్‌కు చరిత్ర పాఠాలు చెప్పే ప్రయత్నం చేశారు. ఆదివారం తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఇరాన్‌లోని బందర్ అబ్బాస్‌లో ఉన్న ఒక హిందూ విష్ణు ఆలయం వీడియోను పంచుకున్నారు. 'ఏ విష్ణు జాన్' అనే పర్షియన్ గీతాన్ని జతచేసి ఈ వీడియోను పోస్ట్ చేశారు. అయితే, సుమారు 135 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ ఆలయాన్ని ఆయన పొరపాటున "పురాతన ఆలయం" అని పేర్కొనడం చర్చనీయాంశమైంది.

"ఇరాన్‌లోని బందర్ అబ్బాస్‌లో ఉన్న పురాతన హిందూ విష్ణు ఆలయం.. 1892లో ఖజార్ శకంలో నిర్మించబడింది. నగరంలో పనిచేస్తున్న భారతీయ హిందూ వ్యాపారుల కోసం దీనిని నిర్మించారు" అని అమితాబ్ తన క్యాప్షన్‌లో రాసుకొచ్చారు. ఆయన చెప్పినట్లుగా ఇది 1892లో నిర్మితమైనప్పటికీ, దానిని పురాతన ఆలయంగా అభివర్ణించడంపై నెటిజన్లు స్పందిస్తున్నారు.

భారత్, ఇరాన్ మధ్య వేల సంవత్సరాల నాటి సాంస్కృతిక, చారిత్రక బంధం ఉంది. 1947లో దేశ విభజనకు ముందు భారత్, ఇరాన్‌కు సరిహద్దు ఉండేది. శతాబ్దాలుగా ఈ రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు కొనసాగాయి. మొఘలుల కాలంలో పర్షియన్ భాష మన పరిపాలన, సాహిత్యం, వాస్తుశిల్పంపై తీవ్ర ప్రభావం చూపింది. స్వాతంత్ర్యం తర్వాత 1950లో ఇరు దేశాలు అధికారికంగా దౌత్య సంబంధాలను నెలకొల్పుకున్నాయి. ఇటీవలి కాలంలో చబహార్ పోర్ట్ వంటి ప్రాజెక్టులతో ఈ బంధం మరింత బలపడింది. అమితాబ్ పోస్ట్ నేపథ్యంలో ఈ చారిత్రక సంబంధాలపై మరోసారి చర్చ మొదలైంది.

## బండి సంజయ్ కేంద్ర మంత్రి పదవిలో కొనసాగడం దేశానికే అవమానం



(మొదటిపేజీ తరువాయి)

చూశాయని విమర్శించారు. కానీ ఆ బాలికకు న్యాయం జరిగేలా బీఆర్ఎస్ పార్టీ మాత్రమే పోరాడిందని తెలిపారు. గత రెండున్నరేళ్లుగా తెలంగాణలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారాయని ఆరోపించారు. ప్రధాని మోదీ చెబుతున్న 'బేటీ పడావో.. బేటీ బచావో' నినాదం కేవలం మాటలకే పరిమితమైందని విమర్శించారు.

దేశ చరిత్రలో బహుశా మొదటిసారి ఓ కేంద్రమంత్రి కుమారుడిపై లుకౌట్ సర్క్యులర్ ఇచ్చే పరిస్థితి వచ్చిందని కేటీఆర్ అన్నారు. బండి సంజయ్‌ను మంత్రి పదవి నుంచి తొలగించకపోతే ఈ కేసులో విచారణ సరిగా జరగదని అనుమానం వ్యక్తం చేశారు. తప్పు చేసిన వ్యక్తిని దాదాపు 9 రోజుల పాటు దాచిపెట్టింది కేంద్రమంత్రేనని ఆరోపించారు. బాధితురాలి తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేసి కేసును నీరుగార్చాలని చూశారన్నారు. ఇలాంటి వ్యక్తులు ఉన్నతమైన పదవుల్లో కొనసాగడం తెలంగాణ రాష్ట్రానికే గాక దేశానికే అవమానమని మండిపడ్డారు.

# చిన్నారుల ప్రాణాలతో చెలగాటం..

**చేతికి అందే ఎత్తులో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్**

**అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్థుల ఆగ్రహం**

గన్నేరువరం, మే 16 (ప్రజా ప్రతిభ):

గన్నేరువరం మండలం గుణుకుల కొండాపూర్ గ్రామంలోని ప్రధాన రహదారి మలుపు వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రస్తుతం గ్రామ ప్రజలకు, ముఖ్యంగా చిన్నారులకు ప్రాణాపాయంగా మారిందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపిల్లల చేతికి అందేంత తక్కువ ఎత్తులో ట్రాన్స్‌ఫార్మర్ ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. గ్రామంలోని ప్రధాన రహదారి పక్కనే ఈ ట్రాన్స్‌ఫార్మర్ ఉండటంతో ప్రతిరోజూ విద్యార్థులు, చిన్నారులు, వాహనదారులు ఆ మార్గంలోనే రాకపోకలు సాగిస్తున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు ఆడుకుంటూ ట్రాన్స్‌ఫార్మర్ సమీపానికి



వెళ్లే అవకాశం ఉండటంతో తల్లిదండ్రులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఏ చిన్న నిర్లక్ష్యం జరిగినా పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందని గ్రామస్థులు చెబుతున్నారు. ఈ సమస్యపై పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రమాదకర పరిస్థితిలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను సురక్షిత ప్రదేశానికి మార్చాలని ఎన్నిసార్లు కోరినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌ను సురక్షితంగా ఏర్పాటు చేయాలని, లేకపోతే పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉందని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు. ప్రమాదం జరిగాక చర్యలు తీసుకోవడం కంటే ముందుగానే స్పందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# బీసీ జేఏసీ ఆధ్వర్యంలో సీఐ శ్రీనివాస్‌కు సన్మానం




హుజూరాబాద్ ప్రతినిధి, మే 17, ప్రజా ప్రతిభ:

ఇటీవల బదిలీపై వచ్చిన హుజూరాబాద్ రూరల్ సీఐ శ్రీ వీరభత్తిని శ్రీనివాస్ లను హుజూరాబాద్ పట్టణంలోని వారి కార్యాలయంలో బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షులు సందేల వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ, గతంలో హుజూరాబాద్ టౌన్ సిఐగా పనిచేసి మంచి పేరు తెచ్చుకున్న వీరభత్తినిశ్రీనివాస్ హుజూరాబాద్ రూరల్ సిఐ గా రావడం పట్ల తమహర్షాన్ని వ్యక్తం చేసినారు. ప్రజా స్వామ్య ప్రభుత్వంలో ప్రజల కొరకు చట్ట ప్రకారమునియమ నిబంధనలను అనుసరించి సమన్యాయాన్ని పాటిస్తూ, అన్ని వర్గాలకు న్యాయం జరిగే విధంగా తమ విధిని నిర్వర్తించాలని విజ్ఞప్తి చేసినారు. అదేవిధంగా సమాజంలోని నిరుపేదలు అట్టడుగు వర్గాల ప్రజల ఆదరాభిమానాన్ని చూరగొనే విధంగా ఎల్లప్పుడూ విశాల మైన దృష్టితో ప్రజల పక్షాన నిలుస్తూ ఆదర్శవంతమైన పోలీస్ ఆఫీసర్ గా పేద బడుగు బలహీనవర్గాల న్యాయం కొరకు నిజాయితీకి నిలువుటదంగా నిలుస్తూ, తెలంగాణ రాష్ట్రంలోనే అత్యుత్తమ పోలీస్ ఆఫీసర్ గా ఎదగాలని ఆకాంక్షించినారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు వన్నాల శివాజీ మాజీ, సర్పంచులు తొగరు బిక్షపతి, బింగీ కరుణాకర్, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్, బీసీ జెఏసి ప్రధాన కార్యదర్శి చిలుక మారి శ్రీనివాస్, ఇప్పకాయల సాగర్, మంద బిక్షపతి, కాసగొని కిరణ్ గౌడ్, పబ్బ తిరుపతి గౌడ్, పల్లె సతీష్ గౌడ్, తులసి లక్షణా మూర్తి, సురు కొంటి బాల్రెడ్డి, దొంత హరికిషన్, తాటి పాముల దేవేందర్, తునికి సమ్మయ్య, పంజాల వెంకటేశ్వర్లు, పోగు సమ్మయ్య తదితరులు పాల్గొని విజయ వంతం చేశారు.

ఇటీవల
బదిలీపై వచ్చిన హుజురాబాద్ రూరల్
సీఐ వీరభత్తిని శ్రీనివాస్.
ప్రజా స్వామ్య ప్రభుత్వంలో ప్రజల కొరకు చట్టప్రకారము
నియమ నిబంధనలు.
సమన్యాయాన్ని పాటిస్తూ, అన్ని వర్గాలకు న్యాయం జరిగే విధంగా
విధిని నిర్వర్తించాలని విజ్ఞప్తి.
నిరుపేదలు అట్టడుగు వర్గాల ఆదరాభిమానాన్ని చూరగొనే
విధంగాఎల్లప్పుడూ ప్రజల పక్షాన.
బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్,
అధ్యక్షులు సందేల వెంకన్న.

# రోజు రోజుకు పెట్రోల్ డీజిల్ ధరలు పెంపు

**సామాన్య ప్రజలను ఇబ్బందుల పాలు చేసుకుంటు పెట్రోల్ డీజిల్ ధరలను రోజు రోజుకు పెంపు.**

**ఈ దగాకోరు బిజెపి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచే అన్ని రకాల వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతు.**

**ఇలాంటి సమస్యలు రాకుండా ఉండాలంటే ఈ దగాకోరు బిజెపికి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలి.?**

**నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మిడిదొడ్డి రాజు.**





హుజురాబాద్ ప్రతినిధి, మే 17, ప్రజా ప్రతిభ:

హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మిడిదొడ్డి రాజు మాట్లాడుతూ, సామాన్య ప్రజలను ఇబ్బందుల పాలు చేసుకుంటు పెట్రోల్ డీజిల్ ధరలను రోజు రోజుకు పెంచుకుంటు వెలుతున్నా ఈ దగాకోరు బిజెపి ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా తరుపున డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ శాతగాని బిజెపి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచే అన్ని రకాల వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి అని అన్నారు. అలాగే ఇవాల్టి రోజున సామాన్య ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి సమస్యలు మళ్ళీ పున రావృతం కాకుండా ఉండాలంటే ఈ దగాకోరు బిజెపి ప్రభుత్వానికి ఓటు ద్వారానే సరియైన బుద్ధి చెప్పాలని కోరుకోవడం జరుగుతుంది అని మిడిదొడ్డి రాజు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మాట్లాడారు.

# మానవత్వం చాటుకున్న గన్నేరువరం మండల కార్మిక సంఘం..

గన్నేరువరం, మే 17 (ప్రజా ప్రతిభ):

కరీంనగర్ జిల్లా, గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన తాపీ కార్మికుడు కట్ట చంద్రయ్య మృతి చెందడంతో, గన్నేరువరం మండల భవన నిర్మాణ కార్మిక సంఘం మానవత్వాన్ని చాటుకుంది. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సంఘం సభ్యులు వారి కుటుంబానికి ఆర్థిక, ఆహార పరమైన అండగా నిలిచారు.

మండల సంఘం తరఫున 50 కిలోల బియ్యం, గుండ్లపల్లి గ్రామం తరఫున మరో 50 కిలోల బియ్యం అందజేసి మొత్తం ఒక క్వింటాల్ బియ్యాన్ని సహాయంగా ఇచ్చారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, ఎలాంటి అవసరం వచ్చినా సంఘం అండగా ఉంటుందని నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మైసంపల్లి మల్లేశం, గుండ్లపల్లి గ్రామ అధ్యక్షుడు రాజనర్సయ్య, అమ్మిగల్ల కొమురయ్య, తాళ్లపల్లి సంపత్ గౌడ్, రాజనర్సయ్య, తాళ్లపల్లి కనకయ్య గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఏలువాక రాజేశ్వరి ప్రథమ వర్ధంతి: నివాళులర్పించిన

**డీసీసీ కార్యదర్శి బుచ్చయ్య పటేల్**

**ఆదివారంపేటలో కీర్తిశేషుల చిత్రపటానికి పూలమాల వేసి అంజలి**

**రాజేశ్వరి కుటుంబ సభ్యులకు పరామర్శ, సానుభూతి ప్రకటన**



మంథని ప్రతినిధి, మే 17 (ప్రజా ప్రతిభ):

మంథని నియోజకవర్గంలోని రామగిరి మండలం ఆదివారంపేటలో కీర్తిశేషులు ఏలువాక రాజేశ్వరి ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా డీసీసీ కార్యదర్శి బుద్ధార్థి బుచ్చయ్య పటేల్ ముఖ్య అతిథిగా హాజరై, రాజేశ్వరి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు.కుటుంబ సభ్యులకు పరామర్శ: గ్రామానికి చెందిన ఏలువాక రాజేశ్వరి గతేడాది మరణించగా, కుటుంబ సభ్యులు ఆదివారం ఆమె సాంవత్సరిక (ప్రథమ వర్ధంతి) కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బుచ్చయ్య పటేల్ అక్కడకు చేరుకుని నివాళులు అర్పించడమే కాకుండా, రాజేశ్వరి కుటుంబ సభ్యులైన కోటేశ్వర్, జగదీశ్వర్‌లను కలిసి వారిని ఓదార్చారు. ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకుడు నాంసాని సంతోష్‌తో పాటు గ్రామస్తులు, బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.

## ప్రజా పాలన... ప్రగతి ప్రణాళికలో భాగంగా, విద్య శాఖ విజయోత్సవ ముగింపు





వేములవాడ, ప్రతినిధి మే 17 (ప్రజా ప్రతిభ):

రాజన్న సిరిసిల్ల, ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్య చరణలో భాగంగా ఈనెల 11వ తేదీ నుంచి 17వ తేదీ వరకు విద్యాశాఖ విజయోత్సవం ముగింపు సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో, ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జయ జయహే తెలంగాణ పాటలు వినిపించారు. విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. పదవ తరగతి, ఇంటర్లో ఉత్తమ ప్రతిభ చూపిన వివిధ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో రాణించిన విద్యార్థులకు నగదు ప్రోత్సహకాలు, సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. పదవ తరగతి, ఇంటర్ లో మొత్తం 11 మంది విద్యార్థులు మంచి మార్కులు సాధించగా లక్ష రూపాయలు ప్రోత్సహం కింద అందజేశారు. బడికి తక్కువ సెలవులు తీసుకొని హాజరు అయిన టీచర్లను సన్మానించారు.ర

## అంతిమ యాత్రలో పాల్గొన్న, రాష్ట్ర ప్రభుత్వ విప్:



వేములవాడ, ప్రతినిధి మే 17 (ప్రజా ప్రతిభ):

రాజన్న సిరిసిల్ల జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ అమ్మగారు అయిన నాగుల రామలక్ష్మి మరణించగా విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ నాగుల రామలక్ష్మి గారి భౌతికాయానికి నివాళులు అర్పించి వారి అంతిమయాత్రలో పాల్గొన్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ తొ ముచ్చటిస్తూ, తల్లి కొడుకుల బంధాన్ని గుర్తు చేశారు. ఆయనకు మనోధైర్యాన్ని ఇచ్చారు.

ప్రజా ప్రతిభ తెలంగాణ జిల్లాలు telanganaDistricts
Praja Pratibha Telugu Daily
www.prajapratibha.in Prajapratibha.2013@gmail.com
సోమవారం మే 18, 2026

## మాదిగలు ఎస్సీ వర్గీకరణ ఫలాలను, సద్వినియోగం చేసుకోవాలి



**వేములవాడ, ప్రతినిధి మే 17 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఎం ఆర్ పి ఎస్ మరియు అనుబంధ సంగాల జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు ఖానాపూర్ లక్ష్మణ్ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు గ్రామస్థాయిలో ఎమ్మార్పీఎస్ ను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా లభించే అవకాశాలను అందిపిచ్చు కునేందుకు మాదిగ సమాజంలో విద్య, ఉద్యోగాలపై విస్తృత అవగాహన కల్పించడం అత్యంత అవసరమన్నారు. ఈ దిశగా ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని సూచించారు. అలాగే రాబోయే జూలై 7న జరిగే ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి మాదిగ ప్రతి గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని, ఎమ్మార్పీఎస్ జెండాలు ఎగరవేయాలని నిర్ణయించారు. గ్రామ కమిటీలు జెండా గద్దెలు లేని ప్రాంతాల్లో ఈనెల 25వ తేదీ నుండి 40 రోజులపాటు ప్రత్యేక కార్యక్రమం గా ఎమ్మార్పీఎస్ జెండా గద్దెలను నిర్మాణం చేయాలని తీర్మానించారు.

ఈ కార్యక్రమంలో చందుర్తి మండల అధ్యక్షులు తర్రే శంకరయ్య మాదిగ, గంభీరావుపేట మండల అధ్యక్షులు బరుకుటం తిరుపతి మాదిగ, ముస్తాబాద్ మండల అధ్యక్షులు కోమ్మటి రాజు మాదిగ, కోనరావుపేట మండల అధ్యక్షులు కొమ్ము రాజశేఖర మాదిగ, గంభీరావుపేట మండల ఉపాధ్యక్షులు తుడుం ప్రశాంత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జింక ఎల్లయ్య, శ్రీ గాధ శాఖ అధ్యక్షులు కత్తుల బాబు మాదిగ మరియు తదితరులు పాల్గొన్నారు.

## 90 శాతం హాజరు సాధించిన టీచర్లకు.. ప్రశంసా పత్రాలు

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మరియు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా, ప్రశంస పత్రాలు అందజేత.**




**వేములవాడ, ప్రతినిధి మే 17 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక లో భాగంగా విద్యాశాఖ విజయోత్సవం ముగింపు సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ హాజరయ్యారు. 10వ తరగతి, ఇంటర్లో ఉత్తమ ప్రతిభ చూపిన వివిధ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో రాణించిన విద్యార్థులకు నగదు, ప్రోత్సాహకాలు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. వేములవాడ మండలంలో 2025-26 లో రాష్ట్ర స్థాయిలో 90% పైగా హాజరు నమోదు సాధించిన వేములవాడ న్యూ అర్బన్ కాలనీ ప్రాథమిక ప్రధానోపాధ్యాయుడు వికృతి లక్ష్మీనారాయణ మరియు రుద్రవరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి లత గార్లకు కలెక్టర్ మరియు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో, ప్రశంస పత్రాలు బహూకరణ చేశారు.

## పద్మశాలి ఆత్మీయ సమ్మేళనం

**స్టేట్ పద్మశాలి కార్పోరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్, హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ.**

**బండారి సదానందం, కూరపాటి రామచంద్రం, పుల్లారాదా, నరేడ్ల వినోద్ రెడ్డి శుభాకాంక్షలు.**

**హుజురాబాద్ ప్రతినిధి, మే 17, ప్రజా ప్రతిభ:**

ఆదివారం రోజు పెద్దపల్లి జిల్లా పద్మశాలి ఆత్మీయ సమ్మేళనం లో స్టేట్ పద్మశాలి కార్పోరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్ ని, అలాగే స్టేట్ హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ వెంకట రమణని కలిసి శుభాకాంక్షలు తెలిపిన హుజురాబాద్ వాసులు, అలాగే వారు మాట్లాడుతూ, చేనేత స్థితిగతులపై విషయాలను చర్చించడం జరిగినది. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ నాయకులు బండారి సదానందం మార్కెట్ డైరెక్టర్, కూరపాటి రామచంద్రం రాష్ట్ర చేనేత సెల్ కార్యదర్శి, పుల్లారాదా మండల కాంగ్రెస్ మహిళ ప్రెసిడెంట్, నరేడ్ల వినోద్ రెడ్డి అసెంబ్లీ సేవాదళ్ అధ్యక్షులు శుభాకాంక్షలు తెలిపారు.



# స్వచ్ఛంద సేవతోనే పరమానందం

**మానవ సేవే మాధవ సేవ**

**శభరిమళ భక్తులకు అన్నదాన సేవలో 'జనగామ తిరుపతి**

**రామగుండం మే 17 (ప్రజా ప్రతిభ)**

శబరిమల యాత్రకు వచ్చే లక్షలాది మంది అయ్యప్ప స్వామి భక్తుల సౌకర్యార్థం అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఆధ్వర్యంలో శబరిమలలోని నారాయణ తోడు అన్నదాన మందిరంలో గత కొన్ని రోజులుగా నిరంతర అన్నదాన సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

ఈపవిత్రమైన సేవా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం, పెద్దపల్లి జిల్లా, గోదావరిఖని ప్రాంతానికి చెందిన జనగామ తిరుపతి పాల్గొని తన వంతు సేవలు అందిస్తున్నారు. శబరిమల పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, స్వామివారికే స్వయంగా అన్నదానం చేస్తున్నారనే భావనతో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ప్రతినిధులు రాచర్ల రమేష్ గురుస్వామి, రవిచంద్రన్ గురుస్వామితో కలిసి ఆయన ఈస్వచ్ఛంద సేవలో చురుగ్గా పాల్గొంటున్నారు. స్వచ్ఛంద సేవతో పరమానందం పొందుతు మానవసేవనె మాధవ సేవాగా భావిస్తున్నారు.

**ఈ సందర్భంగా జనగామ తిరుపతి మాట్లాడుతూ..**

కలియుగ ప్రత్యక్ష దైవం శబరిమల అయ్యప్ప స్వామిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు శభరిమల లోని నారాయణ తోడు ఏ బి ఏ పి అన్నదానం మందిరంలో ఉండి అన్నదాన సేవ చేసే భాగ్యం కలగడం నా పూర్వజన్మ సుకృతం అని అన్నారు. అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సేవలో భాగస్వామ్యం కావడం చాలా ఆనందంగా ఉంది అని సంతోషం వ్యక్తం చేసారు. ప్రతి ఒక్క భక్తుడినిలో 'అయ్యప్ప స్వామి' రూపంలో చూస్తూ ఇక్కడ అన్నప్రసాదం వడ్డించడం మానసిక తృప్తిని ఇస్తోంది అని అన్నారు సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఆకలి తీరుస్తూ, వారి యాత్రను సుఖమయం చేయడమే ధ్యేయంగా అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ అధ్యక్షులు శ్రీ అయ్యప్ప



దాస్ ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు అని ఈ సేవలు నిరంతరం శబరిమళ లో దేవాలయం తెరిచి ఉన్నన్ని రోజులు ఇక్కడ ఏ బి ఏ పి అన్నదానం మందిరంలో సేవలు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క అయ్యప్ప భక్తుడు సద్వినియోగం చేసుకోవాలిని కోరారు

# సర్కారు బడి ఫలితాలపై విస్తృత ప్రచారం చేయాలి

**: ప్రభుత్వ విప్ విజయ రమణారావు**

**మండలాల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు వారం రోజుల్లో సన్మానం**

**ప్రతి హైస్కూల్ పరిధిలో టాపర్ విద్యార్థుల ఫోటోలతో ఫ్లెక్సీల ఏర్పాటు**

**విద్యా వారోత్సవాల్లో ప్రతిభావంతులకు 10 వేల రూపాయల చెక్కుల పంపిణీ**

**మంథని ప్రతినిధి, మే 17 (ప్రజా ప్రతిభ):**

పెద్దపల్లి సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదివారం జరిగిన విద్యా వారోత్సవాల కార్యక్రమంలో ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చిన ఉత్తమ ఫలితాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అధికారులను ఆదేశించారు.వారం రోజుల్లో టాపర్లకు ఘన సన్మానంఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ.. ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాలలో పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుకున్న 98 మందికి పైగా విద్యార్థులు 550కు పైగా మార్కులు సాధించడం అద్భుతమని కొనియాడారు. పెద్దపల్లి టౌన్ పరిధిలోనే కాకుండా ఐదు గ్రామీణ మండలాల్లో 138 మందికి పైగా విద్యార్థులు మంచి మార్కులతో పాసయ్యారని, వీరందరికీ రాబోయే వారం రోజుల్లో సన్మాన కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. ప్రతి హైస్కూల్ పరిధిలో మెరుగైన మార్కులు సాధించిన పిల్లల ఫోటోలతో ఫ్లెక్సీలు పెట్టాలని సూచించారు.ప్రైవేటుకు దీటుగా సర్కారు బడులుగత రెండేండ్లుగా విద్యా రంగానికి ప్రత్యేక నిధులు మంజూరు చేసి బడులలో అదనపు తరగతి గదులు, టాయిలెట్లు, తాగునీటి సదుపాయాలు కల్పించామని విప్ తెలిపారు. నాడు శిథిలావస్థలో ఉన్న తెనుగువాడ పాఠశాలను నేడు అద్భుతంగా మార్చడంతో పిల్లల సంఖ్య బాగా పెరిగిందన్నారు. చదువుతో పాటు పిల్లలు చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా ఇంటర్ దశలో తల్లిదండ్రులు ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని కోరారు.విద్యార్థులకు నగదు పురస్కారాలుజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ.. గతేడాదితో పోలిస్తే ఈసారి టెన్త్, ఇంటర్ పరీక్షల్లో జిల్లా విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం టెన్త్, ఇంటర్‌లో టాప్ మార్కులు సాధించిన 11 మంది విద్యార్థులను శాలువాతో ఘనంగా సన్మానించి, ఒక్కొక్కరికి 10 వేల రూపాయల చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద, ఇంటర్మీడియట్ అధికారి కల్పన, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





# రాంపూర్ జీపీ కార్యదర్శిగా మహేందర్ రెడ్డి బాధ్యతలు

**మహేందర్ రెడ్డి ప్రభుత్వ ఆదేశాల ననుసరించిరాంపూర్ గ్రామ పంచాయతీకి బదిలీ.**


**నూతన కార్యదర్శి ఆధ్వర్యం లో రాంపూర్ గ్రామం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి.**

**కార్యాలయానికి చేరుకున్న ఆయనకు సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు స్వాగతం.**

**గ్రామ సర్పంచ్ ముషం సంగీత, ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు వన్నాల శివాజీ.**

**హుజురాబాద్ ప్రతినిధి, మే 17, ప్రజా ప్రతిభ:**





హుజురాబాద్ మండల పరిధిలోని రాంపూర్ గ్రామ పంచాయతీ నూతన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన మహేందర్ రెడ్డిని గ్రామ ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా మండలంలోని శాలపల్లి గ్రామ పంచాయతీ నుండి రాంపూర్ గ్రామానికి ఆయన బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన శనివారం రోజు అధికారికంగా పదవీ బాధ్యతలు చేపట్టారు. శాలపల్లి నుండి బదిలీపై రాక,గతంలో శాలపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విశేష సేవలందించిన మహేందర్ రెడ్డి. ప్రభుత్వ ఆదేశాల ననుసరించిరాంపూర్ గ్రామ పంచాయతీకి బదిలీ అయ్యారు. రాంపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయానికి చేరుకున్న ఆయనకు సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు గ్రామస్తులు సాదరంగా స్వాగతం పలికారు.అనంతరం ఆయన బాధ్యతలను స్వీకరించారు. పాలకమండలి ఆధ్వర్యంలో ఘన సన్మానం. నూతన కార్యదర్శిగా బాధ్య తలు చేపట్టిన మహేందర్ రెడ్డిని గ్రామ సర్పంచ్ ముషం సంగీత, ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు వన్నాల శివాజీలు శాలువాతోఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నూతన కార్యదర్శి ఆధ్వర్యంలో రాంపూర్ గ్రామం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలందరికీ సకాలంలో అందేలాచూడాలని కోరారు. గ్రామాభివృద్ధికి పాలకమండలి పూర్తిస్థాయిలో సహకరిస్తుందని వారు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధుల ఆకాంక్ష, ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు రమేష్, రాజ్ కుమార్, మంగ, పద్మ, జ్యోతి, బిక్షపతి, రాజు, శ్రీలత, శారద, శ్యామ్ తదితరులు పాల్గొని నూతన కార్యదర్శికి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలోని సమస్యల పరిష్కారానికి, పారిశుధ్య నిర్వహణకు పచ్చదనంపెంపొందించేందుకు నూతన కార్యదర్శి పాలక మండలితో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ సిబ్బంది, స్థానిక నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లా కలెక్టర్‌కు వినతి

**నియోజకవర్గంలో వడ్లు, మొక్కజొన్నలు రోడ్ల పైన ఆరబోయడం.**

**ఆరబోయడం వలన వాహనాలు నడిపే వారు ప్రమాదాల భారిన పడటం.. యాక్సిడెంట్స్.**

**ఇప్పటివరకు పది రోజుల అయినా స్పందించని అధికారుల? ఈ వ్యవధిలో నలుగురు మరణించడం.**

**కుటుంబాల పోషించేవారు చనిపోవడం వలన వాళ్ల పరిస్థితిలు చాలా ఇబ్బంది కరం.**

**హుజురాబాద్ ఏసిపి, రూలర్ సిఐ, జమ్మికుంట సిఐ లనుకు చేతులు జోడించి చెప్తున్నా.**

**బోళ్ళ స్వామి ప్రజా శివసేన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు.**







హుజురాబాద్ ప్రతినిధి, మే 17, ప్రజా ప్రతిభ:

హుజురాబాద్ నియోజకవర్గం లో జమ్మికుంట నుండి కరీంనగర్ కు వెళ్లే రోడ్డులో, హుజురాబాద్ నుండి పరకాలకు, అలాగే హుజురాబాద్ నుండి జమ్మికుంటకు వడ్లు, మొక్కజొన్నలు రోడ్ల పైన ఆరబోయడం వలన వాహనాలు నడిపే వారికి యాక్సిడెంట్స్ జరుగుతున్నవి. ఇప్పటివరకు పది రోజుల అయినా స్పందించని అధికారులు ఎందుకు ఈ నిర్లక్ష్యం?? అలాగే ఈ వ్యవధిలో నలుగురు మరణించడం జరిగింది. చాలామందికి గాయాలు కూడా కావడం జరిగినది. వారి కుటుంబాల పోషించేవారు చనిపోవడం వలన వాళ్ల పరిస్థితిలు చాలా ఇబ్బందిగా ఏర్పడుతున్నాయి. కాబట్టి ఇప్పటివరకు స్పందించని అధికారులు ఎందుకుఈ పది రోజుల వ్యవస్థలుచనిపోయిన వారికి ప్రభుత్వం తరపున ఎస్ గ్రేషియా ప్రభుత్వం తరపున సహాయం చేయాలని కోరుతున్నాము. ముఖ్యంగా రోడ్ల పైన వడ్లు, మొక్క జొన్నలు ఆరబో యకుండా చూడాల్సిన బాధ్యత అధికారులది. దయచేసి అధికారులు వెంట నేస్పందించి ఇకనై నా వేరే వాళ్ళ ప్రాణాలు పోకుండా కాపాడై బాధ్యత తీసు కోవాలని కోరుతున్నాను. హుజురాబాద్ ఏసిపి, రూలర్ సిఐ, జమ్మికుంట సిఐ లను మీకు చేతులు జోడించి చెప్తున్నాము. ప్రజల ప్రాణాలు కాపాడండి..ఆ బాధి జమ్మికుంట నుండి రంగమ్మ, బేతిగల్ పల్లె, జగ్గయ్య పల్లె, బౌలాపూర్, నరసింగాపూర్, వీణవంక, ఈ రోడ్డు వన్ వే చేయడం వలన చాలామంది ప్రమాదాలకుగురవుతున్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను. అధికారులు స్పందించకపోతే?కలెక్టరేట్ ముట్టడి చేయడం జరుగుతుంది. మీ బోళ్ళ స్వామి ప్రజా శివసేన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రజలు బాగుంటేనే మనం బాగుంటాం, ప్రజలను కాపాడాల్సిన బాధ్యత మనది అని అన్నారు.

# విద్యార్థులు చదువుల్లో రాణించాలి

## మేయర్ మూడు గణేష్ విద్యా వారోత్సవాలు విజయవంతం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,మే17(ప్రజా ప్రతిభ):

విద్యార్థులు చదువుల్లో రాణించాలని కొత్తగూడెం పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడు గణేష్ అన్నారు.

వారం రోజులపాటు కొనసాగిన విద్యా వారోత్సవాలు ఆదివారంతో విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా కొత్తగూడెంలోని జిల్లా విద్యాశిక్షణా కేంద్రంలో నిర్వహించిన విద్యా విజయోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మేయర్ మూడు గణేష్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న ప్రతిభాపాటవాలను వెలికితీస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంపే లక్ష్యంగా ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి బి.నాగలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో ఎన్నో వినూత్న కార్యక్రమాలను చేపట్టి జిల్లా విద్యాశాఖను ముందంజలో ఉంచడానికి నిరంతరం శ్రమ పడుతున్నామని దీనికి మండల విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులు తగు సహకారాన్ని అందిస్తున్నారని అభినందనలు తెలిపారు. దీనిలో భాగంగా తల్లిదండ్రులందరూ కూడా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలను నాణ్యమైన విద్యను గుర్తించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. ఈ సందర్భంగా పదవ తరగతిలో జిల్లా స్థాయిలో మొదటి మూడు స్థానాలు సాధించిన మద్దాల ప్రవీణ్, మేక మన్విత, సిహెచ్.రేణుక లక్ష్మీమణిలకు, అదేవిధంగా ఇంటర్మీడియట్లో జిల్లా స్థాయి మొదటి మూడు స్థానాలు సాధించిన సంజన, ఆర్.సంజన, బి.నీలిమలతో పాటు క్రీడలలో ప్రతిభ కనపరిచిన ఏ.యశ్వంత్, వంగూరి వినయ్ వర్మ, మహమ్మద్ ఆసిఫ్ లను ఒక్కొక్కరిని పదివేల రూపాయల నగదు బహుమతితో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.శంభు ప్రసాద్, జిల్లా ప్రభుత్వ పరీక్షల కార్యదర్శి ఎస్.మాధవరావు, జిల్లా సైన్స్ అధికారి బి.సంపత్ కుమార్, బాలిక విద్య కోఆర్డినేటర్ జే.అన్నామని, క్రీడల కార్యదర్శి వీ.నరేష్ కుమార్, జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# పొదుపు సూత్రాలు ప్రజలకేనా ప్రధాన మంత్రికి వర్తించవా..?

## పెట్రోల్ డీజిల్ ధరల పెంపుతో సామాన్యులపై ప్రభావం

## సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు

## ధరల పెంపును వ్యతిరేకిస్తూ సిపిఎం నిరసన

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మే17(ప్రజా ప్రతిభ):

ప్రధానమంత్రి మోడీది స్వదేశీ నినాదం విదేశీ వ్యామోహం అని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను నిరసిస్తూ ఆటో కి తాడు కట్టి లాగుతూ సిపిఎం ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మోడీ తాను వేసుకునే కోర్టు తాగే నీళ్లు చేతులు పెట్టుకునే వాచి విదేశీ వాడుతూ ప్రజలకు మాత్రం స్వదేశీ నినాదం ఇస్తున్నారని మోడీ స్వదేశీ నినాదం పొదుపు సూత్రాలు సామాన్య ప్రజలకేనా ఆయనకు వర్తించవా అని ప్రశ్నించారు. ప్రధానమంత్రి చెబుతున్న పొదుపుమంత్రంలో దేశాభివృద్ధి ఎలా సాధ్యమని ప్రశ్నించారు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపు ప్రభావం ప్రజలపై నేరుగా పడుతుందనీ గ్యాస్ ధరల పెంపుతో ఇప్పటికే అనేక పరిశ్రమలు మూతపడి కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో గ్యాస్ ధరలను రెండు దఫాలుగా పెంచిందని విమర్శించారు. ఈ ధరల పెంపు దేశ ఆర్థిక వ్యవస్థపైనా సామాన్య ప్రజానీకంపైనా తీవ్ర భారాన్ని మోపుతుందని తెలిపారు. ఇరాన్ అమెరికా ఇజ్రాయిల్ మధ్య యుద్ధం జరుగుతున్నది కాబట్టి పొదుపు చర్యలు చేపట్టాలని ప్రధాని మోడీ చూపడం విడ్డూరంగా ఉందన్నారు. తాము అప్పుడే చెప్పామనీ పొదుపుమంత్రం చెప్పి పొదుపు పాటించట్లేదు కాదు కాబట్టి ధరలు పెంచుతామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. నేరం చేసేవాడు ఒకడైతే ప్రజలకు శిక్ష? వేసే పరిస్థితి నేడు నెలకొందని తెలిపారు. అమెరికా ఇజ్రాయిల్ యుద్ధం ఆగితే ఈ ధరలు పెంచాల్సిన అవసరం ఉండదన్నారు. అయితే ప్రధాన మంత్రి మోడీ యుద్ధ నివారణ చర్యలు తీసుకోకుండా అమెరికాకు దాసోహం అయిపోయి ట్రంప్‌కు సాష్టాంగ నమస్కారం చేస్తూ ప్రజలు మాత్రం ధరల భారాలను భరించాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అంతకుముందు పొదుపు చర్యలు కనిపించలేదా? అని ప్రశ్నించారు. యూరియాను మానేయండి విదేశీ ప్రయాణాలు ఆపండి బంగారం కొనకండి ఆఫీసులకు వెళ్లకుండా వర్క్‌ఫ్రమ్ హోం చేయండి అనటం సరిగాదనీ అవన్నీ చేస్తే దేశ ఆర్థిక వ్యవస్థ ఏం కావాలని ప్రశ్నించారు. ఉత్పత్తి దెబ్బతిన్న తర్వాత దేశ అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. యుద్ధం చేస్తున్న వారికి మద్దతిచ్చేలా మోడీ విదేశీ పర్యటనలు ఉంటున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ లిక్కి బాలరాజు రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ నాయకులు నందిపాటి రమేష్ నాగకృష్ణ సతీష్ బాలకృష్ణ రాములు సలీం శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# ఎప్ సెట్ ఫలితాలలో బ్రిలియంట్ విద్యార్థుల విజయకేతనం




బూర్గంపహాడ్, మే 17, ప్రజా ప్రతిభ;

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలోని సారపాక బ్రిలియంట్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు నేడు ప్రకటించిన తెలంగాణ ఎప్ సెట్ ఫలితాలలో మరొకసారి విజయకేతనం ఎగర వేశారు. ఇంజనీరింగ్ విభాగంలో పి. జయంత్ రెడ్డి 1498 వ ర్యాంకు, పి.చంద్ర శేఖర్ 22110 వ ర్యాంకు, బి.ఏ.వీ.ఎస్.మణికంఠ 24278 వ ర్యాంకు, ఎన్.వీ.ఎస్ గణేష్ 27854 వ ర్యాంకులు సాధించగా అగ్రికల్చర్ విభాగంలో వై.వినీత 18534 వ ర్యాంకు , జి.తణ్మయి శ్రీ 25205 ర్యాంకు, పి.నాగజ్యోతి 26693 ర్యాంకులతో ముందంజలో నిలిచి బ్రిలియంట్ విద్యార్థులు మరొకసారి సారపాక కీర్తి కిరీటాన్ని రాష్ట్ర స్థాయిలో నిలిపారు. ఈ సందర్భంగా బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ డా॥ బి ఎన్ ఆర్ మాట్లాడుతూ గ్రామీణ ఏజెన్సీ ప్రాంత విద్యార్థులు బ్రిలియంట్ కాలేజ్ నందు ఎప్ సెట్ కోచింగ్ తీసుకుని 99% ఉత్తీర్ణత సాధించినందుకు మాకు ఎంతో ఆనందంగా ఉంది అన్నారు. ఈ ఎప్ సెట్ ఫలితాలలో మొదటి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు డా॥ బి ఎన్ ఆర్ మెమెంటో ఇచ్చి అభినందనలు తెలియజేశారు. మంచి ఫలితాలను సాధించేందుకు సహకరించిన తల్లిదండ్రులకు, అధ్యాపకులకు ఈ సందర్భంగా డా॥ బి యన్ ఆర్ ధన్యవాదములు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యా సంస్థల చైర్మన్ డా॥ బి ఎన్ ఆర్ అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖమ్మం-భద్రాచలం డీలక్స్ బస్సులకు పరిమిత స్టాపులు

## ప్రయాణికుల సౌకర్యార్థం వేగవంతమైన బస్సు సేవలు

## ప్రయాణికుల విజ్ఞప్తులకు ఆర్టీసీ స్పందన

భద్రాచలం,మే 17 (ప్రజా ప్రతిభ)

ఖమ్మం – భద్రాచలం మార్గంలో నడుపబడుతున్న 07 డీలక్స్ బస్సులను ప్రయాణీకుల వరుస విజ్ఞప్తుల మేరకు తేదీ.18.05.2026 నుండి కేవలం 04 స్టేజీలలో మాత్రమే బస్సులు ఆగేలాగా అనగా, వైరా, ఏన్కూరు, కొత్తగూడెం మరియు పాల్వంచ స్టేజ్ ల వద్ద మాత్రమే ఆగేలాగా సంబంధిత అధికారులకు అవసరమయిన ఆదేశాలను ఇచ్చినట్లుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా రీజనల్ మేనేజర్ ,ఎ . సరిరాం ఒక ప్రకటనలో తెలియజేశారు.తద్వారా, ప్రయాణీకులు తమ గమ్యస్థానాలకు మరింత వేగంగా చేరుకోవచ్చని తెలియజేస్తూ, ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.ఖమ్మం నుండి: 5:00, 6:00, 7:00, 8:00, 8:30, 9:30, 10:30, 12:30, 13:00, 14:00, 15:00, 15:30, 16:30, 17:30 మరియు భద్రాచలం నుండి: 5:00, 06:00, 7:00, 9:00, 9:30, 10:30, 11:30, 12:00, 13:00, 14:00, 15:30, 16:30, 17:30, 18:30.ం

# ఆర్‌జీపీఎస్‌పై ప్రత్యేక సమావేశం మధిరలో కాంగ్రెస్ భారీ ఏర్పాట్లు



మధిర, మే 17 (ప్రజా ప్రతిభ):

ఆర్‌జీపీఎస్ కార్యక్రమంపై ఈ నెల 19న దెందుకూరు గ్రామంలోని శ్రీరస్తు కళ్యాణ మండపంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ తెలిపారు. మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరవుతున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోనే తొలిసారిగా మధిరలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, కౌన్సిలర్లు తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడానికి ఈ సమావేశం కీలకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువాళ్ళ దుర్గాప్రసాద్, మున్సిపాలిటీ చైర్మన్ సామినేని సుజాత రామనాథం, ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెజెండ్ల సాయి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



టేకులపల్లి, మే 17( ప్రజా ప్రతిభ):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 2005-06 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన 100 మంది విద్యార్థులు 20 ఏండ్ల తరువాత అదే పాఠశాలలో ఒకరినొకరు కలుసుకుని ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆప్యాయంగా పలుకరించుకున్నారు. ఈ సందర్భంగా ,ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులను గుర్తించుకుని ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆహ్వానించడం సంతోషంగా ఉందన్నారు.ప్రతి విద్యార్థి ఉన్నతస్థాయికి ఎదిగినప్పుడే తల్లిదండ్రులతో పాటు విద్య నేర్పిన గురువులకు గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈఏపీ సెట్ ఫలితాలలో రావుస్ ప్రభంజనం



మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ మే 17 (ప్రజా ప్రతిభ)

ఈ సంవత్సరం 2026 లో నిర్వహించిన ఈఏపీ సెట్ తెలంగాణ ఫలితాలలో వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన రావు జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించినట్లు కళాశాల యాజమాన్యం ఒక ప్రకటన విడుదల చేసింది. సందర్భంగా 2026 ఈఏపిసెట్ ఫలితాలలో భద్ర శ్రీనివాస్, మాధవి, సుప్రజ, సంతోష్ నాయుడు, ఆఫ్నాను మన విద్యార్థులను కళాశాల యజమాన్యం రామ్ కుమార్, కొండ శ్రీనివాసులు, ఏ శ్రీనివాసులు జువాలజీ లెక్చరర్ అమరేందర్, రమేష్ రెడ్డి అభినందించారు. పరీక్ష ఏదైనా ఫలితంలో రావుస్ జూనియర్ కళాశాల కి చాటిలేదని చెప్పారు.

# చింతకుంటలో నాగుపాము హల్చల్

## కోడిని చంపి గుడ్లు మింగిన పాము

## పామును పట్టుకొని సురక్షితంగా అడవిలోకి

## స్నేక్ సొసైటీ అధ్యక్షుడు చీర్ల కృష్ణ సాగర్



మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ మే 17 (ప్రజా ప్రతిభ)

అతిపెద్ద పొడవాటి కోడె నాగుపాము ఆదివారం ఉదయం వనపర్తి జిల్లాలోని పానగల్ మండలం చింతకుంట గ్రామంలో హల్చల్ చేసింది. పూర్తి వివరాలు వనపర్తి జిల్లా స్నేక్ సొసైటీ వ్యవస్థాపకుడు చీర్ల కృష్ణ సాగర్ అందించిన సమాచారం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పానగల్ మండలం చింతకుంట గ్రామానికి చెందిన యాదగిరి స్వామి అనే వ్యక్తి ఇంట్లో ఒక కోళ్ల గూటిలో కోడిపెట్ట పొదగడానికి 9 గుడ్లతో కోడి పెట్టను కోళ్ల గూటిలో ఉంచాడు. ఆదివారం ఉదయం యాదగిరి స్వామి ఇంటిలో బాత్రూం దగ్గర ఒక పెద్ద కోడె నాగుపాము కోళ్ల గూటిలోకి ప్రవేశించి అలజడి చేస్తున్న శబ్దం పసిగట్టిన ఇంటి యజమాని గమనించి చూడడానికి వెళ్ళగా నాగుపాము కోడిని చంపి 9 కోడిగుడ్లను మింగిందని దీంతో ముందుకు కదలలేని పరిస్థితిలో ఉన్న నాగుపాము అపరిస్థితిలో అక్కడే కదలలేని పరిస్థితుల్లో ఉన్న విషయాన్ని స్నేక్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు చీర్ల కృష్ణసాగర్ కు సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న స్నేక్స్ సొసైటీ అధ్యక్షుడు కృష్ణసాగర్ హుటాహుటిన చింతకుంట గ్రామానికి చేరుకొని సురక్షితంగా పామును కాపాడి సమీప అడవుల్లో వదిలిపెట్టారు. ఇండ్ల మధ్య ప్రజలు సంచరిస్తున్న ప్రాంతంలో ఇంత పెద్ద నాగుపాము ఇంట్లోకి ప్రవేశించడం గ్రామ ప్రజలలో ఆందోళనకు గురిచేసింది ఈ విషయం తెలుసుకున్న గ్రామ ప్రజలు తండోపతండాలుగా నాగుపాము కోడిని చంపి కోడి గుడ్లను మింగిన దృశ్యాన్ని చూచి ఆశ్చర్యపోయారు. మొత్తం మీద ఎవరికి ఎలాంటి ప్రాణా నష్టం జరగకపోయినప్పటికీ నాగుపాము కాటుకు కోడి మరణించింది. ఈ సందర్భంగా స్నేక్ సొసైటీ అధ్యక్షుని గ్రామ ప్రజలు అభినందించారు.

# అకాల వర్షాలతో రైతులు

## నష్టపోతుంటే కాంగ్రెస్ నేతలు ప్రెస్‌మీట్లతో కాలక్షేపం



జడ్చర్ల ప్రతినిధి మే 17, ప్రజా ప్రతిభ

మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం అకాల వర్షాలతో రైతులు నష్టపోతుంటే కాంగ్రెస్ నేతలు ప్రెస్‌మీట్లతో కాలక్షేపం."సిగ్గులేని ప్రభుత్వానికి రైతులే బుద్ధి చెబుతారు"బీఆర్ఎస్ మండల నాయకుడు గంజి కృష్ణ ఫైర్.జడ్చర్ల నియోజకవర్గంలో అకాల వర్షాలతో మార్కెట్ యార్డుల్లో మొక్కజొన్న పంటలు తడిసి రైతులు కన్నీరు మున్నీరవుతుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రచార హంగామాలతో కాలక్షేపం చేస్తోందని మిడ్జిల్ మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు గంజి కృష్ణ మండిపడ్డారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట నీటిపాలై రైతులు నిస్సహాయ స్థితిలో రోదిస్తుంటే, "మాది రైతు ప్రభుత్వం" అంటూ ప్రెస్‌మీట్లు పెట్టుకోవడం తప్ప రైతులకు ఉపయోగపడే చర్యలు తీసుకోవడం లేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటూ రైతులను మోసం చేయడం కాంగ్రెస్ నాయకులకు అలవాటైందని, నిజంగా చిత్తశుద్ధి ఉంటే తడిసిపోయిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, ఎలాంటి షరతులు లేకుండా పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. లేదంటే జడ్చర్ల నియోజకవర్గంలో తమ ప్రియతమ నాయకుడు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో భారీ ఆందోళనలు చేపట్టి రైతుల తరఫున పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఇటీవల మార్కెట్ కమిటీ చైర్పర్సన్ భర్త అల్వాల్ రెడ్డి "లక్ష్మారెడ్డి నా టార్గెట్" అంటూ చేసిన వ్యాఖ్యలపై కూడా గంజి కృష్ణ ఘాటుగా స్పందించారు. "మా నాయకుడు లక్ష్మారెడ్డిని విమర్శించే స్థాయి కూడా లేని నాయకులు రాజకీయ ప్రగల్భాలు పలుకుతున్నారు. ముందుగా రైతుల సమస్యలు చూసుకోవాలి గానీ చౌకబారు విమర్శలతో ప్రజలను మభ్యపెట్టొద్దు" అని విమర్శించారు."లక్ష్మారెడ్డి అనుచరులు నా వెంట్రుకతో సమానం" అని వ్యాఖ్యానించిన కాంగ్రెస్ నాయకులకు కౌంటర్ ఇస్తూ, "ముందు వారికి వెంట్రుకలు ఉన్నాయో లేదో చూసుకోవాలి" అంటూ రాజకీయ పంచ్ విసిరారు.చివరగా రైతులను ఆదుకోవడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా మేల్కొని బాధిత రైతులకు న్యాయం చేయాలని గంజి కృష్ణ డిమాండ్ చేశారు.

# సింగరేణికి వచ్చిన వాస్తవ లాభాలను వెల్లడించాలి

## సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య




భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మే17(ప్రజా ప్రతిభ):

గడిచిన ఆర్థిక సంవత్సరంలో వచ్చిన వాస్తవ లాభాలను సింగరేణి యాజమాన్యం వెంటనే ప్రకటించాలని సింగరేణి సంస్థకు జెన్కో నుండి రావాల్సిన 53 వేల కోట్లు బకాయిలు వెంటనే వసూలు చేసి సంస్థకు నూతన ప్రాజెక్టులను తీసుకొచ్చి సంస్థ మనుగడను కాపాడాలని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య డిమాండ్ చేశారు. ఆదివారం కొత్తగూడెం శేషగిరిభవన్ లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని సింగరేణి కార్మికులు ఎదుర్కుంటున్న పలు సమస్యలపై ఇటీవల డైరెక్టర్(పా)తో జరిగిన చర్చల వివరాలను నాయకులకు వెల్లడించారు. సింగరేణి గనుల్లో ఉత్పత్తి టార్గెట్ కోసం కార్మికుల పై ఒత్తిడికి జీవోల జారీనీ మానుకోవాలని కనీస సౌకర్యాలు కొత్త యంత్రాలు లేకుండా ఉత్పత్తిపై ఒత్తిడికి మల్టీ డిసిప్లినరీ కమిటీలు సరైన పద్ధతి కాదన్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరం లాభాల వాటా ప్రకటించకుండా యాజమాన్యం మభ్య పెడుతుందని మండిపడ్డారు. అదేవిధంగా మెడికల్ బోర్డ్ పై చర్చల్లో యాజమాన్యం ఒప్పుకున్న విధంగా పాత పద్ధతిలో మెడికల్ బోర్డ్ ఏర్పాటు చెయ్యాలని కోరారు. పాత గనులు మూతబడుతున్నాయని ఓబీలను సింగరేణి టేక్ ఓవర్ చేసుకొని సంస్థ మనుగడను కాపాడాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇతర రాష్ట్రాల్లో సింగరేణి ప్రాజెక్ట్ లపై శ్వేత పత్రం విడుదల చెయ్యాలని యాజమాన్యాన్ని కోరారు. అధికార పార్టీ అనుబంధ ఐ ఎన్ టి యు సి తప్పుడు ప్రచారాలతో కార్మికులను మభ్యబెడుతున్నారని అదేవిధంగా కేంద్రం నూతన లేబర్ కోడ్ లను సింగరేణిలో వ్యతిరేకిస్తున్నామన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మల్టీ డిపార్ట్మెంట్ మీటింగ్ లో పనిగంటలు పెంపు చేసి కార్మికుల మీద పని భారం మోపడం కాదన్నారు. ముందు మ్యాన్ పవర్ పెంచి పాత యంత్రాల స్థానంలో కొత్త యంత్రాలను సమకూర్చాలని అన్నారు. ఐ ఎన్ టీ యు సి నాయకులు కాంగ్రెస్ మంత్రుల వద్ద ఫోటోలకు పోజులు ఇస్తూ ఉత్తిమాటలు చెప్తూ మభ్యపెట్టుడు సరైంది కాదన్నారు. అధికార పార్టీగా ఉన్న మీరు సింగరేణికి జెన్కోల నుండి రావాల్సిన 53 వేల కోట్లు బకాయిలు వసూలు చేయాలని సవాల్ విసిరారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎఐటియుసి నిరంతరం పోరాటం చేస్తుందని యాజమాన్యంపై ఒత్తిడి తీసుకొస్తూ సమస్యలు పరిష్కరించే దిశగా ముందుకు వెళుతుందని ఈ విషయాన్ని కార్మికులు గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, కేంద్ర ప్రచార కార్యదర్శి వీరస్వామి, బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, వైస్ ప్రెసిడెంట్ క్రిస్టోఫర్, పిట్ కార్యదర్శిలు మధు కృష్ణ, కమల్, సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నో ఏళ్ల కల నెరవేరిన వేళ

## -ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సహకారంతో సమస్యకు పరిష్కారం

## -సర్పంచ్ తాటి వాణి



బూర్గంపహాడ్, మే 17, ప్రజా ప్రతిభ;

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలోని కృష్ణ సాగర్ గ్రామంలో ఎన్నో ఏళ్ల కల నెరవేరిందని ఎస్సీ కాలనీలో సిసి రోడ్డు ప్రారంభించడం ఆనందంగా ఉందని కృష్ణ సాగర్ సర్పంచ్ తాటి వాణి అన్నారు. కృష్ణ సాగర్ గ్రామపంచాయతీ పరిధిలోని కృష్ణసాగర్ ఎస్సీ కాలనీలో ఆదివారం నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డును ఉప సర్పంచ్ బి. మోహన్ రావు తో కలిపి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, "ఎస్సీ కాలనీ వాసులు ఎన్నో ఏళ్లుగా రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో బురదమయమై రాకపోకలకు నానా అవస్థలు పడేవారు. వారి కష్టాలను చూసి చలించిపోయి, పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లాను. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఈ సీసీ రోడ్డును మంజూరు చేయించారు" అని తెలిపారు. రోడ్డు మంజూరు చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి ఈ సందర్భంగా కాలనీవాసుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు అంతోటి కృష్ణ లీల, ఉసిల్ల రాజేష్, పిఎసిఎస్ డైరెక్టర్ ఉండేటి గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా కార్యదర్శి బోడ దివ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం. నాగిరెడ్డి, గ్రామ పెద్దలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన రోడ్డు రావడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

# భద్రాచలం డిగ్రీ కళాశాలలో సి ఎస్ ఆర్ డోనర్స్‌కు ఘన సత్కారం

## విద్యా వారోత్సవాల ముగింపు వేడుకల్లో దాతల సన్మానం

## కళాశాల అభివృద్ధికి దాతల చేయూత అభినందనీయం




భద్రాచలం, మే 17( ప్రజా ప్రతిభ)

ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం అటానమస్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈనెల 11 నుంచి 17 వరకు జరిగిన విద్యా వారోత్సవాలలో భాగంగా చివరి రోజు సి ఎస్ ఆర్ డోనర్స్, ఇతర దాతల సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జాన్ మిల్టన్ అన్నారు.

ఆదివారం నాడు కళాశాలలో చివరి రోజు జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెంగల్ రావు డీజీఎం ఐటిసి , పాల్గొని కళాశాల అభివృద్ధి,వసతులు కల్పనలో ఐటిసి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ కూలర్లు అందించిన రోటరీ క్లబ్ తరఫున డి . వి . కె నాయుడు, కంప్యూటర్ ప్రింటర్ ను అందించిన సిపిడిసి మెంబర్ జి . శంకర్రావు, కళాశాలలో పూల కుండీలు,మొక్కలు అందించిన మాగంటి వెంకటేశ్వరరావు, బి . విశ్వనాథ్ అసిస్టెంట్ హెచ్ ఆర్ మేనేజర్ (ఐ టి సి) పాల్గొని విద్యార్థుల విద్యాభివృద్ధికి, సదుపాయాల కల్పనకు తమ సహకారం ఉంటుందని తెలియజేశారు. కళాశాలలో చదివి చదువుతున్న విద్యార్థులకు ఉద్యోగాలు సంపాదించిన వారిని ఈ కార్యక్రమంలో భాగంగా అభినందించి, సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేత్ర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మాదిగలు ఎస్సీ వర్గీకరణ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ పిలుపు



మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ మే 17 (ప్రజా ప్రతిభ)

వనపర్తి జిల్లా వ్యాప్తంగా మాదిగ సమాజం ఎన్నో ఏళ్ల పోరాటాలతో సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ ఫలాలను ప్రతి మాదిగ విద్యార్థి, యువత సద్వినియోగం చేసుకొని విద్య, ఉద్యోగ, నైపుణ్య అభివృద్ధి రంగాలలో ముందుకు రావాలని ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ పిలుపునిచ్చారు.ఆదివారం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మార్పీఎస్ ఢ అనుబంధ సంఘాల జిల్లా కమిటీ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్త గంధం గట్టయ్య మాదిగ, నాయకులు రాజానగరం రాజేష్ మాదిగ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి పిలుపు మేరకు గ్రామ స్థాయిలో ఎమ్మార్పీఎస్‌ను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా లభించే అవకాశాలను అందిపుచ్చుకునేందుకు మాదిగ సమాజంలో విద్య, ఉద్యోగాలపై విస్తృత అవగాహన కల్పించడం అత్యంత అవసరమన్నారు. ఈ దిశగా ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని సూచించారు.అలాగే, రాబోయే జూలై 7న జరిగే ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి మాదిగ పల్లెలో ఘనంగా నిర్వహించాలని, ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండాలు ఎగురవేయాలని నిర్ణయించారు. ఇంకా గ్రామ కమిటీలు, జెండా దిమ్మలు లేని ప్రాంతాల్లో ఈ నెల 25వ తేదీ నుండి 40 రోజులపాటు ప్రత్యేక కార్యక్రమంగా ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మల నిర్మాణం చేపట్టాలని తీర్మానించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు మాలపల్లి మన్యం మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు మాదిగ, ఎంఎస్ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు మొలకలపల్లి పరుషరాముడు మాదిగ, ఎమ్మార్పీఎస్ వనపర్తి మండల అధ్యక్షులు మచ్చ తిరుపతి మాదిగ, చిన్నంబావి మండల అధ్యక్షులు దేవని రమేష్ మాదిగ, పెద్దమందడి మండల కన్వీనర్ వెంకట్ రాములు మాదిగ, ఆత్మకూర్ మండల ఉపాధ్యక్షులు కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా నాయకులు వర్మ మాదిగతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధిక జేష్ఠ మాస ఆరంభంలో ఘనంగా గోదావరి నదీహారతి

**భక్తుల జై శ్రీరామ నామస్మరణతో మార్మోగిన భద్రాచలం**

**108 ప్రమిదలతో భక్తి వైభవంగా గోదావరి హారతి**

**లోకకళ్యాణార్థం గోదావరి మాతకు ప్రత్యేక హారతులు**

**సీతారాముల సన్నిధిలో ఆధ్యాత్మిక శోభతో నదీహారతి**

భద్రాచలం, మే 17 (ప్రజా ప్రతిభ )

అధిక జేష్ఠ మాసం శుక్లపక్షం పాడ్యమిని పురస్కరించుకొని భక్తుల కోలహాలం జై జై దానాలతో భద్రాచలం గోదావరి మాత నదిహారతి పురోహితుల మంత్రోచ్ఛారణలతో అంగరంగ వైభవంగా జరిగిందని పురోహితులు రామవజ్జల రవికుమార్ అన్నారు. ఆదివారం నాడు శ్రీ సీతారామచంద్రస్వామి దివ్య క్షేత్రం భద్రాచలంలో గోదావరి కరకట్ట ప్రదేశాలలో జరిగిన నదీహారతి కార్యక్రమములో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కొలువై ఉన్న ప్రదేశంలోని గోదావరి తీరంలో అధిక జేష్ఠ మాసం ఆదివారంతో ప్రారంభమైనందున లోకకళ్యాణ అర్థం అధిక మాసంలో చేసే సత్కార్యాల వల్ల గోదావరి మాత, శ్రీ సీతారామచంద్ర స్వామి వారి శుభాశీస్సులతో ప్రజలకు ఆయురారోగ్య ఐశ్వర్య అభివృద్ధి జరుగుతుందని, ఈ అధిక మాసంలో చేస్తున్న గోదావరి హారతి వల్ల ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన భక్తులకు తెలిపిన అనంతరం భక్తి గీతాలతో భక్తుల జై శ్రీరామాయ నమః అని శ్రీరామ స్మరణతో గోదావరి నదికి గోదావరి హారతి నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, దేశ విదేశాల నుండి వచ్చే భక్తులు నదిహారతి కార్యక్రమంలో పాల్గొని పునీతులు అవుతున్నారని అన్నారు. అనంతరం పురోహితులు గోదావరి హారతి విశేషాలను ముందుగా వినిపించి, గణపతి పూజ, జైశ్రీరామ్ అలంకారంలో 108 ప్రమిదలతో దీపోత్సవం భక్తులనే స్రుశింప చేసి పూజా ద్రవ్యాలతో గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన చేశారని, పురోహితులు శ్రీరామ అష్టోత్తరం పటిస్తుండగా ఓం శ్రీ రామాయ నమః అంటూ108 సార్లు భక్తులచే శ్రీరామ నామ భజన అనంతరం ముందుగా సీతారామచంద్రస్వామి వారికి12 సార్లు హారతి ఇచ్చిన ఆనంతరం గోదావరి నదికి 21 సార్లు హారతిఇవ్వడం జరిగిందని, లోక కళ్యాణార్థం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ మహాత్కార్యంలో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, రామానుగ్రహంతో గోదావరి మాత ఆశీస్సులు పొందాలని ఆయన అన్నారు. అనంతరం శాంతి మంత్ర పఠనం జరిపి, రవికుమార్ శర్మ, లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో పులిహోర ప్రసాదం, నైవేద్యం, శనగలు భక్తులకు పంపిణీ చేయడం జరిగిందని, నదిహారతి కార్యక్రమానికి పూజా సామాగ్రి శ్రీ రాఘవేంద్ర





బట్టల షాప్ భద్రాచలం వారు అందించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పురోహితులు సత్య ప్రసాద్ శర్మ, కృష్ణమాచార్య, కదంబరి కృష్ణ శర్మ, రామాచార్యులు, కంజర్ల సుబ్రహ్మణ్యం, తేజ శర్మ, వీరభద్ర శర్మ, స్వచ్ఛంద సంస్థలు, భద్రాద్రి కా మహారాజు ప్రతినిధులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రుపాలెం రైల్వే స్టేషన్లో ఇంటర్సిటీ శాతవాహన నిలుపుదల కల్పించాలి

**బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు కి వినతి పత్రం అందజేత**

ఎర్రుపాలెం, మే 17 (ప్రజా ప్రతిభ):

ఎర్రుపాలెం రైల్వే స్టేషన్‌లో ఇంటర్సిటీ, శాతవాహన సూపర్ ఫాస్ట్ రైళ్ల నిలుపుదల కల్పించాలని బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావుకు వినతి పత్రాన్ని మండల బిజెపి పార్టీ నాయకులు అందజేశారు. ఖమ్మం జిల్లా జమలాపురం గ్రామంలో ప్రసిద్ధి గాంచిన స్వయంబు శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవ రావు. అనంతరం ప్రాంత ప్రజలతో పాటు భక్తుల రాకపోకల సౌకర్యార్థం ఎర్రుపాలెం రైల్వే స్టేషన్‌లో ముఖ్యమైన ఎక్స్‌ప్రెస్ రైళ్లకు నిలుపుదల కల్పించాలని కోరుతూ స్థానిక నాయకులు, బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు గారికి వినతిపత్రం అందజేశారు. జమలాపురంలో తెలంగాణ రాష్ట్ర ప్రసిద్ధి చెందిన స్వయంబు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఉండటంతో ప్రతి రోజు భారీ సంఖ్యలో భక్తులు వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తుంటారు. ముఖ్యంగా పండుగలు, ప్రత్యేక ఉత్సవాల సమయంలో వేలాదిగా భక్తులు ఆలయాన్ని సందర్శిస్తుంటారు. అయితే ఎర్రుపాలెం రైల్వే స్టేషన్‌లో ప్రధాన ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలవకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. అలాగే స్థానిక ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు హైదరాబాద్, విజయవాడ, వరంగల్, తిరుపతి తదితర ప్రాంతాలకు ప్రయాణించేందుకు సరైన రైలు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమీప ప్రాంతాలకు మధిర లేదా విజయవాడ వెళ్లి రైళ్లు ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడటంతో సమయం, డబ్బు రెండూ వృథా అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలు, భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని జమలాపురం రైల్వే స్టేషన్‌లో ముఖ్యమైన ఎక్స్‌ప్రెస్ రైళ్లకు నిలుపుదల కల్పించేలా రైల్వే శాఖ అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. ఈ సందర్భంగా దేవకి వాసుదేవరావు మాట్లాడుతూ జమలాపురం వంటి ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన ప్రాంతానికి సరైన రవాణా సౌకర్యాలు ఉండటం అత్యంత అవసరమని అన్నారు. ప్రజలతో పాటు భక్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ఎర్రుపాలెం రైల్వే స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదల కోసం బీజేపీ తరఫున కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొమ్మినేని కృష్ణారావు పింగళి శ్రీనివాసరావు, దేవరకొండ కోటేశ్వరరావు, పుప్పాల చంద్రమౌళి, ధనంజయ శర్మ, మల్లికార్జునరావు, నేరెళ్ల ఈశ్వరయ్య, కన్నా రామకృష్ణ, కాలసాని రాంబాబు, బొక్క రమేష్, దారావతు ప్రేమ్ కుమార్, కందుకూరు కృష్ణయ్య, తంగిరాల మోహన్ రావు, పెద్ద స్వామి, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# నల్లమల్లలో వన్యప్రాణుల విలువిల

**అంతరిస్తున్న అడవి జంతువులు**

**గుక్కెడు నీటి కోసం ఆర్తనాదాలు**

**అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం కనిపించని నీటి తొట్ల జాడ!!**

**నిలువ నీడ లేక ఎండకు పోతున్న వన్యప్రాణుల ప్రాణాలు**

మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ మే 17 (ప్రజా ప్రతిభ)

దట్టమైన నల్లమల్ల అభయ అరణ్యంలో అడవి జంతువులు వన్యప్రాణులు రోజురోజుకు అంతరించిపోతున్నాయి. తీవ్రమైన ఎండలకు దాహం తీర్చుకోవడానికి చుక్కనీరు అడవిలో లభించక వన్యప్రాణులు ప్రాణాలు ప్రాణాలు కోల్పోతున్నాయి. అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల నల్లమల్ల అటవీ ప్రాంతంలో ప్రతి ఐదు కిలోమీటర్లకు ఒకచోట అడవి జంతువులకు దాహం తీర్చుకోవడానికి నీటి తొట్లను ఏర్పాటు చేసి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయవలసిన అటవీ శాఖ అధికారులు సంబంధిత బీట్ ఆఫీసర్లు అటవీ శాఖ వాచ్మెన్ నిర్లక్ష్యం వల్ల నల్లమల్లలో లెక్కలేని జంతువులు ప్రాణాలు కోల్పోతున్నట్లు సమాచారం. నల్లమల్ల అడవిని నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్న కొంతమంది గిరిజనులు చెంచులు అందించిన సమాచారం ప్రకారం కొల్లాపూర్ , అచ్చంపేట,అసెంబ్లీ నియోజకవర్గం లోని నల్లమల్ల దట్టమైన అడవులలో వన్నె ప్రాణులు చనిపోతున్నట్లు సమాచారం అందించారు. అరుదైన మూగ జీవాలు నల్లమలలో సయ్యాటలు ఆడవలసిన రంగురంగులతో కూడిన వన్యప్రాణుల జీవ వైవిధ్యానికి సంబంధించి పరిశోధనలు కేవలం ప్రకటనలకే పరిమితమైనట్లు విమర్శలు వస్తున్నాయి. దాదాపు 9,500 కిలోమీటర్ల విస్తీర్ణంలో విస్తరించిన నల్లమల్ల అడవులలో దాదాపు 436 జంతువులు ఉన్నట్లు అప్పట్లో అటవీశాఖ అధికారుల సర్వేలో తెలిసినప్పటికీ అందులో మరణించిన జంతువుల జాబితా వివరాలు సంబంధిత అటవీశాఖ అధికారులతో లభించకపోవడం బాధాకరం. నల్లమల అడవులలో చిరుత పులులు, ఎలుగుబంట్లు, దుప్పి, సాంబార్, తో పాటు జింకలు, నక్కలు, కృష్ణ జింకలు, నెమలి, అడవి కోళ్లు, అడవి పందులు, తదితర జంతువులతో పాటు శాకాహార జంతువులు కూడా నల్లమల అడవులలో ఉన్నట్లు గిరిజనుల ద్వారా తెలుస్తుంది. ఇప్పటివరకు అటవీ శాఖ అధికారులు నల్లమల్ల అడవులలో సంచరిస్తున్న జంతువుల సర్వే చేపట్టలేదు. వన్యప్రాణుల సంరక్షణ కోసం అటవీ శాఖ అధికారులు తీసుకోవలసిన చర్యలు నీటి బుడగలుగా మారిపోతున్నాయి. అంతేకాక నల్లమల్ల అడవులలో క్రూర మృగాలు, మరెన్నో జీవజాతులు, అరుదైన జంతురాశులు చుట్టూ ఎత్తైన చెట్లు కొండలు, లోయలు, ఆకర్షణీయమైన ప్రకృతి వాతావరణం పచ్చని చెట్లతో వివిధ రకాల ఆయుర్వేద మూలికలతో విస్తరించిన నల్లమల్ల అటవీ ప్రాంతం ఎడారిగా మారుతుందని చెప్పడంలో సందేశం లేదు. కొంతమంది నల్లమల అడవి లో చెట్లను నరికి అక్రమంగా కలపను తరలిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. అడవిని వేటాడుతున్న స్మగ్లర్లు పట్ల అటవీ శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని కలపను అక్రమంగా తరలిస్తున్న కూడా మామూళ్ల మత్తులో అటవీశాఖ అధికారులు నిద్రపోతున్నారని విమర్శలు వస్తున్నాయి. నల్లమల అడవుల్లో జంతువులతో పాటు గిరిజనులకు ఆవాస ప్రాంతంగా అడవి ప్రాంతం ఉంది. ఎన్నో సంవత్సరాల నుంచి నల్లమల్ల అడవులను నమ్ముకొని అడవులలో లభించే మూలికలు ఆయుర్వేద చెట్లు, ఇతర అటవీ ఉత్పత్తులను విక్రయించుకొని జీవిస్తున్నారు. అడవులలో జీవిస్తున్న చెంచుల ఆరోగ్యం పట్ల తాగునీరు విద్యుత్తు వైద్యం తదితర సమస్యలపై సతమతమవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నల్లమల అడవి లో వన్యప్రాణుల సంరక్షణ కోసం చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా గిరిజనులను అన్ని విధాల ఆదుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. నల్లమల అడవులలో త్రాగునీటి వసతి కల్పించాలని జంతువులతో పాటు మానవులు గుక్కడు నీటి కోసం అలమటిస్తున్నారు.



## బిజెపి నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు

**బీఆర్ఎస్ పార్టీలో చేరిన బిజెపి సీనియర్ నేత గూడెపు రాజేందర్(న్యాయవాది)**



రాజేంద్రనగర్ ప్రతినిధి: మే 17,(ప్రజా ప్రతిభ)

రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ లో బిజెపికి షాక్ ఇచ్చి ప్రముఖ న్యాయవాది, బిజెపి సీనియర్ నాయకులు తన అనుచరులతో కలిసి ఆదివారం బీఆర్ఎస్ పార్టీ చేరారు. నర్కుడ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ క్రీ. శే. గూడెపు వీరయ్య కుమారుడు గూడెపు రాజేందర్ (అడ్వకేట్ )తో పాటు సీనియర్ నాయకులు గూడెపు బలవంత్ రావు, గూడెపు గోపాల్, గూడెపు రవి కిరణ్, గూడెపు కళ్యాణ్, సంపత్ తదితరులు బిఆర్ఎస్ పార్టీలో ఘనంగా చేరారు. వారంతా మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పారట్టె ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డిసమక్షంలో, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ మరియు శంషాబాద్ మండల్ మాజీ జడ్పిటిసి బుర్కుంట సతీష్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో కార్యకర్తల మధ్య బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

## హిమగిరినగర్‌లో ఘనంగా ఉచిత వైద్య శిబిరం

**భారీగా తరలివచ్చిన కాలనీవాసులు**



రాజేంద్రనగర్ ప్రతినిధి: మే 17,(ప్రజా ప్రతిభ)

హిమగిరినగర్ / కేకే నగర్ 1 లోని సాయి బాబా ఆలయం ఎదురుగా ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరం అత్యంత విజయవంతమైంది. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది" అనే నినాదంతో, కాలనీ ప్రజల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రముఖ వైద్యశాలల సహకారంతో ప్రజలకు ఉచితంగా నాణ్యమైన వైద్య పరీక్షలు అందించారు. శాలిని కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి తగిన సూచనలు చేశారు.?ఒమిక్రాన్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో షుగర్ , బీపీ మరియు ఇతర జనరల్ వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా డాక్టర్ కన్సల్టేషన్ కల్పించారు. ఈ కార్యక్రమానికి ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ప్రతినిధులు వినయ్ రెడ్డి (అధ్యక్షులు, ఆల్ కాలనీస్ ఫెడరేషన్),నరేంద్రబాబు (ప్రధాన కార్యదర్శి, ఆల్ కాలనీస్ ఫెడరేషన్),వంశీ (కోశాధికారి, ఆల్ కాలనీస్ ఫెడరేషన్), మరియు వివిధ కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు ముఖ్య అతిథులుగా హాజరై శిబిరాన్ని పర్యవేక్షించారు. ఈ శిబిరానికి హిమగిరినగర్, సాయి బాలాజీ నగర్, కేకే నగర్ 1, శాంతి ఎస్టేట్స్ తదితర పరిసర కాలనీల నివాసితులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ఇలాంటి శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని, ప్రజలందరూ వైద్యుల నివేదికల ప్రకారం తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని నిర్వాహకులు ఈ సందర్భంగా కోరారు. శిబిరాన్ని విజయవంతం చేసిన వైద్యులకు, సిబ్బందికి మరియు కాలనీవాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామన్న (అధ్యక్షులు, శాంతి ఎస్టేట్స్) మహేందర్ రెడ్డి, అధ్యక్షులు, ఇండస్ వ్యాలీ,రాధాకృష్ణ (అధ్యక్షులు, కేకే నగర్ 1) కిషోర్ (ఉపాధ్యక్షులు, కేకే నగర్ 1) పాల్గొన్నారు.

## మల్కాపూర్ లో వేదాస్ సహస్ర ఎన్ క్లేవ్ నూతన వెంచర్ ఘనంగా లాంచింగ్



మల్కాపూర్, మే 17(ప్రజా ప్రతిభ )



మల్కాపూర్ విజయవాడ హైవే కి దగ్గర లో వేదా ఇన్ఫ్రా గ్రూప్ వారి వేదాస్ సహస్ర ఎంక్లేవ్ ప్రాజెక్టును ఎన్ కె వై డెవలపర్స్ కృష్ణ యాదవ్, ఎండి తిరుపతి లు కలిసి ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేదాస్ ఎన్క్లేవ్ ప్రీమియం ఓపెన్ విల్లా ఫ్లాట్స్ నూతన ప్రాజెక్టును మల్కాపూర్ విజయవాడ హైవే చౌటుప్పల్ కి దగ్గర లో విజయవాడ హైవేకి 300 మీటర్స్ లో 12 ఎకరాలలో అన్ని అనుమతులతో ప్రాజెక్టుని ప్రారంభించడం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. సహస్ర ఎన్ క్లేవ్ లో ప్లాట్ కొన్న వారికి స్పెషల్ ప్రివిలేజ్ కల్పిస్తున్నామని, అంతేకాకుండా రిసార్ట్స్ లో జరుపుకునే ఈవెంట్స్, ఫంక్షన్స్ కి 50 శాతం డిస్కౌంట్ కూడా అందిస్తున్నామని తెలిపారు. లాంచింగ్ ఆఫర్ గా గజం కేవలం 19999/-కే అందిస్తున్నామని స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంక్ లోన్ సౌకర్యం అందుబాటులో ఉందని తెలిపారు. కస్టమర్స్ కుటుంబం తో కలిసి తమ సైట్ ని విజిట్ చేసి వేదాస్ సహస్ర ఎంక్లేవ్ లో ప్లాట్ కొని మీ బంగారు భవిష్యత్తు కి బాటలు వేసుకోగలరని కోరారు. ఈ కార్యక్రమంలో శివ, రవి, వెంకట్ రెడ్డి, రఘురామ్ రెడ్డి, ఉపేందర్, విలాస్, మార్కెటింగ్ సిబ్బంది పలువురు కస్టమర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎండలకు ఎఫెక్టివ్ మందు.. తాటి ముంజలే..!

## - వేసవి తాపాన్ని తీర్చే ప్రకృతి వరం
## - గ్రామాల నుంచి పట్టణాల వరకూ పెరిగిన డిమాండ్

పెన్ పహాడ్, మే 17 (ప్రజా ప్రతిభ):

మండుతున్న ఎండలు, ఉక్కపోతతో ప్రజలు అల్లాడుతున్న వేళ.. వేసవి తాపాన్ని చల్లబరుస్తూ తాటి ముంజలు ప్రజలకు ఉపశమనం కలిగిస్తున్నాయి. కొబ్బరి బోండాలు, శీతల పానీయాలతో పాటు ప్రస్తుతం తాటి ముంజలకు కూడా భారీ డిమాండ్ నెలకొంది. వేసవికాలంలో మాత్రమే లభించే ఈ ప్రత్యేక ఫలం తక్కువ ధరకే దొరకడంతో పాటు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుండటంతో ప్రజలు ఆసక్తిగా కొనుగోలు చేస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో తాటి చెట్లు అధికంగా ఉండటంతో గౌడన్నలు తాటి గెలలను తెంపి ముంజలు సేకరించి గ్రామాల్లోని మండువాల వద్ద, ప్రధాన రహదారుల వెంట విక్రయిస్తున్నారు. మరికొందరు మిర్యాలగూడ, సూర్యాపేట వంటి పట్టణాలకు తీసుకెళ్లి అమ్మకాలు సాగిస్తున్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాల నుంచీ పట్టణాల వరకూ తాటి ముంజల వ్యాపారం జోరుగా కొనసాగుతోంది.గ్రామీణ ప్రాంతాల్లో 12 ముంజలు రూ.50 నుంచి రూ.60 వరకు విక్రయిస్తుండగా.. పట్టణాల్లో అదే పరిమాణం రూ.100 వరకు పలుకుతోందని మండల కేంద్రానికి చెందిన సురుగు నాగశంకర్ గౌడ్ తెలిపారు.



### అలసటకు చల్లటి ఉపశమనం

వేసవిలో కొద్దిసేపు బయట తిరిగినా శరీరం అలసటకు గురవుతుంది. అధిక చెమట వల్ల శరీరం నీటిని కోల్పోతుంది. ఈ పరిస్థితిలో తాటి ముంజలు శరీరానికి చలువనిచ్చి కోల్పోయిన నీటిని తిరిగి అందిస్తాయని వైద్యులు సూచిస్తున్నారు. ఇవి శరీరాన్ని చల్లబరచడమే కాకుండా అలసటను కూడా తగ్గిస్తాయని చెబుతున్నారు.

### పొట్టు తీయకుండా తింటేనే మేలు

చాలామంది తాటి ముంజలపై ఉండే పలుచని పొరను తొలగించి తింటారు. అయితే ఆ పొరలోనే ఎన్నో పోషకాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అవి ఎంతో ఉపయోగకరమని పేర్కొంటున్నారు. పై పొర శరీరానికి ఎక్కువ చలువనిచ్చే గుణం కలిగి








ఉండటంతో పొట్టు తీయకుండా తినడం ఆరోగ్యానికి మంచిదని సూచిస్తున్నారు.

**మరి ఎందుకు ఆలస్యం...**
**చల్లటి తాటి ముంజలతో వేసవి వేడిని దూరం చేసుకుని ఆరోగ్యాన్ని సొంతం చేసుకోండి**

- నీలకంఠం జయ రామకృష్ణ
(ప్రజా ప్రతిభ - సూర్యాపేట జిల్లా ఇంచార్జ్)

# అసమర్థ ప్రజా ప్రతినిధులు, అధికారులతో ప్రజలకు ఇక్కట్లు

## బి.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి







రాజేంద్రనగర్ ప్రతినిధి: మే 17,(ప్రజా ప్రతిభ)


అసమర్థ ప్రజా ప్రతినిధులు, అధికారులతో ప్రజలకు ఇక్కట్లు పడుతున్నరని బి.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి విమర్శించారు.అధికారుల ప్రజా ప్రతినిధుల అసమర్థకు పరాకాస్టగా నీరె జీవం, లేనిచొ జీవితమే దుర్లభం అనే నగ్న సత్యాన్ని గ్రహించి రేపటి తరాలను దృష్టిలో పెట్టుకుని పిల్లల భవిష్యత్తు దృష్ట్యా ఆదివారం మణికొండ ప్రాంతంలో వాక్ ఫర్ వాటర్ నినాదంతో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బి.ఆర్.ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి ఆ పార్టీ నేతలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రజా ధనంతో నిర్మించిన రిజర్వాయర్లను అశ్రద్ధతో వాడుక లోకి తీసుకురాక, భూగర్భ జలాల కొరత, నీటి సరఫరా లేకపోవడం, ప్రైవేట్ ట్యాంకర్ల దోపిడీతో విసిగి వేసారి, ప్రస్తుత తరుణంలో సరిపడా నీరు సరఫరా చేయకపోవటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు.పార దర్శకత లేని 5 సంవత్సరముల క్రితం నీటి బాకి బిల్లులు, పెనాల్టీలతో జల మండలి అధికారులు జలగలుగా పట్టి ఫీడిస్తున్నని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజల సమస్యలను పరిష్కరించాలని సదుద్దేశంతో బి ఆర్ ఎస్ పార్టీ వాక్ ఫర్ వాటర్ కార్యక్రమం తలబేడితె, ప్రజలకు మేలు చేసే స్థాయి, అవకాశం కలిగి ఉండి కూడా ప్రక్కనే జంట జలాశయాలు ఉన్నను స్థానికుల దప్పిక తీర్చలేని ప్రజా ప్రతినిధులు, వారి భజన బృందం ఆడ రాక మద్దెల దరువు అన్నట్లు కాకమ్మ కథలు చెబుతూ, పరులపై అపనిందలు వేస్తూ తన నలుపు తెలియని గురిగింజ పాత్ర పోషిస్తు ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన విమర్శించారు.అట్టి వారి రాజకీయ అంతిమ సమయం ఆసన్నమైందని, సమయం వచ్చినప్పుడు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అందుకు సిద్దంగా ఉండాలని భజన బృందం నాయకులకు స్థానిక ప్రజలు హితవు పలుకుతరన్నారు. కని విని ఎరుగని రీతిలో స్థానిక ప్రజలు, మహిళలు, యువత, ముసలి ముతకా అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం గావించినారు, అందుకుగాను చింత చెట్టు నుండి మర్రి చెట్టు వరకు జరిగిన నీటి కొరకు పాదయాత్రలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరు పేరున బీ ఆర్ఎస్ నేతలుకృతజ్ఞతలు, ధాన్యవాధములు తెలియ జేశారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు, భజన బృందం నాయకులు కుంభకర్ణ నిద్రావస్థ నుండి మేలుకొని ప్రజల బాగోగులను పరిగణనలోకి తీసుకుని ముందుకు సాగాలని బి.ఆర్.ఎస్ పార్టీ మణికొండ, నెక్నంపూర్ నాయకులు హెచ్చరిస్తున్నారు.

# కృష్ణాపురంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ నాయకులు

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝూన్సీ రెడ్డి ఆదేశాలతో రంగంలోకి మండల కాంగ్రెస్ నేతలు బాధిత కుటుంబానికి భరోసా

తొర్రూర్, రూరల్, మే17, (ప్రజా ప్రతిభ):

పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి మరియు టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశానుసారం.. తొర్రూరు మండలం కృష్ణాపురం గ్రామంలో ఇటీవల మృతి చెందిన నకిరేకంటి ముత్తయ్య కుటుంబాన్ని ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు.?మడిపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ జక్కా మహబూబ్ రెడ్డి మరియు జక్కా ఇంద్రసేన రెడ్డి ముత్తయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి, వారిలో ధైర్యం నింపారు. అనంతరం బాధిత కుటుంబానికి తక్షణ సహాయం క్రింద రూ. 3,000/- నగదును మరియు 25 కేజీల బియ్యాన్ని అందజేశారు.?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సహకారంతో బాధిత కుటుంబానికి భవిష్యత్తులో అన్ని విధాలుగా అండగా ఉంటామని, ఏ కష్టం వచ్చినా ఆదుకుంటామని భరోసా కల్పించారు.?కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యులు ఈ పరామర్శ కార్యక్రమంలో కిష్టాపురం గ్రామ సర్పంచ్ నకిరేకంటి మాధవి సంపత్, ఫతేపురం గ్రామ సర్పంచ్ ఇట్టే మాధవరెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ నకిరేకంటి కొమురయ్య, కిష్టాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు గూడెల్లి రామచంద్రయ్య, మాజీ సర్పంచ్ రావుల వెంకటరెడ్డి, కృష్ణాపురం ఉపసర్పంచ్ నకిరేకంటి సుజాత సుధాకర్ పాల్గొన్నారు.?అలాగే ఎమ్మార్పీఎస్ నాయకులు నకిరేకంటి వెంకన్న, మడిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెన్నం సోమిరెడ్డి, ప్రధాన కార్యదర్శి వల్లముల వెంకటేశ్వర్లు, విస్సంపల్లి రమేష్, వార్డు సభ్యులు మహంకాళి సంపత్, నకిరేకంటి శ్రీను, నకిరేకంటి ఎల్లమ్మ, నకిరేకంటి సంపత్, యర్రం రాజు, మహిళా అధ్యక్షురాలు నకిరేకంటి శిరీష, కృష్ణాపురం సోషల్ మీడియా ఇన్ఛార్జ్ నకిరేకంటి సుధాకర్, వెంకటేష్, నకిరేకంటి వెంకన్న, నకిరేకంటి యాకయ్య, మహంకాళి రేణుక సౌజన్య, కవిత, సునీత తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి సర్పంచ్ పది వేల ఆర్థిక సహాయం.... పరామర్శ



మద్దూరు మే17, ప్రజా ప్రతిభ/జాకబ్,

మండలంలోని నర్సాయపల్లి గ్రామానికి చెందిన ముస్త్యాల బుచ్చిమల్లయ్య కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా గ్రామ సర్పంచ్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు శనిగరం సత్యనారాయణ విషయం తెలుసుకొని కుటుంబాన్ని పరామర్శించి పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. మృతునికి ముగ్గురు కూతుర్లు ఉన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంతెన భరత్ రెడ్డి, వార్డు సభ్యులు చల్ల సంతోష్ రెడ్డి, రాగుల బాల్ నర్సయ్య, ముస్త్యాల గీత మహేందర్, పెద్దలు ముస్త్యాల ఎల్లయ్య, పరశురాములు, శనిగరం కనకయ్య, బాల్ రాజ్, రాగుల కుమార్,కనకయ్య, ముస్త్యాల రవి, బస్వరాజ్ రామకృష్ణ, సింగరమైన నర్సయ్య, పాస్టర్ ముస్త్యాల ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడిన బాలుడిని పరామర్శించిన ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి

## గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాహుల్
## కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే పల్లా
## మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించిన ఎమ్మెల్యే



మద్దూరు మే17, ప్రజా ప్రతిభ/జాకబ్,

జనగామ నియోజకవర్గం ధూల్మిట్ట మండలంలోని కూటిగల్ గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు సిరిగిరి కనకయ్య కుమారుడు సిరిగిరి రాహుల్ (16) రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయపడగా సికింద్రాబాద్ లోని గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు.విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదివారం ఆసుపత్రికి వెళ్లి రాహుల్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం బాలుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.అదే సమయంలో జనగామ పట్టణం 5వ వార్డు కు చెందిన జహంగీర్ చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆయనను పరామర్శించారు. జహంగీర్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.అనంతరం కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పారు.అవసరమైన మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.

# లింగాపూర్ ఐ కె పి కేంద్రాన్ని సందర్శించిన చేర్యాల సి ఐ రమేష్



మద్దూరు మే17, ప్రజా ప్రతిభ/జాకబ్,

మండలంలోని లింగాపూర్ గ్రామ ఐ కె పి అద్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చేర్యాల సి ఐ రమేష్ ఆదివారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే పై అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో రైతులు ఆందోళన చెందవద్దు అన్నారు.ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మద్దూరు ఎస్సై మహమ్మద్ ఆసీఫ్, గ్రామ మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో అంగన్వాడీ టీచర్ లత మృతి

జయశంకర్ జిల్లా బ్యూరో మే 17 (ప్రజా ప్రతిభ న్యూస్):

గణపురం మండలం బుద్ధారం బీసీ కాలనీ అంగన్వాడీ కేంద్రం టీచర్ చాగర్తి లత(35) వడదెబ్బతో ఆదివారం ఉదయం కన్నుమూశారు. శనివారం కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ చేసి ఇంటికి తిరిగి వస్తుండగా ఆమె తీవ్ర అస్వస్థతకు గురయ్యా రు. కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ లత మృతి చెందారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు



# డీజే ఎలక్ట్రానిక్స్ షాప్ ప్రారంభించిన మున్సిపల్ కో ఆప్షన్ పాషా





జయశంకర్ జిల్లా బ్యూరో మే 17 (ప్రజా ప్రతిభ న్యూస్):

భూపాల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో ని సుభాష్ కాలనీ అంగడికి దగ్గర సలీం కు చెందిన నవాబ్ డీజే ఎలక్ట్రానిక్స్ షాప్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన భూపాల్ పల్లి మున్సిపల్ కో-ఆప్షన్ నెంబర్ మిన్హాజ్ అహ్మద్ పాషా చేతుల మీదుగా ప్రారంభించడం చేయడం జరిగింది. అనంతరం షాప్ యాజమాని సలీం కి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మసీద్ అధ్యక్షులు హబీబ్ , కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు రఫీ, డీజే యూనియన్ అధ్యక్షులు అష్రాఫ్ పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా యూత్ వీక్ సెలబ్రేషన్స్




మహబూబాబాద్ మే 17 (ప్రజా ప్రతిభ).

తెలంగాణ ప్రభుత్వం జిల్లా కలెక్టర్ స్నేహా శబరిష్ ఆదేశాల మేరకు తెలియజేయునది ఏమనగా 99 రోజులు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా యూత్ వీక్ సెలబ్రేషన్స్ వివిధ కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా 18/5/2026 నుండి 23/5/2026 ఈ విధంగా చేయటం జరుగుతుంది .కార్యక్రమాలు వివరాలు 18-5-2026 . ఫిట్ అం ఖవ్ఆజవ తెలంగాణ మారథాన్ అండ్ ఫిజికల్ లిటరసీ టు కె రన్ ఉదయం 7 గంటలకు జూనియర్ బాయ్స్ కాలేజ్ బాస్కెట్బాల్ కోర్టు నుండి బస్టాండ్ మహబూబాబాద్ .. అన్ని మండలాల్లో మున్సిపాలిటీ హెడ్ క్వార్టర్స్ లో జరుగుతుంది . 19-5-2026 కెరియర్ అండ్ స్కిల్ డెవలప్మెంట్ కౌన్సిలింగ్ ఐటిఐ కాలేజ్ మహబూబాబాద్ నందు 11 గంటల నుండి 12:30 వరకు వివిధ రకాల స్కిల్స్ పై కౌన్సిలింగ్ స్పోర్ట్స్ అథారిటీ వారి ద్వారా టెలికాస్ట్ ఇవ్వబడుతుంది. 20-5-2026 యూత్ లీడర్ షిప్ యూత్ పార్లమెంట్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ మహబూబాబాద్ నందు ఉదయం 11గంటల నుండి ఒకటిన్నర వరకు యూత్ పార్లమెంట్ పెయింటింగ్ ఉమెన్ ఎంప్రోమెంట్ క్లీన్ అండ్ కల్చరల్ ఆఫ్ తెలంగాణ ఎం ఫాక్ట్ ఆఫ్ సోషల్ మీడియా మరియు కల్చరల్ ప్రోగ్రామ్స్ డి వై ఎస్ ఓ ఆధ్వర్యంలో జరుగుతుంది. 21-5-2026 స్పోర్ట్స్ డే అన్ని సమ్మర్ క్యాంప్ లలో ఉదయం ఆరు గంటల నుండి గేమ్స్ డివైఎస్ఓఆధ్వర్యంలో కండక్ట్ చేయడం జరుగుతుంది22-5-2026. సర్వ్ అండ్ సపోర్ట్ యూత్ ఫర్ క్లీన్ తెలంగాణ ఎన్టీఆర్ స్టేడియంలో మహబూబాబాద్ నందు అన్ని మండల కేంద్రాలలో ఉదయం 6 గంటల నుండి జరుగుతుంది. 23-5-2026. ఉద్యోగ సాధన ఐ డి ఓ సి మహబూబాబాద్ నందు జాబ్ మేలలో ఉద్యోగం వచ్చిన వారికి ఆర్డర్స్ ఇవ్వడం స్టేట్ లెవెల్ లో సీఎం కప్పులో మెడల్స్ వచ్చిన క్రీడాకారులకు కోచులకు స్పోర్ట్స్ డే లో గెలిచిన వారిని సత్కరించడం, డా. ఓలేటి జ్యోతి డివైఎస్ఓమహబూబాబాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

**సత్ప్రవర్తనతో జీవించాలని, సీఐ రఘుపతి రెడ్డి.**

మహబూబాబాద్ మే 17 (ప్రజా ప్రతిభ ).



మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు నూతనంగా బాధ్యతలు చేపట్టిన టౌన్ సీఐ ఎల్. రఘుపతి రెడ్డి ఆదివారం స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సమాజంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా సీఐ రఘుపతి రెడ్డి మాట్లాడుతూ, రౌడీ షీటర్లు గత నేరప్రవర్తనలను పూర్తిగా విడనాడి సత్ప్రవర్తనతో మంచి పౌరులుగా మారాలని సూచించారు. నేర కార్యకలాపాలకు దూరంగా ఉండి కుటుంబ సభ్యులతో కలిసి సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడపాలని తెలిపారు. ఎవరైనా తిరిగి నేరాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు భయాందోళనలు కలిగించే చర్యలు గొడవలు బెదిరింపులు అక్రమకార్యకలాపాలు గంజాయి ఇతర మత్తు పదార్థాల వ్యవహారాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ పాల్గొనరాదని స్పష్టం చేశారు. యువత చెడు మార్గాల్లోకి వెళ్లకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులు బాధ్యతగా వ్యవహరించి సరైన దారిలో నడిపించాలని సూచించారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖకు ప్రజలు సహకరించాలని సీఐ కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ఐ రాంచరణ్‌తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# నకిలీ పత్తి విత్తనాలు నకిలీ ఎరువుల విక్రయాలపై కఠిన చర్యలు

## జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్




జయశంకర్ జిల్లా బ్యూరో మే 17 (ప్రజా ప్రతిభ న్యూస్):

భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ మాట్లాడుతూ జిల్లాలో నకిలీ పత్తి విత్తనాలు, ముఖ్యంగా బిజీ-3 వంటి నిషేధిత విత్తనాల విక్రయం పూర్తిగా చట్టవిరుద్ధమని తెలిపారు. రైతులను మోసం చేస్తూ నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భూపాలపల్లి జిల్లాలో ఎవరైనా నిషేధిత విత్తనాలు లేదా నకిలీ ఎరువులు విక్రయిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు అవసరమైతే పీడీ యాక్ట్ కింద కూడా చర్యలు తీసుకుని రెండేళ్ల వరకు జైలుకు పంపిస్తామని స్పష్టం చేశారు. జిల్లాలో నకిలీ విత్తనాల అరికట్టటానికి ప్రతి మండలములో రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖల సమన్వయంతో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువుల విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచనున్నట్లు పేర్కొన్నారు. రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నకిలీ విత్తనాలు లేదా నకిలీ ఎరువుల విక్రయాల గురించి సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా జిల్లా పోలీస్ అధికారులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

# బేతోలు ఎస్సీ కాలనీకి మిషన్ భగీరథ నీళ్లను పంపిణీ చేయాలి







మహబూబాబాద్ మే 17 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బేతోలు గ్రామం 6వ వార్డులో ఉన్న ఎస్సీ కాలనీ ప్రజలు తీవ్రమైన తాగునీటి సమస్యతో నానా ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలోని ఇతర ప్రాంతాలకు మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా జరుగుతున్నప్పటికీ, ఎస్సీ కాలనీకి మాత్రం ఇప్పటికీ సరైన కలెక్షన్ ఇవ్వకపోవడంతో నీటి సరఫరా నిలిచిపోయిందని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసనకు దిగారు. కాలనీ ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం, గతంలో మిషన్ భగీరథ పైప్‌లైన్‌ను కాలనీ వరకు వేశారు. అయితే నీటి కనెక్షన్ పూర్తిస్థాయిలో ఇవ్వకపోవడంతో ఇప్పటికీ కాలనీ ప్రజలకు ఆ నీరు అందడం లేదని వాపోయారు. దీంతో ప్రజలు పాత నల్లబావి నీటిపైనే ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రస్తుతం ఆ బావిలో కూడా నీటి మట్టం తగ్గిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మహిళలు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో షేక్ ఖాదర్ బాబా, గద్దపాటి సంతోష్, పాల్వాయి పీరయ్య, ఎరుపుల రాజు, పాల్వాయి శ్రీను, గద్దపాటి వేణు; కిన్నరి ముత్తయ్య, పాల్వాయి ఉమా, సగరం పద్మ, సుధనబోయిన నాగలక్ష్మి, పాల్వాయి రేణుక, మోటుపల్లి చంద్రమ్మ, మీసాల సుభద్ర, పాల్వాయి జయ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేది ఉపాధ్యాయులు, తల్లిదండ్రులదే కీలకపాత్ర

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ , ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్ రావు.**

**మాదకద్రవ్యాలు డ్రగ్స్ చెడు వ్యసనాల బారిన పడకుండా గమనిస్తూ ఉండాలి.**

**ఇంటర్మీడియట్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణత అయిన విద్యార్థులకు తన సొంత డబ్బులతో ఆర్థిక సహాయం ప్రోత్సాహకం అందజేసిన.**

**ప్రతి వ్యక్తి జీవితంలో కేవలం విద్య మాత్రమే భవిష్యత్తు ప్రణాళికలకు మార్గదర్శకంగా నిలుస్తుంది.**

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.**





మహబూబాబాద్ మే 17 (ప్రజా ప్రతిభ).

మహబూబాబాద్ జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా విద్యా వారోత్సవాలు, విద్యా విజయోత్సవం కార్యక్రమం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎ.సత్యనారాయణమూర్తి, అధ్యక్షతన నిర్వహించిన విద్యా విజయోత్సవ సభలో ఎమ్మెల్సీ, కలెక్టర్ ,ముఖ్యఅతిథిగా,పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు జిల్లాలో విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలు,పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల అకడమిక్ పురోగతిలో ఉపాధ్యాయుల కృషి అభినందనీయం. విద్యా వారోత్సవాలు విద్యార్థుల్లో పోటీ భావన పెంచడమే కాకుండా,ప్రతిభావంతులైన పిల్లలను వెలిగించే వేదికగా నిలిచాయి అని ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులు తమ ప్రతిభతో జిల్లా గర్వించేలాగా నిలుస్తున్నారని అన్నారు. జిల్లాలో విద్యా ప్రమాణాలను మరింత ఉన్నతంగా చేరేందుకు తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, అధికారులుసమన్వయంతోపనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్యను పొందేలా జిల్లా పరిపాలన కట్టుబడి ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులకు కలెక్టర్ తన సొంత డబ్బులతో నగదు ప్రోత్సాహకం అందజేసి అభినందించి ప్రతి విద్యార్థిని విద్యార్థి జీవితంలో కేవలం విద్య మాత్రమే తమ తమ జీవితాలను ఉన్నత స్థానాల వైపు మారుస్తుందని ప్రతి ఒక్కరూ విద్యను స్వీకరించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, ఉన్నత విలువలతో కూడిన విద్యను ప్రతి ఒక్కరికిఅందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయిని ఉపాధ్యాయులపై ఉందని ఆమె కోరారు, ఎమ్మెల్సీ శ్రీ తక్కెళ్లపల్లి రవీందర్ రావుమాట్లాడుతూపేద బిడ్డలు చదువుకుంటున్నందున ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాలమౌలికసదుపాయాలు కల్పించాలని,ఉపాధ్యాయులు కూడా అంకిత భావంతో పనిచేయాలనికోరారు. విద్యార్థులు చిన్నప్పటినుండే కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని అదేవిధంగా విద్యా వైద్యం లాంటి సేవ రంగాల అభివృద్ధి కి మేము రాజకీయాలకి అతీతంగా కృషి చేస్తామని,డ్రగ్స్ గంజాయి లాంటి వాటికి విద్యార్థులు అలవాటు కాకుండాతల్లిదండ్రులు,ఉపాధ్యాయులు కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. ఈ ఏడాది విద్యా వారోత్సవాలు విద్యార్థుల అభ్యాస నైపుణ్యాలు, ప్రతిభ, క్రీడా సామర్థ్యాలను వెలికితీయడంలో కీలకపాత్ర పోషించాయని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో జరిగిన కార్యక్రమాలలో విద్యార్థులు చురుకైన పాల్గొనడం అభినందనీయం అనికొనియాడారు. మహబూబాబాద్ జిల్లాలోని 10 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేసే విధంగా ప్రతి కళాశాలలో మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నది దీని గాను అన్ని కళాశాలలో 4 డిజిటల్ టీవీలను ఏర్పాటు చేయడం జరిగింది ,అలాగే ప్రతి కళాశాలకు మైనర్ రిపేర్లకు నిధులు మంజూరు చేసి కళాశాల భవనాలను కొత్తవిగా తీర్చిదిద్దడం జరిగింది. జిల్లాలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి,రెండవ సంవత్సరం చదువుతున్న అత్యధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు గ్రూప్ కు ఒకటి చొప్పున ఎంపిక చేసి మొత్తం 9 మంది విద్యార్థులను సన్మానించడం జరిగింది. ఇంటర్మీడియట్ విద్యకి ప్రత్యేక చొరవ తీసుకొని స్వయంగా కలెక్టర్ విద్యార్థులకు మనీ ప్రైస్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ విద్యార్థి సిహెచ్.మదార్ గౌడ్ కలెక్టర్ కి హృదయపూర్వక ధన్యవాదాలుతెలియజే యడంజరిగింది . ఇంటర్మీడియట్ టాపర్స్ అయిన పి. కీర్తన ,. సంజన .సిరిఎస్.కె.అఫ్రా తబస్సుం. ఇంటర్మీడియట్ టాపర్స్. కౌశిక్,. వర్ష,. ప్రశాంత్. క్రీడా టాపర్స్ . సహస్ర,. యశ్వంత్, నందిని లను గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ లలో చదివిన టాపర్స్ లను అభినందించి నగదు, ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ప్రమాణాలను మరింతగా పెంచడం కోసం ఉపాధ్యాయులు,హెచ్ఎంలు, ఎంఈఓలు సమిష్టిగా కృషి చేసినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలుతెలిపారు. ఈకార్యక్రమంలో భాగంగా పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గుగులోతు జ్యోతి, స్థానిక వార్డ్ కౌన్సిలర్ నీరుటి హేమ గారు డి ఐ ఈ ఓ మదార్ , ఏసీజీ మందుల శ్రీరాములు , ఏ ఎఫ్ ఓ శంకర్ ,డి సి బి సెక్రటరీ బాలాజీ , డిఎస్ఓ అప్పారావు, కోఆర్డినేటర్లు పీ పూర్ణచందర్, జి విజయ కుమారి, వంగ సురేష్, డిసిబి అసిస్టెంట్ సెక్రటరీ ఎస్ సతీష్ కార్యాలయ సూపరిండెంట్ ఉమామహేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్లు శ్రీనివాసు ఎస్ బి శ్రీనివాసు, డీఈఓ ఆఫీస్ సిబ్బంది మరియు ఎంఈఓ లు కళాశాలల ప్రిన్సిపల్ లు,హెడ్మాస్టర్లు ,ఉపాధ్యాయులు,వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి పై క్యాండిల్ ర్యాలీ

## ఎయిడ్స్ పై అవగాహన పెంచడం,

## హెచ్ఐవి ఎయిడ్స్ కారణంగా మరణించిన వారికి నివాళులు.

మహబూబాబాద్ మే 17 (ప్రజా ప్రతిభ).

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం ఏరియా హాస్పిటల్ నుండి నెహ్రూ సెంటర్ వరకు క్యాండిల్స్ తో ఆరోగ్య మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు.ర్యాలీలో భాగంగా హెచ్ఐవి ఎయిడ్స్ తో ప్రాణాలు కోల్పోయిన వారిని స్మరించుకోవడానికి వారి పట్ల అవగాహన పెంచడానికి ఈ ర్యాలీని ప్రతి సంవత్సరం అంతర్జాతీయ క్యాండీ లైట్ మెమోరియల్ ప్రతి మే మూడవ ఆదివారం నాడు నిర్వహించబడుతుంది. అలాగే హెచ్ఐవి ఎయిడ్స్ కారణంగా మరణించిన లక్షలాదిమందికి నివాళులు అర్పించడం జరుగుతుంది. హెచ్ఐవితో బాధపడుతున్న వారికి మద్దతుగా నిలవడం వారి పట్ల సమాజంలో ఉన్న వివక్షతను అపోహను తొలగించడానికి ఐక్యతను తెలుపడానికి ఈ ర్యాలీని నిర్వహించడం జరుగుతుంది. అలాగే ప్రజలలో అవగాహన పెంచి హెచ్ఐవి నివారణ చికిత్స గురించి సమాచారం అందించడం ర్యాలీలో తెలిపారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ అర్జున్ నాయక్ ,దిశా సి.ఎస్. ఓ సారయ్య, ఐ సి టి సి కౌన్సిలర్ కుసుమ రమేష్, ఎల్ ఏ సి ప్లస్ స్టాఫ్ నర్స్ జ్యోతి, మేనేజర్ రమేష్, సరస్వతి, గౌతమి, మానస సర్వోదయ టీం చైల్డ్ ఫండ్ ఎన్జీవో ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ప్రపంచ భూగోళంలో భారతదేశం పాత్ర..

మహబూబాబాద్ మే 17 (ప్రజా ప్రతిభ)

మన భారతీయులకి ప్రపంచం ఎంతో రుణపడి ఉంది. నేను నా దేశం గనుల్లో, పొలాల్లో ఒకసారి వెతకడానికి చూస్తే నా దేశంలో గనులలో, పొలాలలో ఒకసారి వెదకడానికి చూస్తే ప్రపంచమంతటినీగా, మరి దేశము మానవ బుద్ధి వికాసానికి తోడ్పడదని నా కనిపిస్తుంది. అందుకే నా దేశం గురించి నాకు చింతించడానికి మాటలేవు. నేను చెప్పదలచుకున్నదొక్కటే, చాలా బాగా చేశారు. మరింత బాగా చేయండి.ప్రాచీన శాస్త్రాల వైభవాలను అందించింది భారతీయులే. సర్ విలియమ్ హంటర్ భారతదేశం ఆధునిక వైద్య శాస్త్రానికి ఎంతో మేలు చేసింది. ఎన్నో రసాయన కనుగొనడం ద్వారా, తేనె ముక్కలు, చేపలు మొదలైన ప్రక్రియ చెప్తూ ద్వారా మనకు ఎంతో సాయం చేసింది అన్నాడు.ఇంతకంటే ఎక్కువగా, గణితంలో భారతీయ ప్రతిభ కనిపిస్తుంది. బీజగణితం, రేఖాగణితం, ఖగోళ శాస్త్రం, నవీనమైన శాస్త్ర పురోగతికి సహాయపడే శాస్త్రం, గణితాల మేళవింపు ... భారతదేశంలో కనుగొనబడినవే. సున్నా నుంచి 9 వరకు ఉన్న ఆ పది సంఖ్యలే నేటి మానవ సమాజానికి మూలాధారం. అవి భారతీయుల కనుగొన్నవారు. అనాదిగా సంఖ్యల భావం అవి ఉన్నాయి.వేదాంత విషయాలలో నేటికీ భారతీయులదే అగ్రస్థానము, ప్రపంచ జర్మన్ తత్వవేత్త షోపెన్‌హోవర్ చెప్పాడు. సంగీతానికి సప్త స్వరాలు, లిపిని, ఆత్మతత్వాన్ని కనుగొన్నది భారతదేశమే. ఇక భాషాపరంగా చూసినట్లయితే సంస్కృత భాష సర్వశ్రేష్ఠ భాషలలో ప్రథమమైనది అని యూరోపియన్ భాషల సంస్కృతం వల్ల ప్రభావితమయ్యాయని అన్నారు.భారతీయ సాహిత్యం అందించిన కావ్యాలు, పద్యాలు, నాటకాలు ప్రపంచ సాహిత్యంలో గొప్పవిగా నిలిచాయి.భారతీయ సాహిత్యంలో గొప్పదైన వాల్మీకి రామాయణం, వ్యాస మహాభారతం, భగవద్గీత వంటి మహాగ్రంథాలు ప్రపంచానికి మార్గదర్శకాలు అయ్యాయి. పెన్సిల్స్ తయారీలో ఉపయోగించే గ్రాఫైట్, సింథటిక్ డైస్ వంటి వాటి వినియోగంలో కూడా భారతదేశం ముందంజలో ఉంది. ఆభరణాలు, చక్కెర, చదరంగం,మేకపూలు, దారాలు (డైస్) ఇలా ఎన్నో రంగాలలో ప్రథమ స్థానంలో భారతదేశం యూరోపియన్లను, గ్రీకులను ఆకట్టుకుంది. ఆ క్రమంలోనే అమెరికా కనుగొనడానికి కారణమైంది.భారతదేశంలో ఆధ్యాత్మిక స్ఫూర్తి ప్రపంచాన్ని ప్రభావితం చేసిన మార్గదర్శక వాక్యాలు ఎన్నో ఉన్నాయి. అందుకే భారతదేశం ఆధ్యాత్మిక పథగామి. అది యుద్ధ భూమిలో, రక్తపు దారుల్లో సంచరించే కాదు.ప్రపంచం మీద భారత ప్రభావం ఒక చక్కని మంచు తెరలాంటిది. అది సున్నితంగా పూల మొక్కలకు అద్దం రాసినట్టుంది.భారతమాత మనసైన మేల్కొని,చైతన్యమూర్తియై సింహాసనాన్ని అలంకరించింది. పూర్వమహిమను నవ్యంగా శోభిల్లుతోంది. ఈ దృశ్యం నా కళ్లకు స్పష్టంగా కనబడుతోంది. ఆమె పిలిచి ప్రార్థించినదే విషయాన్ని, ఆమె ఆర్తనాదాన్ని, శాంతి సందేశం పూర్తిగా ... ప్రపంచానికి వెలుగుని చాటింది.

# పెళ్లిని వ్యాపారంగా మార్చిన యువత మేల్కొండి!

## లేదంటే ఒంటరితనమే మీకు మీరు వేసుకునే శిక్ష అవుతుంది!!

## ఈ రోజుల్లో మూడు పదుల వయసు దాటిన యువతి యువకులకు పెళ్లి ఎందుకు కావడం లేదు?

## ఎందుకు మూడు పదుల వయసు దాటినా ఏ ఒక్క సంబంధం కుదరడం లేదు?

## దానికి కారణం దేవుడు కాదు!

## జాతకం కాదు, సమాజం కాదు!!

## మీ అత్యాశ, మీ అహంకారం, మీ వ్యాపార దృష్టి!!!



మహబూబాబాద్ మే 17 (ప్రజా ప్రతిభ)



మొదట అబ్బాయిల సంగతి చూద్దాం రండి.అబ్బాయిల కోరికల చిట్టా కాదు! కాదు పెళ్ళి అనే వ్యాపారంలో కోరుకునే లాభాల చిట్టా ..అమ్మాయి అందంగా ఉండాలిఉద్యోగం చేయాలి, పెద్ద పెద్ద చదువులు చదివి ఉండాలి,లక్షలకు లక్షలు కట్నం తీసుకురావాలి, బంగారం, ఆస్తి కూడా ఉండాలి.అంటే ఏమిటిఅసలు మీకు భార్య కావాలా?లేదా అందం ం జీతం ం కట్నం ం ఆస్తి అనే ప్యాకేజీ కావాలా మీకు మీ జీవితాన్ని నడిపే శక్తి లేదామీ అసమర్థతను, చేతగానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికిఒక అమ్మాయి డబ్బు కావాలఇప్పుడు అమ్మాయిల సంగతి కూడా చెప్పాలి..ఈరోజుల్లో అమ్మాయిలు ఏం తక్కువ కాదు రెండు ఆకులు ఎక్కువనే చదివారు అబ్బాయిలకంటే!అబ్బాయి అందంగా ఉండాలి.నెలకు లక్షరూపాయలు సంపాదించాలి, అత్తమామల దగ్గర ఉండకూడదు, పెళ్లైన వెంటనే వేరు కాపురం పెట్టాలి. పెద్ద పెద్ద ఆస్తులు ఉండాలి.అంటే ఏమిటిమీకు భర్త కావాలా లేదా రెడి మేడ్ లైఫ్ ప్యాకేజ్ కావాలా ఇద్దరూ కలిసి పెళ్లిని..బజార్‌లో అమ్మే సరుకులా మార్చేశారు. "ఇది సరిపోలేదు""అది ఇంకా బెటర్ వస్తుంది""ఇంకొంచెం ఆగితే మంచి మ్యాచ్ దొరుకుతుంది"అంటూ వయసు పెరిగిపోతుంది.సంబంధాలు తగ్గిపోతాయి.చివరికి మిగిలేది ఒంటరితనం!మూడు పదులు దాటాక అకస్మాత్తుగా బుద్ధి వస్తుంది: "అయ్యో... నేను చాలా ఎక్కువగా ఆశించానేమో" "అయ్యో... మంచి సంబంధాలు వదులుకున్నానేమో"అప్పటికే ఆలస్యం. అప్పుడు చేసుకోవాలన్నామీకు ముందుకు వచ్చే వాళ్లు ఉండరుమీరు మీ షరతులు తగ్గించుకున్నా అప్పుడు మిమ్మల్ని నమ్మే వాళ్లు, మిమ్మల్ని చేసుకునేవాళ్ళు ఎవరూ ఉండరు! "ఎందుకు ఇంత లేట్?" అనే ప్రశ్న మిగులుతుంది.ఇదే జీవిత సత్యం!!పెళ్లి అనేది జీతాల పోటీ కాదు!అందాల ప్రదర్శన కాదు!!ఆస్తుల లెక్క కాదు!!!పెళ్లిఅనేది ఇద్దరూ కలిసి ఎదగడానికి, ఒకరిని ఒకరు అర్థం చేసుకోవడానికి జీవితాన్ని పంచుకోవడానికి..!ఓ యువతా...ఈరోజు మీకు ఉన్న ఎంపికలురేపు ఉండవు.అత్యాశను ప్రేమ అనుకుంటే చివరికి మిగిలేది పశ్చాత్తాపమే.ఇప్పటికైనా గుర్తు పెట్టుకోండి:పర్ఫెక్ట్ మనిషి ఉండడు!పర్ఫెక్ట్ ప్యాకేజ్ అనేది మాయ!!మంచి మనసు, అర్థం చేసుకునే గుణమే నిజమైన సంపద!!!లేకపోతే మీరు పెళ్లిని వ్యాపారంగా చేసినందుకు జీవితం మిమ్మల్నిఒంటరిగా నిలబెడుతుం ది.గుర్తుపెట్టుకోం డి..మన అమ్మానాన్న ఎలా ఉన్నా మనకు నచ్చుతారు,మన తోబుట్టువులు ఎంత అందవికారంగా ఉన్నా మనకి ఇబ్బంది అనిపించదు.కానీ జీవిత భాగస్వామిని ఎంచుకునేటప్పుడు మాత్రం ఇంత అందంగా ఉండాలి, అంత లావుఉండాలి, ఇంత పొడుగు ఉండాలి, ఇంతే వయసు ఉండాలి ఇలా వంద క్వాలిఫికేషన్స్ చూస్తాం. ఇది చాలా తప్పండి..!అమ్మా నాన్నలు మనకెందుకు అందంగా కనిపిస్తారంటే.. అమ్మా నాన్నల మనసుని ప్రేమిస్తాం.కానీ జీవిత భాగస్వాముల శరీరాన్ని ప్రేమిస్తాం. అందుకే అందం అందం అని ఎగబడుతున్నాం.అందం శాశ్వతం కాదని గుర్తుపెట్టుకోండి..!మంచి మనసున్న వారు ఏకంకండి ప్లీజ్!అందం అందం అని పాకులాడితే,ఆస్తి ఆస్తి అనే ఎగబడితే,కట్నం కట్నం అని కోరికలు పెంచుకుంటూ పోతే శాలరీలనీ, ప్యాకేజీలని అత్యాశలకు పోతే ..చివరికి మీ ముఖం చూసే మనిషికూడా ఉండడు!మీ జీవితంలోకి వచ్చే జీవిత భాగస్వామి ఉండదు!ఇది సలహా అనుకోండి!మీరేమనుకున్నా నా సందేశం ఇదే.

# గూడూరు రేంజ్‌లో వేటగాళ్ల ఘోరకలి..

## అడవి జంతువుల వేట బట్టబయలు.

## కరెంట్ ఉచ్చుకు బిజ్జ వెంకన్న బర్రె బలి.

## ఘటనా స్థలంలో అడవి దుప్పి తల లభ్యం.

## గుంజేడు ముసలమ్మ వాగు కాల్వ వద్ద కిలోమీటర్ మేర విద్యుత్ ఉచ్చులు

## నిత్యం పర్యవేక్షణ ఉన్నా ఈ దారుణాలా

## గూడూరు రేంజ్ అటవీశాఖ నిర్లక్ష్యం బట్టబయలు.

మహబూబాబాద్ మే 17 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం గుంజేడు ముసలమ్మ దేవాలయ సమీపంలో వేటగాళ్ల కిరాతకం ఒక బర్రె మృతితో వెలుగులోకి వచ్చింది. అడవి జంతువుల కోసం వేటగాళ్లు వేసిన కిలోమీటర్ మేర విద్యుత్ ఉచ్చులో పడి, బిజ్జ వెంకన్న బర్రె ప్రాణాలు కోల్పోయింది.గ్రామస్తులు సంఘటనా స్థలాన్ని పరిశీలించగా.. అక్కడ క్రూరంగా వేటాడి, తల నరికేసిన అడవి దుప్పి కళేబరం తల,మాంసం సంచులు దొరకడం తీవ్ర కలకలం రేపుతోంది.గత నెలలోకొత్తగూడ ఇండియన్ బ్యాంక్ వద్ద వేటగాళ్లు తరలిస్తున్న దుప్పి తొంటి భాగం కింద పడిన ఘటన మరువకముందే ఈ దారుణం జరిగింది.గూడూరు రేంజ్ పరిధిలో వైల్డ్‌లైఫ్ సంరక్షణ కోసం నిత్యం అటవీశాఖ అధికారుల పర్యవేక్షణ ఉన్నప్పటికీ.. టెంపుల్ సమీపంలోనే ఇంత భారీగా వేట సాగడం అధికారుల ఘోర నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతోంది.అధికారుల కనుసైగల్లోనే ఈ అక్రమ వేట సాగుతోందా అని స్థానికులు మండిపడుతున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వేటగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.ప్రతి శుక్రవారం.రోజున భక్తులు మొక్కులు చెల్లించడం కోసం .. ఆ ప్రాంతంలో కుటుంబంతో వచ్చి విడిది చేస్తుంటారు




# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

## జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.



ములుగు జిల్లా బ్యూరో, మే 17, ప్రజా ప్రతిభ

ములుగు జిల్లా కలెక్టరేట్ లో సోమవారం (18/05/2026)రోజున జరిగే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రకృతి విపత్తుల సమయంలో వివిధ శాఖలు సమన్వయంతో చేపట్టే సహాయక చర్యలు, రెస్క్యూ బృందాల పనితీరు విధానాన్ని తెలియజేప్పే మాక్ ఎక్సర్సైజ్ (డ్రిల్ )ను నగరంలోని పలు ప్రాంతాలలో సోమవారం నిర్వహిస్తున్న కారణంగా ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి రద్దు విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కోరారు. వచ్చే సోమవారం యధావిధిగా ములుగు కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

# కోయిగూరోనిబావి అభివృద్ధిపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి వినతిపత్రం



గుర్రంపోడు మే 17 : ప్రజాప్రతిభ

గుర్రంపోడు మండలం కోయగురోని బావి గ్రామ పంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి పనులను చేపట్టాలని కోరుతూ కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డికి శనివారం వినతిపత్రం సమర్పించారు. నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి కంకణాల నివేదిత రెడ్డి, రాష్ట్ర నాయకులు శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు, స్థానిక బీజేపీ నాయకులు హైదరాబాద్‌లోని కేంద్రమంత్రి స్వగృహంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గ్రామంలో అత్యవసరంగా చేపట్టాల్సిన మౌలిక వసతులు, ఇతర అభివృద్ధి పనులకు సంబంధించిన సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ వినతిపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించారని, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు మామిడి వినోద్ కుమార్, నాయకులు చింతరెడ్డి భాస్కర్ రెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దైద గిరిధర్ రెడ్డి, చింతరెడ్డి వినోద్ రెడ్డి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ముసుగు పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

# 15 ఏళ్ల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు..

## భావోద్వేగంగా మారిన ఆత్మీయ సమ్మేళనం



నడిగూడెం, మే 17 (ప్రజా ప్రతిభ):

మండల పరిధిలోని కాగిత రామచంద్రపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2009-10 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. దాదాపు 15 సంవత్సరాల అనంతరం ఒకేచోట కలుసుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు.ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతాభావం వ్యక్తం చేశారు. విద్యార్థి దశలో జరిగిన సంఘటనలను గుర్తుచేసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ విద్యార్థి దశలో ఏర్పడిన స్నేహబంధాలు జీవితాంతం నిలిచిపోతాయని పేర్కొన్నారు. ప్రతి ఏడాది ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించుకోవాలని నిర్ణయించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఆటాపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# ప్రశాంతంగా ధాన్యం సేకరణ చెట్ల చెన్నారంలో ఐకెపిలో దగ్గర పడుతున్న ధాన్యం కొనుగోలు

నల్గొండ ప్రతినిధి మే 17 ప్రజా ప్రతిభ



యాసంగి ధాన్యం కొనుగోలు, చెట్ల చెన్నారం ఐకెపి ఆధ్వర్యంలో గత నెల రోజుల పాటు, సజావుగా కొనసాగుతుందని, ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం, రైతుల సహకారంతో 42 కేజీల కాంటతో, ధాన్యం సేకరించడం జరిగిందని, సేకరించిన ధాన్యాన్ని ప్రభుత్వ సూచించిన వివిధ మిల్లులకు సరఫరా చేయడం జరిగిందన్నారు, రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తక్కువ సమయంలోనే నిధులు ఏ విధంగా కృషి చేశామని, గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎక్కువ క్రాఫ్ రావడంతో , కొంచెం ఆలస్యం జరిగిందని తెలిపారు.లారీల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, రైతులు ఎటువంటి ఆందోళన చెందకుండా చివరి గింజ వరకు ధాన్యం సేకరించాలని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, తమ సెంటర్లో సుమారు 36 లారీల ధాన్యం సేకరణ చేశామని, మరో ఐదు రోజులలో నాలుగు లారీలు ధాన్యం సేకరించే అవకాశం ఉందని, సెంటర్ నిర్వాహకురాలు విఓఏ మేరెడ్డి మానస తెలియజేశారు . సహకరిస్తున్న రైతులకు అధికారులకు, మిల్లర్లకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## 16 ఏళ్ల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు..

- భావోద్వేగంగా మారిన ఆత్మీయ సమ్మేళనం

- దర్వేశీపురం సన్నిధిలో ఆత్మీయ పలకరింపులు



పెద్దవూర, మే 17 (ప్రజా ప్రతిభ):

మండల పరిధిలోని చలకుర్తి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2010-11 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం దర్వేశీపురం ఎల్లమ్మ తల్లి దేవస్థానం సన్నిధిలో ఘనంగా నిర్వహించారు. దాదాపు 16 సంవత్సరాల అనంతరం ఒకేచోట కలుసుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతాభావం వ్యక్తం చేశారు. విద్యార్థి దశలో జరిగిన సంఘటనలను గుర్తుచేసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ విద్యార్థి దశలో ఏర్పడిన స్నేహబంధాలు జీవితాంతం నిలిచిపోతాయని పేర్కొన్నారు. ప్రతి ఏడాది ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించుకోవాలని నిర్ణయించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థి దశలోనే మంచి బుద్ధులు అవలంభిస్తాయని ప్రతి ఒక్కరూ ప్రతిభ ఉన్న దాంట్లోనే ఉత్తీర్ణత సాధించి భవిష్యత్తులో మంచి స్థానంలో ఉండాలని దిగువ తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, మెండే శివశంకర్ యాదవ్, మంగమ్మ, బేబీ, త్రివేణి, శైలజ, లీలావతి, జయేందర్ రెడ్డి, రవికుమార్, తిరుమల, గోపి, భూపాల్ రెడ్డి, శంకర్, రాజు, తిరుమల్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు. ఆటాపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ఏర్పాటు చేసిన రత్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో

ఉచిత శిక్షణ కార్యక్రమంలో ఐఐటి-జేఈఈ/ఇన్ ఈఈటి/ఈ ఏ పిసి ఈటిశిక్షణ కార్యక్రమం నిర్వహించారు

చౌటుప్పల్,మే17(ప్రజా ప్రతిభ)

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీపరిధిలోని ఏర్పాటు చేసిన రత్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత శిక్షణ కార్యక్రమంలో ఐఐటి-జేఈఈ/ఎన్ ఈ టి/ఈ ఏ పి సి ఈ టి45 రోజులు వచ్చిన శిక్షణ కార్యక్రమంలో మొత్తం ఉత్తీర్లు 98/103ఉత్తీర్ణత సాధించారు.ఇందులో ఎంపీసీ విభాగం చెందిన శ్రీనిధి కే వైష్ణవికి రాష్ట్రస్థాయిలో18000లోపు ర్యాంకులు సాధించారు.బైపిసి విభాగం చెందిన చంద్రిక లిఖిత శిరీష 20 వీళ్లలో పుల్లపు ర్యాంకులు సాధించారు.డబ్బు లేక ఉచిత కోచింగ్ తీసుకోలేని విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని,రత్నం ఫౌండేషన్ వారు ప్రస్తుతానికి చౌటుప్పల్ ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ కార్యక్రమంలో కార్పొరేట్ స్థాయిలో ర్యాంకులు సాధించడం పట్ల,ఆ సంస్థచైర్మన్ మల్లేశం వారి మరియు అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రత్నం ఫౌండేషన్ చైర్మన్ యు మల్లేశం,దబ్బటి శేఖర్,అధ్యాపకులు చి మల్లయ్య,సురేఖ,సాన,శిరీష,సిరి,సౌమ్య,తదితరులు పాల్గొన్నారు.భవిష్యత్తులో కూడా ఉత్తమ ఫలితాలు సాధిస్తామని చైర్మన్ ఒక ప్రకటన తెలియజేశారు.

## పద్మ జ్యోతి యువజన సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన బడుగు కైలాసం

చౌటుప్పల్ , మే17(ప్రజా ప్రతిభ)



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలో పద్మజ్యోతి యోజన సంఘం యొక్క నూతన కమిటీని ఆదివార ఉదయం సంఘం యొక్క సర్వ సభ్యులు కలసి ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షునిగా బడుగు కైలాసం గెలుపొందారు.మరియు రచ్చ వెంకటేశం ఉపాధ్యక్షులు,వర్కాల రాజు,కార్యదర్శివనం సురేందర్,కోశాధి కారి పొట్ట బత్తిని ఆనందు,క్రీడల కార్యదర్శి జిల్లా ఆనందు,సాంస్కృతిక కార్యదర్శి కుడికాల శ్రీనివాస్,గ్రంథాలయం కార్యదర్శి మరియు కార్యవర్గ సభ్యులుగా భీమనపల్లి శేఖర్,కైరం కొండ పాండు,భువనగిరి శ్రీనాథ్,గడ్డం గిరీష్,వడ్డేపల్లి సతీష్,మారపల్లి సంతోష్,ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కైరం కొండ స్వప్న అశోక్,గడ్డం నరసింహ,మాచర్ల కృష్ణ మరియు సంఘం సభ్యులు పాల్గొన్నారు...

## లింగాచారి కుటుంబానికి 'కె వి ఎస్ ఫౌండేషన్' ఆర్థిక సాయం

చండూరు, మే 17 (ప్రజా ప్రతిభ):

చండూరు మున్సిపాలిటీ పరిధికి చెందిన కొమ్మోజు లింగాచారి ఆదివారం నాడు అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న కె వి ఎస్ ఫౌండేషన్ చైర్మన్ కర్నాటి విద్యాసాగర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.గంజి వెంకటేశం ద్వారా మృతుని కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, తక్షణ సహాయం కింద రూ. 10,000/- (పది వేల రూపాయలు) ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సంకోజు గిరీష్, తిరుపతి కృష్ణ, అనుష శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## సింఫనీ పార్క్ హోమ్స్ స్థలాలను పరిరక్షిస్తాం..

పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

కాలనీవాసులతో సమావేశం.. అధైర్యపడవద్దని భరోసా..





పటాన్చెరు, మే 17(ప్రజా ప్రతిభ ):

పటాన్చెరు డివిజన్ పరిధిలోని సింపని పార్క్ హోమ్స్ లో గల కాలనీ స్థలాలను ఆక్రమణలకు గురి కాకుండా పరిరక్షిస్తామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కాలనీవాసులకు భరోసా అందించారు. గజం స్థలం సైతం కబ్జా కానివ్వమని తెలిపారు. కాలనీ ఏర్పాటు చేసిన సమయంలో కాలనీ అవసరాల కోసం ఆరు వేల గజాల స్థలాన్ని సంబంధిత బిల్డర్ కేటాయించడం జరిగిందని.. తదనంతరం బిల్డర్ స్వార్థంతో కొందరు వ్యక్తులకు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని.. ఈ అంశంపై హైకోర్టులో స్టే ఉన్నప్పటికీ..ఇటీవల కొందరు ఆ భూమి తమకు రిజిస్ట్రేషన్ చేశారంటూ కబ్జా చేసేందుకు ప్రయత్నించడం జరుగుతోందంటూ కాలనీవాసులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశంపై చర్చించేందుకు ఆదివారం ఉదయం సింఫనీ పార్క్ హోమ్స్ కమ్యూనిటీ లో నివసిస్తున్న గృహ యజమానులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిబంధనలకు అనుగుణంగా కాలనీ అవసరాల కోసం కేటాయించిన స్థలాన్ని బిల్డర్ కక్కుర్తి తో ఇతరులకు రిజిస్ట్రేషన్ చేయడం చట్టపరంగా నేరమని తెలిపారు. చట్టం ప్రకారం ఈ స్థలం కాలనీకి చెందుతుందని తెలిపారు. ఈ అంశంలో ఎవరైనా తమ స్థలం అంటూ బలప్రయోగానికి దిగితే క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కాలనీ వాసులు ధైర్యంగా ఉండాలని.. ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు.. ఆంజనేయ స్వామి దేవాలయాన్ని పునర్నిర్మించడంతోపాటు రామాలయం, శివాలయం, అమ్మవారి దేవాలయాలను సైతం సొంత నిధులతో నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే జిఎంఆర్ కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం. 2016లో కాలనీ ఏర్పాటైన నుండి నేటి వరకు అన్ని అంశాల్లో అండగా ఉంటూ తమ కాలనీకి కుటుంబ పెద్దగా వ్యవహరిస్తున్న పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి ఎల్లప్పుడు రుణపడి ఉంటామని దిశా కమిటీ సభ్యులు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కాసాల సుధాకర్ అన్నారు. కాలనీ అభివృద్ధిలో ఎమ్మెల్యే జిఎంఆర్ పాత్ర మరువలేనిదని అన్నారు. తాము ఎల్లప్పుడూ ఆయనకు అండగా ఉంటామని తెలిపారు. కాలనీలో మౌలిక వసతుల కోసం కేటాయించిన స్థలం అంశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ సహకారానికి కాలనీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, జిహెచ్ఎంసి ఈఈ సురేష్ సిఐ వినాయక్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్ చారి, హమీద్, డిఈ కృష్ణవేణి, కాలనీ అధ్యక్షులు సత్తిరాజు, సత్య రావు, లింగరాజు, విజయ్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## మురుగునీటి కాలువ దుర్వాసన సమస్యకు శాశ్వత పరిష్కారం..

త్వరలో 10 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

అమీన్పూర్, మే 17(ప్రజా ప్రతిభ ):

బీరంగూడ డివిజన్ పరిధిలోని జయలక్ష్మి నగర్, లక్ష్మి సాయి మెడోస్ కాలనీల మీదుగా వెళు_న్న ప్రధాన మురుగు నీటి కాలువలో గల బండతో మురుగునీరు ఒకే చోట నిల్వ ఉండడం మూలంగా వెలువడుతున్న దుర్వాసన సమస్యను వారం రోజుల్లో పరిష్కరిస్తామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కాలనీవాసులకు హామీ ఇచ్చారు.

ఆదివారం ఉదయం అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ తో కలిసి కాలువను పరిశీలించారు. అనంతరం కాలనీవాసులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే జిఎంఆర్ స్వయంగా తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వారం రోజుల్లో బండను పూర్తిగా తొలగించి కాలువను శుభ్రపరచాలని జిహెచ్ఎంసి ఇరిగేషన్ ఎఇ గులాం ను ఆదేశించారు. కాలువ దుర్వాసన సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెడుతున్నామని తెలిపారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. కాలనీలలో సీసీ రోడ్లు, యుజిడిల నిర్మాణం కోసం 10 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని.. ఈ నెల 23వ తేదీన శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. తాము ఎదుర్కొంటున్న సమస్యను విన్నవించిన వెంటనే స్పందించి.. పరిష్కారం దిశగా కృషి చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఈఈ సురేష్, కాలనీవాసులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ బడుల ప్రతిభకు పట్టం మెరిట్ విద్యార్థులకు రూ.10 వేల నగదు పురస్కారం

- విద్య విజయోత్సవం'లో టీజీఐఐసీ చైర్మన్, కలెక్టర్ చేతుల మీదుగా సన్మానం

సంగారెడ్డి, మే 17 (ప్రజా ప్రతిభ):

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సాధించిన అత్యుత్తమ ఫలితాలకు జిల్లా యంత్రాంగం పట్టం కట్టింది. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 'విద్య విజయోత్సవం' వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యా, క్రీడా రంగాల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో విశిష్ట ప్రతిభ కనబరిచిన 11 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10 వేల నగదు చెక్కు, ప్రశంసా పత్రం, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ బడులు, జూనియర్ కళాశాలల విద్యార్థులు పదో తరగతి, ఇంటర్‌లో రాష్ట్రస్థాయి ర్యాంకులతో పాటు జాతీయ స్థాయి క్రీడల్లోనూ సత్తా చాటడం గర్వకారణమని అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి సంగారెడ్డి జిల్లాకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి. సమాజ అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలి అని ఆకాంక్షించారు. అలాగే పది, ఇంటర్ పరీక్షల్లో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి శతశాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేసిన ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బందిని అతిథుల చేతుల మీదుగా ప్రత్యేకంగా సత్కరించి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో డీఈవో ఎస్. వెంకటేశ్వర్లు, అదనపు సంచాలకులు శంకర్, సమగ్ర శిక్ష సమన్వయకర్తలు, ఎంఈవోలు, జిల్లా విద్యా సమన్వయ మండలి ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## పెట్రోల్,డీజిల్ ధరల పెంపుతో ప్రజలపై పెనుబారం మోపుతున్న మోడీ సర్కార్

సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా,గంగాదేవి సైదులు,గోశిక కరుణాకర్

చౌటుప్పల్,మే17(ప్రజా ప్రతిభ)

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల మున్సిపాలిటీ కేంద్రంలోని దేశవ్యాప్తంగా,పెట్రోల్,డీజిల్ ధరల పెంపుతూ దేశ ప్రజలు పెనుబారం మోపుతున్న మోడీ సర్కార్ అని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆదివారం రోజున బస్టాండ్ ఎదురుగా పెట్రోల్ బంక్ ఎదురుగా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐదు రాష్ట్రాల ఎన్నికల పూర్తి కాగానే డీజిల్,పెట్రోల్ ధరలను పెంచి ప్రజలను మరోసారి మోసం చేసిందని అన్నారు.డీజిల్,పెట్రోల్ ధరల పెరుగుదల వల్ల అనేక రంగుల పై వ్యతిరేక ప్రభావం చూపుతుందని అన్నారు.నిత్యవసర ధరలు పెరిగి సామాన్యుల పాలిట పిడుగుపాటు అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇరాన్-ఇజ్రాయిల్ యుద్ధానికి సాకుగా చూపి పెట్రోల్ డీజిల్ రేట్లను పెంచడం సామాన్యుల నడ్డి విరిచడమే అని విరుచుకుపడ్డారు.ఎన్నికల ముందు బిజెపి ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల ధరల పెంచమని



పదేపదే ప్రకటించింది.అని గుర్తు చేశారు.ఫలితాలు వచ్చి పది రోజులు దాటగానే మూడు రూపాయల కు పైగా ధరలు పెంచడం ప్రజల నమ్మకాన్ని వంచించడమే అని అన్నారు.కేవలం ఓట్ల కోసం ఎన్నికల కోసం మోడీ అబద్ధాలు చెబుతున్నారని ప్రజలు భావిస్తున్నారని ఇది విశ్వాస ఘూతకం,అవుతుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎండి పాషా,గంగాదేవి సైదులు,గోశిక కరుణాకర్,నాయకులు ఆకుల ధర్మయ్య,బత్తుల దాస్,కొండే శ్రీశైలం,బోయ యాదయ్య,తూర్పునూరు మల్లేశం,కందగట్ల ఆనందు,భావనపల్లి స్వామి,యాట బాలరాజు,సప్పిడి శ్రీనివాస్ రెడ్డి,ఎండి రహీం,మానేశాలయ్య,భీమగొని బాలరాజు,యాట ముత్యాలు,వల్లూరి నరసింహ,తదితరులు పాల్గొనడం జరిగింది...

## బొప్పని రవికుమార్ -దివ్యావాణిలను

# ఆశీర్వదించిన మంత్రి వివేక్

### పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ వేముల వీరేశం, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్

మాడ్గులపల్లి మే17(ప్రజా ప్రతిభ )

మండలంలోని తోపుచర్ల గ్రామానికి చెందిన మాలమహానాడు నల్లగొండ జిల్లా అధ్యక్షులు బొప్పని నగేష్ సోదరుడు బొప్పని రవికుమార్ వివాహం మిర్యాలగూడ మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన సొంత అక్క సామ.పద్మ కూతురు దివ్యావాణి తో ఇటీవల అంగరంగ వైభవంగా జరిపించిన విషయం విదితమే. వీరివివాహ సమయంలో అత్యవసర అధికారిక కార్యక్రమాలు,నిరంతర ప్రభుత్వ బిజీ షెడ్యూల్ ఉన్న కారణంగా రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పనశాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హాజరుకాలేక పోయారు.ఈ నేపథ్యంలో బొప్పని నగేష్ కు ఇచ్చిన మాట ప్రకారం నవ వధూవరులైన బొప్పనిరవి కుమార్ -దివ్యావాణి లను ఆశీర్వదించడాని కి ఆదివారం మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రత్యేకంగా మిర్యాల గూడ నియోజకవర్గం, మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలోని నగేష్ స్వగృహానికి విచ్చేసిన మంత్రి గడ్డం వివేక్,వెంకటస్వామి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీ ర్వదించారు.తోపుచర్ల గ్రామానికి మంత్రి వివేక్ వెంకటస్వామి వస్తున్నారనే సమాచారం మేరకు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, దళిత, అంబేద్కర్,ప్రజా సంఘాల నాయకులు, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న వివేక్ వెంకటస్వామి అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మంత్రి వివేక్ కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రి వివేక్ తో పాటు ప్రభుత్వ చీఫ్ విప్ వేముల వీరేశం,మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లు పాల్గొని నూతన వధూవరులు బొప్పని రవికుమార్- ప్రభుత్వ ఉపాధ్యాయురాలు దివ్యా వాణి లకు శాలువాకప్పి సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపి వీరి వైవాహిక జీవితం నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో,అన్యోన్యంగా కొనసాగాలని ఆశీర్వదించి,అభినందనలు తెలిపారు.ఈకార్యక్రమంలో మాలమహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ముండ్లగిరి కాంతయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు సామ.రాజు, ప్రముఖ అంబేద్కరిస్టులు డా. జాడీ రాజు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు వల్లపుదాస్ సతీష్ కుమార్ ,ఎకుల రాజారావు, మాల మహానాడు జిల్లా



నాయకులు యేకుల సురేష్, మేడ సైదులు తోపుచర్ల మాజీ సర్పంచ్ మంగ యాదగిరి, ఉపసర్పంచ్ వల్లెపు నరేష్,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు గౌని నిరంజన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డా. శ్రీనివాస్ రెడ్డి,షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్, చింతమళ్ళ ఆనంద్ కుమార్, అభినవ్, మీసాల నాగేందర్, రెడ్డిమల్ల రవి, కట్టా శ్రీనివాస్ రెడ్డి, పాస్టర్ వేముల రాము,షేక్ ఖలీల్ పాషా, మంగ అంజి,బొప్పని లక్ష్మయ్య బొజ్జ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. నవ దంపతులను ఆశీర్వదించేందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బొబ్బని నగేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్నికలవాగ్దానాలను విస్మరించిన మంత్రి,ఎమ్మెల్యే

### మూడేళ్లయిన ముందుకు సాగని తోపుచర్ల లిఫ్టుపనులు

### రైతులకు క్షమాపణ చెప్పాలి బిఆర్ఎస్ నేతల డిమాండ్

మాడ్గులపల్లి మే 17(ప్రజా ప్రతిభ )

అమలకు సాధ్యం కానీ అనేక హామీలను, అబద్ధపు ప్రచారం తో అధికారంలోకి వచ్చిన కాంగ్రేస్పాలనలో మూడేళ్లు గడిచిన మాడ్గులపల్లి మండలం తోపుచర్ల లిఫ్టు పనులు ముందుకు సాగడం లేదని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం ఉమ్మడి తోపుచర్ల గ్రామపంచాయతీ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులతో కలిసి 14 ఎత్తిపోత ల పథకం రెండవ బావి వద్ద అసంపూర్తిగా ఉన్న తోపుచర్ల లిఫ్టుపనులనుఆయనపరిశీలించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, మాజీ వైస్ ఎంపిపి జెర్రిపోతుల రాములు గౌడ్ తో కలిసి అయన మాట్లాడుతూ గత మూడున్నర ఎళ్ల క్రితం కెసిఆర్నాయకత్వం లోని బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని వరద కాలువ,డి- 40 కాలువల చివరి ఆయ కట్టు పరిధిలోని తోపుచర్ల, పుచ్చాకాయలగూడెం, గణపతివారిగూడెం, దేవతలబావి గూడెం, బొమ్మకల్లు, తదితర గ్రామాలలోని చెరువులు, కుంటలను నింపి కొత్తగా రెండు వేలఎకరాల భూములనుస్థిరీకరించేందుకు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు కోరిక మేరకు తోపుచర్ల లిఫ్టును మంజూరు చేస్తూ నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. ఆ తర్వాత జరిగిన సాధారణ ఎన్నికలలో అమలకు సాధ్యం కానీ హామీలనుఇచ్చిఅబద్ధపు ప్రచారంతో ప్రజలను మోసగిం చి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ తోపుచర్ల లిఫ్టు పనులు చేపట్టడంలో పూర్తి నిర్లక్ష్యం వహించడంతో లిఫ్టు పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నచందంగాఉన్నాయ న్నారు.అసెంబ్లీఎన్నికల సందర్భంలోఎన్నికలప్రచారంలోపాల్గొన్న నాటి నల్లగొండ ఎంపి నేటి నీటి పారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి ప్రస్తుత మిర్యాలగూడ శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపు తోపుచర్ల తో పాటు జిల్లాలోని అన్ని లిఫ్టులను పూర్తి చేసి చెరువులను నింపి రైతులకు సాగునీరందిస్తామని ఉత్తర ప్రగల్బాలు పలికారన్నారు. ఏడాదిలోపు లిఫ్ట్ పనులు పూర్తి యలేని పక్షంలో రైతులు తమ ను చెట్టుకు కట్టివేయాలని ప్రకటించడం జరిగిందన్నారు.ఎన్నికలు జరిగి మూడేళ్లు గడిచిన ఇప్పటి వరకు తోపుచర్ల లిఫ్టు పనులను పూర్తి చేయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, లను ఎప్పుడు ఎక్కడ ఏ చెట్టుకు కట్టివేయాలో వారిద్దరూ నిర్ణయించు కోవాలన్నారు. అధికారం కోసం కల్ల బొల్లి మాటలు చెప్పిఅధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి మంత్రులు ఎమ్మెల్యే నాయకులు రైతుల పై ఏమాత్రం ప్రేమఉన్న తక్షణమే తోపుచర్ల లిఫ్టు పనులను ప్రారంభించి సకాలంలో పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులను సమీకరించి ఆందోళన చేపట్టి ప్రభుత్వం మెడలు వంచి లిఫ్ట్ పనులను ప్రారంభించి పూర్తి చేయిస్తామని హెచ్చరించారు. అదే విధంగా తోపుచర్ల ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలో గున్ రెడ్డి గూడెం నుండి మంగాపురం వరకు బిటి రోడ్డు నిర్మాణానికి, రూ. 6 కోట్లు,తోపుచర్ల నుంచి మాడ్గులపల్లి రహదారి నిర్మాణానికి రూ. 3 కోట్లు పుచ్చకాయలగూడెం నుండి మండల కేంద్రానికి వెళ్లే రహదారి నిర్మాణానికి రూ. 1 కోటి నిధులు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంజూరు చేసినట్టు స్థానిక నాయకులు పత్రికలలో ప్రకటించి రెండేళ్లు గడిచిన ఇప్పటివరకు రోడ్డు నిర్మాణ పనులకు అతిగతి లేకాపోగా నిధుల మంజూరు జడ లేదని ఆయన ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వహయాం లో మంజూరై న నిధులతో చేపట్టిన పనులను మాత్రమే శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలుచేస్తూ కాలయాపన చేయడం తప్ప మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క పైసా నిధులు తీసుకొచ్చిన పాపాన పోలేదని అయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీత్యాతండ, తోపుచర్ల,గ్రామ పంచాయతీ సర్పంచులు రాయరాపు ఉమారాణి- వెంకన్న, నన్నెబోయిన పార్వతమ్మ - రమేష్,బిఆర్ ఎస్ నాయకులు తంగేళ్ల సీతారాంరెడ్డి,గుర్రం వెంకట్ రెడ్డి, పోతురాజు యాదయ్య, మాడ్గుల చుక్కయ్య, నిమ్మల సీతారాంరెడ్డి, మంచికంటి అమృతరెడ్డి, రమణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రషీద్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు



# ఐకేపీ కేంద్రంలో అక్రమాలు

### బస్తాకు 3 కేజీల ధాన్యం అదనంగా కటింగ్

### చామలోనిబావి కొనుగోలు కేంద్రంలో రైతుల ఆగ్రహంరైతుల నుండి

### సుమారు 9 టన్నుల ధాన్యం అక్రమ వసూలు

### కనీస వసతులు కల్పించడంలో అధికారులు విఫలం

గుర్రంపోడు, మే 17 (ప్రజా ప్రతిభ)

గుర్రంపోడు మండల పరిధిలోని చామలోనిబావి గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ (ధాన్యం కొనుగోలు కేంద్రం) లో రైతుల శ్రమ దోపిడీ జరుగుతోందని, నిబంధనలకు విరుద్ధంగా బస్తాకు మూడు కేజీల ధాన్యాన్ని అదనంగా తీసుకుంటున్నారని స్థానిక రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేంద్రం ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు సుమారు 10 లారీలకు పైగా ధాన్యం లోడ్ లో , తరుగు పేరుతో రైతుల నుండి భారీగా ధాన్యాన్ని లాక్కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామానికి చెందిన రైతులు నర్సిరెడ్డి, మంటిపల్లి శంకరయ్య, ఎస్ కే జాంగిర్, మంటిపల్లి తిరుమల్, మంటుపల్లి ముత్తమ్మ, యాదమ్మ, సింగం రామలింగం, ఎరుకల శంకర్ లతో పాటు పలువురు రైతుల నుండి ఇప్పటివరకు సుమారు 9 టన్నుల ధాన్యాన్ని అక్రమంగా వసూలు చేసినట్లు రైతులు ఆరోపిస్తున్నారు.సౌకర్యాలు శూన్యం.పెరిగిపోతున్న పట్టాల కిరాయిలు కొనుగోలు కేంద్రంలో రైతులకు కనీస వసతులు కల్పించడంలో నిర్వాహకులు, అధికారులు పూర్తిగా విఫలమయ్యారని రైతులు మండిపడుతున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగకపోవడంతో రోజుల తరబడి రైతులు కేంద్రంలోనే పడిగాపులు కాయాల్సి వస్తోందని అన్నారు. ధాన్యం కేంద్రంలోనే ఉండిపోవడంతో తార్పాలిన్ (పట్టాల) కిరాయిలు రోజురోజుకూ అధికమై ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నామని వాపోయారు.కంటికి రెప్పలా కాపాడుకున్న ధాన్యాన్ని అమ్ముకోవడానికి వస్తే ఇటు తరుగు పేరుతో, అటు పట్టాల కిరాయిల పేరుతో తమను నిలువునా దోచుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, చామలోనిబావి ఐకేపీ కేంద్రంలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపించాలని, రైతులకు జరిగిన నష్టాన్ని భర్తీ చేసి న్యాయం జరిగేలా చూడాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.





## ముమ్మరంగా టియూడబ్ల్యూజే సభ్యత్వ నమోదు... షేక్ రసూల్



మాడుగులపల్లి మే 17( ప్రజా ప్రతిభ):

జర్నలిస్టుల వృత్తి నిర్వహణ రోజురోజుకు సంక్లిష్టమవుతున్న దశలో అనేక ఆటుపోట్లను ఎదుర్కోవాల్సి వస్తుంది సమస్యలను పరిష్కరించేందుకు అనివార్యంగా సంఘటితం కావాల్సిన పరిస్థితి ఎదురవుతుంది జర్నలిస్టుల సమస్యలపై సుదీర్ఘకాలంగా పోరాడుతూ అనేక సత్ఫలితాలను, విజయాలను సాధించిన జర్నలిస్టుల సంఘం టియుడబ్ల్యూజే (ఐజేయు) మండల స్థాయి డివిజన్ స్థాయి, జిల్లాస్థాయి , రాష్ట్ర శాఖలో కలుపుకొని జాతీయస్థాయిలో నే అతిపెద్ద సంఘంగా విస్తరించి గ్రామీణ ప్రాంత విలేకరుల అక్రిడేషన్ సౌకర్యం, బస్సు పాసులు, ఇండ్ల స్థలాల కోసం పోరాడుతుంది జర్నలిస్టుల సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనే దిశగా టియుడబ్ల్యూజే (ఐ జె యు) నిరంతరం విలేకరుల పక్షాన పోరాటం చేస్తుంది ఆదివారం నాడు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పలువురు విలేకరులు హాజరై సభ్యత్వాన్ని స్వీకరించారు, ఈ కార్యక్రమంలో పాత్రికేయులు షేక్ రసూల్, దర్శనం రాంబాబు, పోదిల నాగరాజు, షేక్ మౌలాలి వల్లపుదాసు రమేష్, తిరుమలేష్, గంట రవి, బొంగర్ల శ్రీను, బొల్లికొండ సైదులు, రామకృష్ణ, షేక్ అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

### గురువులకు సన్మానం -

### సర్పంచ్ దంపతులకు ఘన సత్కారం






నడిగూడెం, మే 17 (ప్రజా ప్రతిభ):

స్థానిక శ్రీ కొల్లు పాపయ్య చౌదరిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988-89 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. చాలా సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులంతా ఒకేచోట చేరి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందోత్సాహాలతో గడిపారు.

తమకు విద్యాబుద్ధులు నేర్పి జీవితంలో ఉన్నత స్థాయికి చేరేలా మార్గనిర్దేశం చేసిన గురువులు బిక్షం, సీతారామరావు, జగన్మోహన్, యాదగిరిరావు, అనంతరాములు, హాబీబుద్దీన్, పూర్ణచంద్రరావు, లింగారెడ్డి, బాబురావు, విజయలక్ష్మిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ, తమ వద్ద చదివిన విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకుని సమాజానికి సేవలందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.విద్యార్థుల విజయాల్లో గురువుల పాత్రతో పాటు తల్లిదండ్రుల సహకారం కూడా కీలకమని పేర్కొన్నారు.పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, గురువుల ప్రోత్సాహం, తల్లిదండ్రుల ఆశీస్సులతోనే తాము మంచి స్థాయికి ఎదిగామని తెలిపారు. జీవితంలో ఎంత ఉన్నత స్థానంలో ఉన్నా గురువుల సేవలను ఎప్పటికీ మరవలేమన్నారు.

అలాగే తమ సహపాఠి దున్నా శ్రీనివాస్ గ్రామ సర్పంచ్గా ఎన్నిక కావడంతో ఆయనతో పాటు సర్పంచ్ దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గుండు విజయరామారావు, శ్రీరాముల నాగేశ్వరరావు, నాగారపు యజ్ఞనారాయణ, ఆనంద భాస్కర్, మోత్కూరు సత్యనారాయణ, నరసింహారావు, చిలక రమేష్, బీరవల్లి సురేందర్ రెడ్డి, శకుంతల, కొండలమ్మ, మంజుభార్గవి, రాధా, ఉదయమ్మ, బాలాజీ, రాము నాయుడు, దుర్గాచారి, సైదులు, బుస్సా సురేష్, ఇస్మాయిల్, సైదావతి, సాధిక్ అలీ, కోట సత్యనారాయణ, ఉపేందర్, రాధాకృష్ణ, వందనపు రవి, చంద్రశేఖర్, ముజుబూర్, శ్రీనివాస్, గురవయ్య, గురుస్వామి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జాతరను ఐకమత్యంగా జరుపుకోవాలి

### చౌడమ్మ లింగమంతుల స్వామి

### జాతర ఏర్పాట్లను పర్యవేక్షించిన సురేష్ రావు

పెన్ పహాడ్, మే 17(ప్రజా ప్రతిభ):

మండల కేంద్రంలోని యాదవుల కులదైవం శ్రీ చౌడమ్మ లింగమంతుల స్వామి వార్ల జాతర మహోత్సవాన్ని పురస్కరించుకొని జరుగుతున్న ఏర్పాట్లను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు గ్రామ సర్పంచ్ వగ్గు రవితో కలిసి ఆదివారం స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి విచ్చేయుచున్న యాదవ కులస్థులు, పరిసర గ్రామాల ప్రాంతాల భక్తులు, ప్రజలు అమ్మవారిని దర్శించుకుని ఐకమత్యంగా జాతరను జరుపుకోవాలని కోరారు. జాతరకు విచ్చేయుచున్న భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లుగా తెలిపారు. యాదవ కుల పెద్దలు, విద్యుత్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వాహనదారులకు షాక్..

**మళ్లీ పెరిగిన సీఎన్‌జీ ధరలు**

**కేజీ సీఎన్‌జీపై రూ.1 పెంపు**

**రెండు రోజుల్లో రెండోసారి పెరిగిన ధరలు**

**మొత్తంగా రూ.3 అదనపు భారం**

**ఢిల్లీలో కేజీ ధర రూ.80.09**



**న్యూఢిల్లీ:** వాహనదారులపై ఇంధన భారం మరింత పెరిగింది. సీఎన్‌జీ ధరలను కేంద్రం మరోసారి పెంచింది. కేజీకి ఒక రూపాయి చొప్పున పెంచుతూ నిర్ణయం తీసుకుంది. రెండు రోజుల వ్యవధిలో సీఎన్‌జీ ధరలు రెండోసారి పెరిగాయి. శుక్రవారం కూడా కేజీ గ్యాస్‌పై రూ.2 చొప్పున పెంచారు. దీంతో మూడు రోజుల వ్యవధిలో సీఎన్‌జీ వాహనదారులపై రూ.3 అదనపు భారం పడినట్లయింది.

తాజా పెంపుతో దేశ రాజధాని ఢిల్లీలో సీఎన్‌జీ ధర కేజీ రూ.80.09కి చేరింది. నోయిడా–గాజియాబాద్ ప్రాంతంలో ఈ రేటు రూ.88.70గా నమోదైంది. ముంబయిలో రూ.84.09కి, హైదరాబాద్‌లో రూ.100కు చేరింది. పశ్చిమాసియా యుద్ధం, హర్మూజ్ జలసంధిలో ఆంక్షల నేపథ్యంలో గ్యాస్, చమురు ట్యాంకర్లు నిలిచిపోయిన విషయం తెలిసిందే. దీంతో అంతర్జాతీయ ఉత్పత్తి, సరఫరా దెబ్బతిన్నాయి. దీంతో ఇంధన కొరత ఏర్పడింది. దీంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు పెరిగాయి. ఫలితంగా దేశీయంగానూ ధరల పెంపు అనివార్యమైంది.

### అప్పుడు మ్యాగీ.. ఇప్పుడు కిట్‌క్యాట్..

## నెస్లేకు మనదే పెద్ద మార్కెట్




**న్యూఢిల్లీ:** నెస్లేకు చెందిన చాక్లెట్ కోటెడ్ వేఫర్ బార్ కిట్‌క్యాట్‌కు భారత్ అతిపెద్ద మార్కెట్‌గా అవతరించింది. గడిచిన రెండు మూడేళ్లుగా రెండో అతిపెద్ద మార్కెట్‌గా ఉన్న భారత్.. తాజాగా మొదటి స్థానానికి చేరింది. అంటే 85 దేశాల్లో ఈ చాక్లెట్ అమ్ముడవుతుండగా.. అత్యధికంగా విక్రయమయ్యేది మాత్రం మన దేశంలోనే అన్నమాట. వినియోగదారుల నుంచి డిమాండ్, చాక్లెట్‌లో కొత్త ఆవిష్కరణలు, మార్కెటింగ్‌పై పెద్దమొత్తంలో ఖర్చు చేయడం వంటివి ఇందుకు దోహదం చేశాయని నెస్లే తెలిపింది.

గడిచిన కొన్నేళ్లుగా నెస్లే కిట్‌క్యాట్‌కు దేశీయంగా మార్కెట్ వాటా క్రమంగా పెరుగుతూ వస్తోందని నెస్లే ఇండియా ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ మనీశ్ తివారీ అన్నారు. నెస్లే విక్రయించే మ్యాగీకి ఇప్పటికే భారత్ అతిపెద్ద మార్కెట్ కాగా.. ఇప్పుడు కిట్‌క్యాట్ కూడా ఆ జాబితాలో చేరింది. దశాబ్దం క్రితం కిట్‌క్యాట్ మార్కెట్ పరంగా భారత్ పదో స్థానంలో ఉండేది. నెస్లేకు వచ్చే ఆదాయంలో కిట్‌క్యాట్ నుంచి పెద్ద మొత్తంలో ఆదాయం సమకూరుతోంది. అటు విలువ పరంగా, సంఖ్యా పరంగా రెండంకెల వృద్ధి నమోదు చేస్తోందని తివారీ పేర్కొన్నారు. భారత్ తర్వాత జపాన్, బ్రెజిల్, యూరప్ కిట్‌క్యాట్‌కు అతిపెద్ద మార్కెట్‌గా ఉన్నాయని కంపెనీ తెలిపింది.

కిట్‌క్యాట్ సెలబ్రేక్, కిట్‌క్యాట్ పాప్స్ వంటి ప్యాక్స్‌తో గిఫ్టింగ్ సెగ్మెంట్‌లోకి అడుగుపెట్టామని నెస్లే ఇండియా డైరెక్టర్ జగదీశన్ గోపీ చందర్ ఈ సందర్భంగా తెలిపారు. కిట్‌క్యాట్ డిలైట్స్ పేరుతో ప్రీమియం సెగ్మెంట్‌లోకీ ఎంట్రీ ఇవ్వడం కలిసొచ్చిందని తెలిపారు. ప్రకటన వ్యయం పెంచడం, డిస్‌ప్లే వినియోగించే కమర్షియల్ గ్లాస్ డోర్ రిఫ్రిజిరేటర్ల ప్రోగ్రామ్ కూడా కిట్‌క్యాట్ వృద్ధికి దోహదం చేసినట్లు పేర్కొన్నారు. మరోవైపు ఏటా మ్యాగీ 5 బిలియన్ సర్వ్‌లు విక్రయమవుతున్నట్లు కంపెనీ తెలిపింది. 1930లో కిట్‌క్యాట్‌ను బ్రిటిషన్ కంపెనీ రౌన్‌ట్రీ స్థాపించగా.. 1988లో నెస్లే దాన్ని కొనుగోలు చేసింది.

## ఆరేళ్ల తర్వాత లాభాల్లోకి వొడాఫోన్ ఐడియా




**న్యూఢిల్లీ:** అప్పుల్లో ఉన్న వొడాఫోన్ ఐడియా ఆరేళ్లలోనే తొలిసారిగా లాభాన్ని నమోదు చేసింది. 2025–26 మార్చి త్రైమాసికంలో రూ.51,970 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని ఆర్జించింది. ముఖ్యంగా సర్దుబాటు చేసిన స్థూల ఆదాయాల(ఏజీఆర్) బకాయిల విషయంలో ప్రభుత్వం ఊరటనివ్వడంతో ఇది సాధ్యమైంది. ఏడాది కిందట ఇదే మూడు నెలల కాలంలో కంపెనీకి రూ.7,176 కోట్ల నికర నష్టం వాటిల్లిన విషయం తెలిసిందే. 'డిసెంబరు 31, 2025 నాటికి ఉన్న రూ.80,502 కోట్ల బకాయి కాస్తా, రూ.24,880 కోట్లుగా సవరణకు గురికావడంతో రూ.55,622 కోట్ల(తిరిగి మదింపు చేసిన మొత్తం ప్రభావం కలిపి) అంతరానికి తోడు, ఇతర సంబంధిత కేటాయింపుల ప్రభావం లాభనష్ట ఖాతాలో కనిపించింద'ని కంపెనీ ఎక్స్ఛేంజీలకిచ్చిన సమాచారంలో తెలిపింది. ఇదే సమయంలో కంపెనీ ఆదాయం 3% పెరిగి రూ.11,229 కోట్ల నుంచి రూ.11,332 కోట్లకు చేరుకుంది.

పూర్తి ఏడాదిలోనూ లాభాలే: ఏజీఆర్ బకాయిల తగ్గింపుతో మార్చి త్రైమాసికానికే కాదు, పూర్తి ఏడాదికి సైతం లాభాల్లో ఉన్న కంపెనీగా వొడాఫోన్ ఐడియా మారింది. 2025–26కు రూ.34,552 కోట్ల వార్షిక లాభాన్ని కంపెనీ ప్రకటించింది. అంతక్రితం ఏడాది రూ.27,384 కోట్ల నష్టం ఉంది. ఇక ఆదాయం సైతం 3% వృద్ధి చెంది రూ.43,454 కోట్ల నుంచి రూ.44,782 కోట్లకు పెరిగింది.

# రాజస్థాన్‌కు షాకిచ్చిన ఢిల్లీ..

**ప్లే ఆఫ్స్ ఆశలు సజీవం..!**



**న్యూఢిల్లీ:** ప్లే ఆఫ్స్ రేసుకు ఆమడ దూరంలో నిలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ ఐదో స్థానంలోని రాజస్థాన్ రాయల్స్‌కు షాకిచ్చింది. భారీ ఛేదనలో ఓపెనర్లు కేఎల్ రాహుల్(56), పొరెల్(51).. శతక భాగస్వామ్యంతో గెలుపు పునాది వేశారు. కానీ టపటపా మూడు వికెట్లు పడడంతో రాజస్థాన్ పోటీలోకి వచ్చింది. కానీ అక్షర్ పటేల్ (34 నాటౌట్) కెప్టెన్ ఇన్నింగ్స్‌కు ఇంప్యాక్ట్ సబ్ అశుతోష్(18 నాటౌట్) మెరుపులు తోడవ్వగా ఢిల్లీ 5 వికెట్లతో గెలుపొంది ఆశలు సజీవంగా ఉంచుకుంది.

పంతొమ్మిదో సీజన్ ప్లే ఆఫ్స్ రేసులోని జట్లకు వరసగా షాక్‌లు తగులుతున్నాయి. చావోరేవో పోరులో రాజస్థాన్‌ను 193కే నిలువరించిన ఢిల్లీకి ఓపెనర్లు కేఎల్ రాహుల్(56), అభిషేక్ పొరెల్(51) అదిరే ఆరంభమిచ్చారు. పట్టుదలగా ఆడిన ఈ ఇద్దరూ రాజస్థాన్ బౌలర్లకు అవకాశమివ్వకుండా బౌండరీలతో లక్ష్యాన్ని కరిగించారు. పవర్ ప్లేలో కొట్టిన ఈ ద్వయం శతక భాగస్వామ్యంతో ఢిల్లీని గెలుపు దిశగా నడిపింది. పదో ఓవర్ తర్వాత పొరెల్ ఔటైనా.. సహిల్ పరాఖ్(9) తోడుగా రాహుల్ ఇన్నింగ్స్ నిర్మించాడు. పరాఖ్‌ను ఔట్ చేసి ఈ జోడీని విడదీశాడు అర్చర్.

క్రీజునంటుకున్న రాహుల్‌ను శనక బౌల్డ్ చేయడంతో రాజస్థాన్ ఆశలు చిగురించాయి. ఢిల్లీకి మరో ఝలికిస్తూ స్టబ్స్(4)ను వెనక్కి పంపాడు ఆర్చర్. డేంజరస్ మిల్లర్(9)ను బ్రిజేశ్ ఔట్ చేయగా.. అక్షర్ పటేల్(34 నాటౌట్) సిక్సర్ కొట్టగా చివరి ఓవర్లో 7 రన్స్ ఢిల్లీకి అవసరం కాగా.. ఉత్కంఠ నెలకొంది. ఇంప్యాక్ట్ సబ్ అశుతోష్ (18 నాటౌట్) తొలి బంతికే బౌండరీ, సిక్సర్‌తో ఢిల్లీకి 5 వికెట్ల విజయాన్ని, కీలకమైన రెండు పాయింట్లను కట్టబెట్టాడు.

**జురెల్, వైభవ్ మెరుపులు**

గెలవక తప్పని మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ భారీ స్కోర్ అవకాశాన్ని చేజార్చుకుంది. ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ(46) మెరుపు ఆరంభాన్నిచ్చాడు. యశస్వీ(12) త్వరగానే ఔటైనా.. ధ్రువ్ జురెల్(53) జతగా చెలరేగిన వైభవ్.. మిచెల్ స్టార్క్(4–40), ఎంగిడి(2–24) వంటి సీనియర్ పేసర్లకు షాకిస్తూ సిక్సర్లతో అలరించాడు. అతడి విధ్వంసంతో పవర్ ప్లేలోనే రాజస్థాన్ వికెట్ నష్టానికి 75 రన్స్ చేసింది. హాఫ్ సెంచరీ ముందు వైభవ్ ఔటైనా.. జురెల్, రియాన్ పరాగ్(51) దూకుడుగా ఆడి స్కోర్ బోర్డును ఉరికించారు. కానీ, స్టార్క్ మిడిల్ ఓవర్లలో దెబ్బకొట్టాడు. 15వ ఓవర్లో వరస బంతుల్లో పరాగ్, ఫెరీరా(0)ను.. ఐదో బంతికి రవి సింగ్(4)ను పెవిలియన్ చేర్చడంతో రాజస్థాన్ స్కోర్ వేగం తగ్గింది. డెత్ ఓవర్లలో ఎంగిడి, స్టార్క్‌లు పొదుపుగా బౌలింగ్ చేయడంతో రాజస్థాన్ బ్యాటర్లకు దంచేసే అవకాశమే రాలేదు. ఫలితంగా చివరి 36 బంతుల్లో 6 వికెట్లు కోల్పోయి కేవలం 33 పరుగులే చేసింది.

### టీ20 క్రికెట్‌లో సాయి సుదర్శన్

## ప్రపంచ రికార్డు..

**గేల్, కాన్వే వెనక్కి!**

**టీ20ల్లో అత్యంత వేగంగా 3000 పరుగులు చేసిన ఆటగాడిగా సాయి సుదర్శన్**

**కేవలం 78 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ ఘనత సాధించి షాన్ మార్ష్ రికార్డు బ్రేక్**

**గుజరాత్ తరఫున వరుసగా నాలుగు అర్ధశతకాలు చేసిన తొలి క్రికెటర్**

**ఐపీఎల్ 2026లో 554 పరుగులతో ఆరెంజ్ క్యాప్ హోల్డర్‌గా సాయి**



**కోల్‌కతా:** యువ సంచలనం, గుజరాత్ టైటాన్స్ ఓపెనర్ సాయి సుదర్శన్ తన అద్భుత ఫామ్‌ను కొనసాగిస్తూ సరికొత్త చరిత్ర సృష్టించాడు. శనివారం కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అద్భుత అర్ధశతకంతో మెరిసిన అతడు టీ20 ఫార్మాట్‌లో అత్యంత వేగంగా 3000 పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. ఈ క్రమంలో షాన్ మార్ష్, క్రిస్ గేల్ వంటి దిగ్గజాలను వెనక్కి నెట్టాడు.

ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో సాయి సుదర్శన్ కేవలం 78 ఇన్నింగ్స్‌ల్లోనే 3000 పరుగుల మైలురాయిని చేరుకున్నాడు. ఇప్పటివరకు ఈ రికార్డు ఆస్ట్రేలియా బ్యాటర్ షాన్ మార్ష్ పేరిట ఉండేది. మార్ష్ 85 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఘనత సాధించాడు. సాయి సుదర్శన్.. డెవాన్ కాన్వే (86), డార్సీ షార్ట్ (86), యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ (87) కంటే వేగంగా ఈ మైలురాయిని అందుకోవడం విశేషం.

ఇదే మ్యాచ్‌లో సాయి సుదర్శన్ మరో అరుదైన ఘనతను కూడా తన ఖాతాలో వేసుకున్నాడు. కేకేఆర్‌పై 28 బంతుల్లో 53 పరుగులతో అజేయంగా నిలిచిన అతను, గుజరాత్ టైటాన్స్ తరఫున వరుసగా నాలుగో అర్ధశతకం నమోదు చేశాడు. ఫ్రాంచైజీ చరిత్రలో ఇప్పటివరకు ఏ ఆటగాడు ఈ ఘనత సాధించలేదు.

## ఐపీఎల్‌లో మహమ్మద్ సిరాజ్ అరుదైన ఘనత

**టీ20 క్రికెట్‌లో 200 వికెట్ల మైలురాయిని అందుకున్న సిరాజ్**

**కేకేఆర్‌తో మ్యాచ్‌లో రహానెను ఔట్ చేసి రికార్డ్**

**ఈ ఘనత సాధించిన 21వ భారత బౌలర్‌గా హైదరాబాదీ పేసర్**



**న్యూఢిల్లీ:** గుజరాత్ టైటాన్స్ స్టార్ పేసర్, హైదరాబాదీ ఆటగాడు మహమ్మద్ సిరాజ్ తన కెరీర్‌లో ఓ అరుదైన మైలురాయిని అందుకున్నాడు. శనివారం కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్)తో జరిగిన మ్యాచ్‌లో టీ20 ఫార్మాట్‌లో 200 వికెట్లను పూర్తి చేసుకున్నాడు. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఈ ఘనత సాధించాడు.

కేకేఆర్ ఇన్నింగ్స్ ఐదో ఓవర్‌లో కెప్టెన్ అజింక్యా రహానెను ఔట్ చేయడం ద్వారా సిరాజ్ ఈ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. సిరాజ్ విసిరిన అద్భుతమైన ఇన్‌స్వింగర్‌కు రహానె (14) డిఫెన్స్ ఛేదించుకుని బంతి వికెట్లను గిరాటేసింది. ఈ వికెట్‌తో టీ20ల్లో 200 వికెట్లు పడగొట్టిన 21వ భారత బౌలర్‌గా సిరాజ్ నిలిచాడు. తన 174వ టీ20 మ్యాచ్‌లో ఈ మైలురాయిని చేరుకున్న సిరాజ్ ఐపీఎల్‌లో ఇప్పటివరకు 121 మ్యాచ్‌లలో 123 వికెట్లు పడగొట్టాడు.

అయితే, సిరాజ్ వ్యక్తిగత రికార్డు సాధించిన ఈ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ బౌలర్లు మాత్రం పూర్తిగా తేలిపోయారు. తొలుత బ్యాటింగ్ చేసిన కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 247 పరుగుల భారీ స్కోరు చేసింది. ఓపెనర్ ఫిన్ అలెన్ (93) విధ్వంసకర ఇన్నింగ్స్‌తో చెలరేగాడు. కేవలం 35 బంతుల్లో 4 ఫోర్లు, 10 సిక్సర్లతో గుజరాత్ బౌలింగ్‌ను తుత్తునియలు చేశాడు. అతడికి అండగా అంగ్‌క్రిష్ రఘువంశీ (82 నాటౌట్), కామెరాన్ గ్రీన్ (52 నాటౌట్) మెరుపు అర్ధశతకాలతో రాణించారు.

గుజరాత్ ఫీల్డర్లు రెండుసార్లు క్యాచ్‌లు వదిలిపెట్టడంతో అలెన్ మరింత రెచ్చిపోయాడు. రహానె ఔటయ్యాక, అలెన్–రఘువంశీ రెండో వికెట్‌కు 95 పరుగులు జోడించగా, ఆ తర్వాత రఘువంశీ–గ్రీన్ అజేయంగా మూడో వికెట్‌కు 108 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి కేకేఆర్‌కు భారీ స్కోరును అందించారు.

# ఐపీఎల్ ప్లే ఆఫ్స్‌లోకి దూసుకెళ్లిన ఆర్‌సీబీ..

**పంజాబ్‌పై ఘన విజయం**

**పంజాబ్ కింగ్స్‌పై 23 పరుగుల తేడాతో గెలిచిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు**

**ఈ విజయంతో ఐపీఎల్ 2026 ప్లే ఆఫ్స్‌కు చేరిన తొలి జట్టుగా ఆర్‌సీబీ ఘనత**

**అర్ధ సెంచరీలతో రాణించిన వెంకటేశ్ అయ్యర్, విరాట్ కోహ్లీ**

**పంజాబ్ తరఫున శశాంక్ సింగ్ మెరుపు హాఫ్ సెంచరీ చేసినా ఫలితం శూన్యం**

**బెంగళూరు విజయంలో కీలకపాత్ర పోషించిన రసిఖ్ సలామ్ దార్**



**ధర్మశాల:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) అద్భుత ప్రదర్శనను కొనసాగిస్తూ ప్లే ఆఫ్స్‌లోకి అడుగుపెట్టింది. ఆదివారం ధర్మశాల వేదికగా పంజాబ్ కింగ్స్‌తో జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో ఆర్‌సీబీ 23 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ విజయంతో, ఈ సీజన్‌లో ప్లే ఆఫ్స్ బెర్తును ఖాయం చేసుకున్న తొలి జట్టుగా ఆర్‌సీబీ నిలిచింది. తొలుత బ్యాటింగ్‌లో వెంకటేశ్ అయ్యర్, విరాట్ కోహ్లీ అర్ధ సెంచరీలతో చెలరేగగా, అనంతరం బౌలర్లు రాణించడంతో బెంగళూరు ఖాతాలో మరో గెలుపు చేరింది. శశాంక్ సింగ్ వీరోచిత పోరాటం చేసినా పంజాబ్‌కు ఓటమి తప్పలేదు.

223 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్ కింగ్స్‌కు ఆరంభంలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. భువనేశ్వర్ కుమార్ ధాటికి ప్రియాన్ష్ ఆర్య (0), ప్రభ్‌సిమ్రాన్ సింగ్ (2) పెవిలియన్ చేరారు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (1) కూడా విఫలమవడంతో పంజాబ్ 19 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో కూపర్ కనోలీ (37), సూర్యాంశ్ షెడ్గే (35), మార్కస్ స్టొయినిస్ (37) ఫర్వాలేదనిపించారు.


అయితే, అసలు సంచలనం శశాంక్ సింగ్ రూపంలో వచ్చింది. కేవలం 27 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సర్లతో 56 పరుగులు చేసిన శశాంక్, ఒకానొక దశలో పంజాబ్‌కు విజయంపై ఆశలు రేపాడు. కానీ, కీలక సమయంలో రసిఖ్ సలామ్ దార్ అతన్ని ఔట్ చేయడంతో మ్యాచ్ మలుపు తిరిగింది. చివరికి పంజాబ్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 199 పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలైంది. ఆర్‌సీబీ బౌలర్లలో రసిఖ్ సలామ్ దార్ 3 వికెట్లతో చెలరేగగా, భువనేశ్వర్ కుమార్ రెండు వికెట్లు పడగొట్టాడు.

అంతకుముందు, టాస్ గెలిచిన పంజాబ్ కింగ్స్ ఫీల్డింగ్ ఎంచుకోగా, ఆర్‌సీబీ బ్యాటింగ్‌కు దిగింది. ఆరంభంలోనే జాకబ్ బెథెల్ (11) వికెట్ కోల్పోయినా, కెప్టెన్ విరాట్ కోహ్లీ (37 బంతుల్లో 58; 4 ఫోర్లు, 3 సిక్సులు), దేవదత్ పడిక్కల్ (25 బంతుల్లో 45; 4 ఫోర్లు, 3 సిక్సులు) అద్భుతమైన భాగస్వామ్యంతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. వెంకటేశ్ అయ్యర్ అసలు సిసలు విధ్వంసం సృష్టించాడు. కేవలం 40 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్సర్లతో అజేయంగా 73 పరుగులు చేశాడు. చివర్లో టిమ్ డేవిడ్ (12 బంతుల్లో 28) కూడా మెరుపులు మెరిపించడంతో ఆర్‌సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 222 పరుగుల భారీ స్కోరు సాధించింది.

## 'పెద్ది' ట్రైలర్‌కు కౌంట్‌డౌన్ ప్రారంభం..

### స్పెషల్ అప్‌డేట్ ఇచ్చిన రామ్ చరణ్

**టాకీస్:** మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, యంగ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం పెద్దిపై అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. దర్శకుడు బుచ్చిబాబు సన తెరకెక్కిస్తున్న ఈ స్పోర్ట్స్ డ్రామా చిత్రం ఇప్పటికే ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తిని సృష్టించింది. విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్, పాటలు సినిమాపై భారీ హైప్ తీసుకొచ్చాయి. ఇప్పుడు అభిమానులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న అంశం పెద్ది ట్రైలర్. ఈ ట్రైలర్ విడుదల కోసం సినీ అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్న సమయంలో చిత్రబృందం మరో భారీ అప్డేట్ ఇచ్చింది. ఇప్పటికే ముంబైలో ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించనున్నట్లు ప్రకటించిన మేకర్స్, తాజాగా ఈ ఈవెంట్‌కు సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడించారు.



ఈ సందర్భంగా రామ్ చరణ్ స్వయంగా ఓ ప్రత్యేక గ్లింప్స్ ద్వారా అభిమానుల్లో మరింత ఉత్సాహం నింపారు. "ఇప్పటివరకు మీరు పాటలు, గ్లింప్స్ చూశారు.. ఇక ఇప్పుడు అసలు బ్లాస్ట్ చూడబోతున్నారు" అంటూ అభిమానుల్లో ఆసక్తిని పెంచేలా రామ్ చరణ్ సందేశం ఇచ్చారు. ఈ మాటలతో సోషల్ మీడియాలో పెద్ది ట్రైలర్‌పై చర్చలు మరింత పెరిగిపోయాయి. ముంబైలోని జియో వరల్డ్ డ్రైవ్ వేదికగా ఈ గ్రాండ్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరగనుంది. మధ్యాహ్నం 3 గంటల నుంచి కార్యక్రమం ప్రారంభం కానున్నట్లు సమాచారం. భారీ స్థాయిలో అభిమానులు, సినీ ప్రముఖులు పాల్గొనే అవకాశమున్న ఈ ఈవెంట్‌పై ఇప్పుడు ప్రత్యేక ఆసక్తి నెలకొంది.

స్పోర్ట్స్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో రామ్ చరణ్ పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉండబోతుందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్‌లో గ్రామీణ నేపథ్యంలో కనిపించిన చరణ్ లుక్ అభిమానులను ఆకట్టుకుంది. ఇక ఈ చిత్రానికి ఆస్కార్ విజేత సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఆయన అందించిన పాటలకు ఇప్పటికే మంచి స్పందన లభించింది. అలాగే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కూడా సినిమాకు ప్రత్యేక బలంగా నిలుస్తుందని చిత్రబృందం భావిస్తోంది. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ నిర్మిస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న పెద్ది జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ట్రైలర్ విడుదలతో సినిమా అంచనాలు మరింత పెరుగుతాయా? అభిమానులు ఆశిస్తున్న స్థాయిలో ఈ ట్రైలర్ ఉండబోతుందా? అన్న ఆసక్తి ఇప్పుడు అందరిలో కనిపిస్తోంది.

## ఇండస్ట్రీలో నిలబెట్టేది కేవలం ఒకరి టాలెంట్, నటన, పనితీరు మాత్రమే..

### హీరోయిన్ ఆనంది



టాకీస్: సినీ పరిశ్రమలో కెరీర్, వివాహం అనే అంశాలపై ఉన్న సాధారణ అపోహలను హీరోయిన్ ఆనంది తన వ్యక్తిగత జీవితం ద్వారా సవాలు చేశారు. మహానటి వంటి చిత్రాల్లో కూడా నటీమణులు పెళ్లి చేసుకుంటే కెరీర్ దెబ్బతింటుందనే డైలాగులు ఉన్నాయని, అలాంటి అభిప్రాయాలు ఇప్పటికీ చాలామందిలో ఉన్నాయని ఆమె ప్రస్తావించారు. చాలామంది హీరోయిన్లు 35-38 ఏళ్ల తర్వాత వివాహం చేసుకుంటుండగా, కొందరు అసలు పెళ్లి చేసుకోకుండా ఉన్నారని చెప్పారు. అయితే, ఆనంది మాత్రం కేవలం 23 ఏళ్ల వయసులోనే వివాహం చేసుకుని, కెరీర్‌లో విజయాన్ని కొనసాగించి, పెళ్లి, పిల్లలకు, ప్రతిభకు సంబంధం లేదని నిరూపించారు. ఆమె దృష్టిలో, ఇండస్ట్రీలో నిలబెట్టేది కేవలం ఒకరి టాలెంట్, నటన, పనితీరు మాత్రమే. తన వివాహం గురించి మాట్లాడుతూ, అది తన తల్లిదండ్రులు, తన నిర్ణయం రెండింటి ఫలితమేనని ఆనంది వెల్లడించారు. తన తల్లిదండ్రులు పెళ్లికి సరైన సమయం అని భావించారని, తనకు తన భర్త సరైన భాగస్వామి అనిపించారని ఆమె పేర్కొన్నారు. కోవిడ్ సమయంలో తనకు అన్నీ మంచే జరిగాయని, ఆ సమయం మైండ్‌సెట్‌లను మార్చిందని ఆమె వివరించారు. ఆనంది ఒక స్టార్ హీరోను వివాహం చేసుకుంటారని చాలామంది భావించగా, ఆమె ఒక మెరైన్ ఇంజనీర్‌ను వివాహం చేసుకుని అందరినీ ఆశ్చర్యపరిచారు.

తన భర్త పుస్తకాలు ఎక్కువగా చదువుతారని, ఆయన వ్యక్తిత్వం తనకు చాలా ఆసక్తికరంగా అనిపించిందని ఆనంది తెలిపారు. సెట్‌లో ఆయనతో తన పరిచయం మొదలైందని, ఆయన తన డైరెక్టర్ భార్య తమ్ముడని వివరించారు. పనికి గ్యాప్ ఉన్నప్పుడు ఆయన ప్రొడక్షన్, కెమెరా వర్క్ వంటి విషయాల్లో సెట్‌లో సహాయపడేవారని చెప్పారు. అయితే, పుస్తకాలు చదవడం చూసి ప్రేమలో పడలేదని, ఫ్లైట్‌లో ప్రయాణిస్తున్నప్పుడు క్విజ్ గేమ్స్ ఆడుతూ తమ పరిచయం బలపడిందని తెలిపారు ఆనంది.

50 రోజుల పాటు సెట్‌లో ఆయన్ని గమనించిన తర్వాత, తమ తల్లిదండ్రులు కూడా ఇష్టపడటంతో వివాహం కుదిరిందని, ఇది ఒక మెంట్ టు బీ సంబంధమని ఆనంది పేర్కొన్నారు. తమది పెద్ద ప్రేమకథ కాదని, నేరుగా పెళ్లి ప్రపోజల్ వచ్చిందని ఆమె స్పష్టం చేశారు. తాను బిలియనీర్లు లేదా మిలియనీర్లను కోరుకోలేదని, బంగ్లాలు, కార్లు తాను స్వయంగా సంపాదించుకోగలనని ఆనంది అన్నారు.

## వెంకటేశ్ - త్రివిక్రమ్ సినిమాలో స్పెషల్ సర్‌ప్రైజ్..

### పాత హిట్ పాటకు రీమిక్స్ ప్లాన్!

**టాకీస్:** టాలీవుడ్‌లో ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న క్రేజీ కాంబినేషన్లలో హీరో వెంకటేష్– దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్ కూడా ఒకటి. ఈ ఇద్దరి కలయికలో తెరకెక్కుతున్న తాజా చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. కుటుంబ కథా నేపథ్యంతో రూపొందుతున్న ఈ చిత్రంలో వినోదంతో పాటు భావోద్వేగాలు, యాక్షన్ అంశాలు కూడా ప్రధాన ఆకర్షణగా ఉ ఒడనున్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాలో ప్రేక్షకులకు ప్రత్యేకమైన సర్‌ప్రైజ్ ఇవ్వడానికి చిత్రబృందం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. వెంకటేశ్ గతంలో నటించిన ఓ హిట్ సినిమాలోని పాపులర్ పాటను కొత్తగా రీమిక్స్ చేసి ఈ సినిమాలో ఉపయోగించే ఆలోచనలో ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. అయితే ఏ పాటను ఎంపిక చేశారన్న విషయంపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు.




సాధారణంగా త్రివిక్రమ్ తన సినిమాల్లో సంగీతం, సంభాషణలు, వినోదం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. ముఖ్యంగా పాత క్లాసిక్ అంశాలను కొత్త తరానికి తగ్గట్టుగా అందించడంలో ఆయనకు ప్రత్యేక శైలి ఉంది. దీంతో వెంకటేశ్ పాత సినిమా పాటను కొత్తగా ఎలా చూపిస్తారనే ఆసక్తి అభిమానుల్లో పెరుగుతోంది. ఇక ఈ సినిమా కేవలం కుటుంబ కథతో మాత్రమే కాకుండా పూర్తి స్థాయి వినోదాత్మక చిత్రంగా రూపొందనున్నట్లు తెలుస్తోంది. యాక్షన్ సన్నివేశాలతో పాటు ప్రేక్షకులను నవ్వించే కామెడీ ట్రాక్ కూడా కీలకంగా ఉండబోతున్నట్లు సమాచారం. ముఖ్యంగా వెంకటేశ్ కామెడీ టైమింగ్‌కు త్రివిక్రమ్ రచన జతకావడంతో మరోసారి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ రూపుదిద్దుకోనుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

త్రివిక్రమ్ నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు సమాచారం. ప్రీ–ప్రొడక్షన్ నుంచి ప్రతి అంశాన్ని జాగ్రత్తగా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం షూటింగ్ పూర్తి చేసి వేసవి సీజన్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్రబృందం లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. కాగా, వెంకటేశ్ -- త్రివిక్రమ్ అనుబంధం కొత్తది కాదు. గతంలో నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి వంటి చిత్రాలకు త్రివిక్రమ్ రచయితగా పని చేశారు. ఆ సినిమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇప్పుడు చాలా సంవత్సరాల తర్వాత వీరిద్దరూ నేరుగా హీరో -- దర్శకుడిగా కలిసి పనిచేస్తుండటంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది.

## దేశాన్ని కుదిపేసిన 'హాథ్రస్' ఘటనపై డాక్యు-సిరీస్..

### ట్రైలర్ విడుదల!

టాకీస్: దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన హాథ్రస్ ఘటన ఆధారంగా రూపొందిన హిందీ డాక్యు-సిరీస్ 'హాథ్రస్' అధికారిక ట్రైలర్ ప్రముఖ ఓటీటీ వేదిక జీ5లో విడుదలైంది. సమాజంలో ఎంతో చర్చకు దారితీసిన ఈ వివాదమైన అంశాన్ని, దాని వెనుక ఉన్న నిజాలను, బాధితురాలికి జరిగిన అన్యాయాన్ని ఈ డాక్యు-సిరీస్ ద్వారా కళ్లకు కట్టినట్లు చూపించబోతున్నట్లు తెలుస్తుంది. 2020 సెప్టెంబరులో ఉత్తరప్రదేశ్‌లోని హాథ్రస్ జిల్లాలో జరిగిన అత్యంత అమానవీయమైన అత్యాచార ఉదంతం ఆధారంగా ఈ సిరీస్ తెరకెక్కింది. నాటి భయానక పరిస్థితులను, ఆ తర్వాత జరిగిన పరిణామాలను ఈ ట్రైలర్‌లో ఎంతో హృదయవిదారకంగా చూపించారు. వాస్తవ సంఘటనల ఆధారంగా ఎంతో నిజాయితీతో కూడిన పరిశోధనాత్మక శైలిలో రూపొందిన ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం వీక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. యథార్థ గాథలను, ఇన్వెస్టిగేటివ్ కథనాలను ఇష్టపడే ప్రేక్షకులకు ఈ సిరీస్ ఒక సరికొత్త అనుభూతిని ఇస్తుందని మేకర్స్ పేర్కొంటున్నారు.



ఈ కథనానికి నేపథ్యమైన హాథ్రస్ ఘోరం 2020 సెప్టెంబర్ 14న జరిగింది. హాథ్రాస్ జిల్లాలోని ఒక గ్రామంలో 19 ఏళ్ల దళిత యువతిపై నలుగురు దుర్మార్గులు క్రూరంగా అత్యాచారం చేసి, శారీరకంగా తీవ్రంగా హింసించారు. నిందితుల దాడిలో వెన్నెముక విరిగిపోయి, నాలుకకు తీవ్ర గాయాలైన ఆ బాధితురాలు ఢిల్లీలోని ఆసుపత్రిలో ప్రాణాల కోసం పోరాడి సెప్టెంబర్ 29న కన్నుమూసింది. అయితే ఆ తర్వాత బాధితురాలి మృతదేహాన్ని అర్ధరాత్రి వేళ కుటుంబ సభ్యుల అనుమతి లేకుండా, వారిని గదిలో బంధించి పోలీసులే బలవంతంగా అంత్యక్రియలు నిర్వహించడం దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహానికి, నిరసనలకు దారితీసింది. ప్రజల నుంచి పెద్ద ఎత్తున ఒత్తిడి రావడంతో ఈ కేసు విచారణను ప్రభుత్వం సీబీఐకి అప్పగించింది. ఆ తర్వాత ప్రత్యేక కోర్టు ఈ కేసులో ప్రధాన నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష విధించగా, మిగిలిన ముగ్గురిని ఆధారాలు లేకపోవడంతో విడుదల చేసింది. భారతదేశంలో మహిళల భద్రత, కుల వివక్ష మరియు పోలీసుల వైఫల్యాలపై తీవ్రమైన చర్చను లేవనెత్తిన ఈ దురదృష్టకర సంఘటనకు సంబంధించిన పూర్తి నిజాలను నిశ్శితంగా విశ్లేషిస్తూ రూపొందించిన ఈ సంచలనాత్మక డాక్యు-సిరీస్ ప్రస్తుతం జీ5 ఓటీటీ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది.

## హల్దీ వేడుకల్లో మెరిసిపోయిన మెహరీన్..





**టాకీస్:** టాలీవుడ్ ప్రేక్షకులకు తన అందం, నటనతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న హీరోయిన్ మెహరీన్ కౌర్ పిర్జాదా ఇటీవల తన పెళ్లి వార్తతో అభిమానులను ఆశ్చర్యానికి గురి చేసింది. గత కొంతకాలంగా తన వ్యక్తిగత జీవితాన్ని గోప్యంగా ఉంచిన ఆమె, ఏప్రిల్ నెలలో అర్ష్ ఔలఖ్‌తో తన వివాహం జరిగిన విషయాన్ని సోషల్ మీడియా వేదికగా అధికారికంగా వెల్లడించింది. పెళ్లి ఫోటోలను పంచుకుంటూ అభిమానులతో ఈ ఆనంద క్షణాలను షేర్ చేసుకుంది. హిమాచల్ ప్రదేశ్‌లో ప్రకృతి అందాల నడుమ వీరి వివాహం అత్యంత సన్నిహితుల సమక్షంలో డెస్టినేషన్ వెడ్డింగ్‌గా జరిగినట్లు సమాచారం. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే పాల్గొన్న ఈ వేడుకను సంప్రదాయం, ఆధునికత కలగలిపి ప్రత్యేకంగా నిర్వహించినట్లు తెలుస్తోంది. తాజాగా మెహరీన్ తన పెళ్లి వేడుకలకు సంబంధించిన మరో ప్రత్యేక ఘట్టాన్ని అభిమానులతో పంచుకుంది. హల్దీ వేడుకల్లో పాల్గొన్న ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేయగా అవి ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోల్లో మెహరీన్ సంప్రదాయ దుస్తుల్లో ఎంతో అందంగా కనిపిస్తూ ఆకట్టుకుంటోంది.పసుపు రంగు థీమ్‌తో అలంకరించిన వేదిక మధ్య మెహరీన్ కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి హల్దీ వేడుకల్లో ఆనందంగా పాల్గొన్నట్లు ఫోటోల్లో కనిపిస్తోంది. నవ్వులు, సరదా క్షణాలు, కుటుంబంతో గడిపిన మధుర అనుభూతులు ఈ చిత్రాల్లో స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆమె ముఖంలో కనిపించిన ఆనందం అభిమానులను ఆకర్షిస్తోంది. ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో అభిమానులు, సినీ ప్రముఖులు కొత్త జీవితంలో అడుగుపెట్టిన ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

"చాలా అందంగా ఉన్నారు", "క్యూట్ కపుల్", "హ్యాపీ మ్యారెడ్ లైఫ్" అంటూ కామెంట్లు చేస్తున్నారు.

## '96' దర్శకుడితో ఫహాద్ ఫాజిల్ కొత్త సినిమా..

### అఫీషియల్ అనౌన్స్‌మెంట్ వచ్చేసింది!



టాకీస్: ప్రముఖ మాలీవుడ్ స్టార్ నటుడు ఫహాద్ ఫాజిల్ మరియు విలక్షణ చిత్రాల దర్శకుడు సి. ప్రేమ్ కుమార్ కాంబినేషన్‌లో ఒక సరికొత్త చిత్రం అధికారికంగా ప్రారంభమైంది. తమిళంలో '96', 'మెయ్యళగన్' (తెలుగులో 'సత్యం సుందరం') వంటి హృదయానికి హత్తుకునే క్లాసిక్ చిత్రాలను అందించిన దర్శకుడు ప్రేమ్ కుమార్, ఈసారి ఫహాద్ ఫాజిల్‌తో కలిసి ఒక విభిన్నమైన యాక్షన్ థ్రిల్లర్ కథతో ముందుకు వస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటనను చిత్ర బృందం (మేకర్స్) సోషల్ మీడియా వేదికగా ఒక ప్రత్యేక వీడియో ద్వారా వెల్లడించింది. ఈ సినిమాలో ఫహాద్ ఫాజిల్ సోలో హీరోగా నటిస్తున్నారు. ఇప్పటివరకు ఫీల్ గుడ్ మరియు ఎమోషనల్ కథలను తెరకెక్కించిన దర్శకుడు ప్రేమ్ కుమార్, మొదటిసారిగా ఒక థ్రిల్లర్ జోనర్‌ను ఎంచుకోవడం విశేషం. ఈ కథను తాను గత నాలుగేళ్లుగా సిద్ధం చేసుకున్నానని, జోనర్ మారినప్పటికీ తన గత చిత్రాల తరహాలోనే ఇందులోనూ బలమైన భావోద్వేగాలు ఉంటాయని దర్శకుడు పేర్కొన్నారు. ఫహాద్ ఫాజిల్‌కు కేవలం 45 నిమిషాల పాటు కథ వినిపించగా, ఆయన ఎంతో ఎగ్జైట్ అయ్యి వెంటనే ఈ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని తెలిపారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో ఫహాద్ ఫాజిల్ సరసన శివద కథానాయికగా నటిస్తుండగా.. చేతన్, హరీష్ ఉత్తమన్, కరుణాకరన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి గోవింద్ వసంత సంగీతం అందిస్తున్నారు. వేల్స్ ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై ఈషారి కే గణేష్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు.

Printed published and own by him Dr. kongarapu Ganapathi, Phone number: 9494451230, D.No 1/164 Balanki street, paalakonda-532440.
Officeaddress D-NO: 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003. RNI:APTEL 2013/54721.
Editor in Chief: Danuri Srinivas - 9441500341